



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండయిన ప్రధాని మోదీ ప్రత్యేక విమానం 13

## గ్రాండ్ వెల్‌కమ్



## గ్రాండ్ ఓపెనింగ్



## విత్ మై బెస్ట్ ఫ్రెండ్








### చంద్రబాబు సారథ్యంలో


# అభివృద్ధి పథం

- రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు..
- పెట్టుబడులు, పరిశ్రమలు తెస్తున్నారు
- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ 2

'డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీ అభివృద్ధి పథంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. రాష్ట్రం బాగుండాలని ఆయన రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. ప్రత్యేక విజన్‌తో ప్రపంచమంతా తిరిగి పెట్టుబడులు, పరిశ్రమలు తెస్తున్నారు. ఆయన అనుసరిస్తున్న విధానాలతో ప్రపంచ స్థాయి సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. ఉత్తరాంధ్ర వాసుల దశాబ్దాల కలను సాకారం చేస్తూ భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతా రామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని శనివారం ఆయన సీఎంతో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఒక 'లాంచ్ ప్యాడ్'గా పనిచేస్తుందన్నారు.

## ఉత్తరాంధ్ర ఇకపై ఉత్తమాంధ్ర

*- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు -*



3

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో ఉత్తరాంధ్ర 'ఉత్తమాంధ్ర'గా మారబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇది ఈ ప్రాంత దశ–దిశను మార్చే మణిహారంగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభం సందర్భంగా జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ ప్రధాని మోదీ అండదండలతో ఉత్తరాంధ్రకు పారిశ్రామికంగా, ఆర్థికంగా సరికొత్త రెక్కలు తొడిగామన్నారు. నాడు ఎయిర్‌పోర్టుకు కొబ్బరికాయ కొట్టింది... నేడు గుమ్మడికాయ కట్టింది తామేనన్నారు. 2027 నాటికి పోలవరం, 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగానే ప్రారంభిస్తామని సీఎం ప్రకటించారు.

## ఎర్ర బస్సు రాదన్నచోటకు ఎయిర్ బస్ వచ్చింది

**అర్థమైందా రాజా: మంత్రి లోకేష్**



5

"ఎర్ర బస్సు కూడా రాదన్నచోటికి ఏకంగా ఎయిర్ బస్సొచ్చింది! ఉత్తరాంధ్రను తక్కువగా అంచనా వేసి ప్రజలను అవమానించిన వారికి అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవమే దిమ్మతిరిగే జవాబు!" అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ అన్నారు. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' ఆకాంక్షకు, చంద్రబాబు 'విజన్'కు నిలువెత్తు రూపమే ఈ ఎయిర్‌పోర్ట్ అన్నారు. వారిద్దరి కాంబినేషన్‌తో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ పాలన సాగుతోందని కొనియాడారు.

# గ్రాండ్ సక్సెస్











# చంద్రబాబు సారథ్యంలో ఏపీ అభివృద్ధి పథం

- రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు.. పెట్టుబడులు, పరిశ్రమలు తెస్తున్నారు
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో రన్‌వేగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం
- స్వర్ణాంధ్ర విజన్ సాకారంలో కీలకమైన రోజు
- మూడేళ్ల పర్యటనల్లో రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం
- స్వర్ణాంధ్ర-వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా ఆంధ్రప్రదేశ్ పరుగులు పెడుతోంది
- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

భోగాపురం(చైతన్యరథం): ఏపీ అభివృద్ధి, స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి నేడు కీలకమైన రోజు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రూ.18 వేల కోట్లతో శనివారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాజె క్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళతాయని చెప్పుకొచ్చారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ప్రధాని మోదీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో మోదీ ప్రసంగించా రు. 'సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు. 13,500 మంది గిరిజన మహిళల నృత్యం అద్భుతంగా ఉంది. అభివృద్ధితో పాటు థింసా నృత్యంలోనూ నేడు సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇది చంద్రబాబు విజన్‌కు మరో సాక్ష్యం. చంద్రబా బు సారథ్యంలో ప్రపంచంలో అనేక ప్రముఖ కంపెనీల పెట్టుబడు లు రాష్ట్రానికి వస్తున్నాయి..ఆయన సారథ్యంలో ఏపీ అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని ప్రశంసించారు. ఈరోజు రూ.18 వేల కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. ఈ ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకుతీసుకెళతాయి. కొత్త ప్రాజె క్టులు ఎయిర్, రోడ్ కనెక్టివిటీని పెంపొందిస్తాయి. చంద్రబాబు, పవన్ నేతృత్వంలో ఏపీలో డబుల్ అభివృద్ధి జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీ అభివృద్ధి వేగంగా కొనసాగుతోంది. దేశంలో 2014 కంటే ముందు 74 ఎయిర్‌పోర్ట్‌లు మాత్రమే ఉండేవి. ఆ తర్వాత ఎయిర్‌పోర్టుల సంఖ్య 166కి పెరిగిందని వివరించారు.

### అల్లూరి నడయాడిన నేల ఇది

అల్లూరి సీతారామరాజు నడయాడిన నేల ఇది.. గిరిజనుల హక్కుల కోసం అల్లూరి తన ప్రాణాలను అర్పించారు. అల్లూరి పేరుతో భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఉత్తరాంధ్ర యువత అభివృద్ధికి ఈ ఎయిర్‌పోర్టు ఓ రన్‌వేలా, ఓ లాంచ్ ప్యాడ్‌లా పనిచేస్తుంది. ఒకే కుటుంబానికి చెందిన పేర్లను విమానాశ్రయాలకు పెట్టలేదు. అయోధ్య ఎయిర్ పోర్ట్‌కు వాల్మీకి పేరు పెట్టాం. భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి పేరుపెట్టాం. చిన్న పట్టణాల నుంచి నగరాల వరకు ఎయిర్ సేవలు అందిస్తున్నాం. ఉడాన్ పథకం వల్ల ఎయిర్‌పోర్ట్‌ల సంఖ్య పెరగడమే కాదు.. విమాన ప్రయాణికుల సంఖ్యా పెరిగిం ది. ఈ పథకం ద్వారా తొలిసారి విమానం ఎక్కే అవకాశం చాలా మందికి లభించింది. పేదల కలలు సాకారం చేసేలా అభివృద్ధి చేస్తున్నాం. స్మోక్ ఎయిర్‌పోర్టు మోడల్ కాశీ నుంచి అమృత్‌సర్ వరకు విస్తరించింది..దీనివల్ల 25 దేశాలకు ఎయిర్ కనెక్టివిటీ సాధ్యమైందని తెలిపారు.

### కోస్టల్ ఎకానమిక్ కారిడార్ అభివృద్ధి

కోస్టల్ ఎకానమిక్ కారిడార్ అభివృద్ధి చేస్తూ బ్లూ ఎకానమీని బలోపేతం చేస్తున్నాం. విశాఖ నుంచి కృష్ణపట్నం వరకు పాత పోర్టుల అభివృద్ధి జరుగుతోంది. మూలపేట, రామాయపట్నంలో కొత్త పోర్టులను నిర్మిస్తున్నాం. ప్రధాన పారిశ్రామిక కారిడార్లనూ అనుసంధానం చేస్తున్నాం. విశాఖ-రాయపూర్ ఎక్స్‌ప్రెస్ వే ద్వారా అభివృద్ధి చేస్తున్నాం.. జాతీయ రహదారులతో వేగం పెంచుతున్నాం. రూ.లక్ష కోట్ల ఖర్చుతో రైల్వే కనెక్టివిటీ పనులు జరుగుతున్నాయి.. వివిధ పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధా నం చేస్తున్నాం. 70కు పైగా రైల్వేస్టేషన్లను ఆధునికీకరిస్తున్నాం. పీఎం గతిశక్తితో రైల్, పోర్టు, ఎయిర్‌పోర్ట్‌ల అభివృద్ధి జరుగు తోంది. సాఫ్ట్‌వేర్, ఐటీ, టెక్ రంగాల్లో ఏపీ యువత దూసుకు పోతోంది. ప్రతిభ ఉన్న యువతకు అనేక అవకాశాలు కల్పిస్తు న్నాం. విశాఖలో సెమీ కండక్టర్ పరిశ్రమకు శంకుస్థాపన చేశాం. వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుంది. దేశంలో బ్లూ ఎకానమీ అభివృద్ధి చేస్తున్నాం. దేశానికి ఫార్మా హబ్ గా ఏపీ మారబోతోంది. నక్కపల్లిలో మరో ఫార్మా కంపెనీ రాబో తోంది. విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను ఆసియాలోనే గొప్ప పారి శ్రామిక కేంద్రంగా మారుస్తాం. రాయలసీమ ప్రాంతంలో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతున్నామని చెప్పుకొచ్చారు.

### సీఎం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు..

సీఎం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు... ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు భారీ పరిశ్రమలు వస్తున్నాయి. సాఫ్ట్‌వేర్‌తో పాటు తయారీ రంగంలోనూ కొత్త అవకాశాలు సృష్టి స్తున్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించే ఎకోసిస్టమ్‌ను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రోత్సహిస్తోందని ప్రధాని మోదీ ప్రశంసిం చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెట్టిందని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఇప్పటికే గుర్తింపు పొందిన రాష్ట్రం..ఇప్పుడు తయారీ రంగంలోనూ జాతీయ స్థాయిలో ముందంజ వేస్తోందని పేర్కొన్నారు. సెమీకండక్టర్లు, కృత్రిమ మేధ (ఏఐ) మౌలిక సదుపా యాలు, డేటా సెంటర్లు, గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తుండటం పరిశ్రమలకు అనువైన వాతావరణాన్ని చంద్రబాబు ప్రభుత్వం కల్పిస్తుండటం వల్లనేనని ప్రధాని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులు కేవలం ఆర్థికాభివృద్ధినే కాకుండా రాష్ట్ర యువతకు భారీస్థాయిలో ఉద్యోగ అవకాశాలను కూడా తీసుకురానున్నాయని పేర్కొన్నారు.



### పెట్టుబడులు పెరిగితే ఉద్యోగావకాశాలు

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయి. దాని ద్వారా ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయి. ఇదే స్వర్ణాంధ్ర నిర్మాణానికి బలమైన మార్గమని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయకత్వంలో రూపుదిద్దుకుంటున్న పరిశ్రమల ఎకోసిస్టమ్, భవిష్యత్ సాంకేతిక రంగాలపై దృష్టి, యువతకు ఉపాధి కల్పించే అభివృద్ధి నమూ నా..ఆంధ్రప్రదేశ్‌ను దేశ అభివృద్ధి పటంలో కీలక రాష్ట్రంగా నిల బెడుతోందని ప్రశంసించారు.


### లాజిస్టిక్ నెట్‌వర్క్‌తో మరింత మేలు

ఆధునిక లాజిస్టిక్ నెట్‌వర్క్ ద్వారా రైతులకు, పారిశ్రామిక వేత్తలకు మరింత ఉపయోగం ఉంటుంది. భవిష్యత్తును ఆలో చిం చి దానికి అనుగుణంగా ముందుకు సాగుతుంది. సాఫ్ట్‌వేర్, ఐటీ, టెక్ రంగాల్లో ఇక్కడి యువతకు మంచి టాలెంట్ ఉంది. ఏపీలో అభివృద్ధిలో చాలా వేగంగా పనిచేస్తుంది. గత మూడేళ్ల పర్యటనల్లో నేను రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాను. ఏపీ అభివృద్ధి యాత్రలో ఉత్తరాంధ్ర ప్రాంతానికి విశాఖ ఎకనమిక్ రీజియన్ కీలకం కానుంది. విశాఖ ఎకనమిక్ రీజియన్ ఆసియా ఖండంలో అతి ముఖ్యమైన కేంద్రంగా మారబోతోంది... దీనికి అన్ని రకాల చర్యలు కేంద్రం తీసుకుంటోంది. పెట్టుబడుల నుంచి ఉపాధి అనేది ఎన్డీయే లక్ష్యం. ప్రభుత్వపరంగా దీనికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇవాళ ఏపీలో శ్రీకారం చుట్టిన ప్రాజెక్టులన్నీ స్వర్ణాంధ్ర-వికసిత్ భారత్ సంకల్పాన్ని నెరవేరుస్తాయని ఆకాంక్షించారు.




చైతన్యరథం



# ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కొత్త చరిత్ర

- భోగాపురం విమానాశ్రయంతో నాంది
- ఇకపై ఉత్తరాంధ్ర..ఉత్తమ ఆంధ్ర
- నాడు ఎయిర్‌పోర్టుకు కొబ్బరికాయ కొట్టాం..
- నేడు గుమ్మడికాయ కట్టాం
- రైతులే కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు
- రైట్ టైమ్.. రైట్ ప్లేస్..రైట్ మ్యాన్ మోదీ
- ఆయన నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి
- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం
- ఉత్తరాంధ్రలో 8 ప్రాధాన్య ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- వంశధార-గోదావరి నదులను అనుసంధానిస్తాం
- అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయింది
- మోదీ లాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టం
- 2047 వికసిత్ భారత్ ఆయనతోనే సాధ్యం
- ఆయన చేతులమీదుగానే పోలవరం, అమరావతి
- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ
- రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు శ్రమిస్తున్నారని ప్రశంసలు



భోగాపురం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోంది..భోగాపురం అల్లూరి సీతారామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాం ధ్ర దశ, దిశ మారబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టేనని పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు.. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారం.. స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమని ప్రశంసిం చారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోంద న్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని తెలిపారు.

## ఉత్తరాంధ్రకే వలస వచ్చే రోజులొచ్చాయి

ప్రధాని మోదీ సహకారంతో కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనే. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి..స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని చెప్పారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుకు సహకరించారు.. మూడేళ్ల లో రూ.2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం..65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు తీసు కొచ్చి నిధులు కేటాయించామని తెలిపారు. ఈ నెల 14న గోదా వరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార–గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం

(తరువాయి 4లో..)





# ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కొత్త చరిత్ర

(3వ పేజీ తరువాయి.. )

ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రధాని చేతులమీదుగానే పోలవరం, అమరావతి**

విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వేజోన్, పోలవరం, అమరా వతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోదీకి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతులమీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తా మని ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నా మని చెప్పారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాదు" అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్‌బస్ దిగుతోందని, అభివృద్ధిని అడ్డుకున్న వారు అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు.

**మోదీ విధానం 'నేషన్ ఫస్ట్'**

ప్రపంచం ఐటీ నుంచి ఏఐ వైపు అడుగులు వేస్తున్న సమయంలో దేశానికి ప్రధాని మోదీ లాంటి సమర్థ నాయకుడు అవసరం. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నాలుగో స్థానా నికి తీసుకొచ్చారు. ప్రపంచదేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరుగు తున్న యుద్ధాల వల్ల భారతదేశంపై ఆ ప్రభావం పడకుండా చూడటంలో ప్రధాని మోదీ సక్సెస్ అయ్యారని గుర్తు చేశారు. వివిధ దేశాల ప్రజలు సరైన నాయకత్వం కోసం.. సరైన నాయకుడు కోసం ఎదురుచూస్తున్న తరుణంలో భారతదేశానికి మోదీ రూపంలో అద్భుతమైన నాయకత్వం లభించిందని.. ఇది దేశ ప్రజల అదృష్టమన్నారు. క్లిష్టకాలంలో కూడా 144 కోట్ల భారత ప్రజల ఆశలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రధాని మోదీ ఒక్కరి వల్లే సాధ్యమవుతుందని కితాబిచ్చారు. మోదీని విమ ర్శించే వారికి కూడా ఆయన చేసిన మంచి..దేశానికి చేసిన సేవలు తెలుసని చెప్పారు. ప్రధాని మోదీకి దేశ ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని కోరారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ వంటి నాయకుడిని చూడలేదని, "రైట్ టైమ్.. రైట్ ప్లేస్..రైట్ మ్యాన్" మోదీయేనని వ్యాఖ్యానించారు.

**ఎయిర్‌పోర్ట్ టెర్మినల్లో కళాకృతులను తిలకించిన మోదీ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అల్లూరి సీతారామరాజు అంతర్జా తీయ విమానాశ్రయ టెర్మినల్‌ను ప్రారంభించిన అనంతరం చెక్-ఇన్ హాల్, ఆధునిక ప్రయాణికుల సదుపాయాలు, సాంకేతిక వ్యవస్థలను పరిశీలించారు. విమానాశ్రయ మాస్టర్ ప్లాన్, ఏవియే షన్ హబ్, ఏవియేషన్ ఎడ్యుసిటీ నమూనాలను జీఎంఆర్ ప్రతి నిధులు వివరించారు. టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన భారీ వీడియో వాల్‌లో ప్రదర్శించిన ఉత్తరాంధ్ర చరిత్ర, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రికి వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలోని తెలుగు కళా సంపదను ప్రతిబింబించే కళాఖండాలను ప్రధాని ఆసక్తిగా తిలకించారు.

**థింసా నృత్యంతో మోదీకి స్వాగతం**

టెర్మినల్ నుంచి ఓపెన్‌టాప్ జీపులో సభావేదికకు చేరుకునే మార్గ మధ్యలో గిరిజన మహిళలు.. విద్యార్థినులు చేసిన థింసా నృత్యం తో ప్రధాని నరేంద్రమోదీకి స్వాగతం పలికారు. సభా ప్రాంగణాని కి చేరుకున్న ప్రధానమంత్రికి ప్రజలు జాతీయ జెండాలు ఊపుతూ కరతాళ ధ్వనులతో స్వాగతం పలికారు. సభా వేదికపై ముఖ్యమం త్రి చంద్రబాబు పొందూరు ఖాదీ శాలువాతో మోదీని ఘనంగా సత్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కలిసి ఉత్తరాంధ్ర కళా వైభవానికి ప్రతీక అయిన బొబ్బిలి వీణను ప్రధానమంత్రికి జ్ఞాపికగా అందజేశారు. ఓపెన్ టాప్ జీపులో ప్రధాని మోదీ వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉన్నారు. వేదికపై గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ పూసపా టి అశోక్ గజపతి రాజు, కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## చంద్రబాబు కృషితోనే పెట్టుబడులు: మోదీ ప్రశంసలు

*రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబ డులు వస్తున్నాయని సభలో ప్రధాని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంద న్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కార్‌లో కీలక భాగస్వాములుగా ఉన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. పెట్టుబడులు-ఉపాధి-అభివృద్ధి అనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుంది.. ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయి.. ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరి స్తాయి..ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నా రు. అదే అభివృద్ధి నమూనాను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నా మని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగ వంతమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రశంసించారు.*






చైతన్యరథం

# ఎర్ర బస్సు రాదన్న చోటకు ఎయిర్ బస్ వచ్చింది




## - ఇదీ ఉత్తరాంధ్ర దెబ్బ.. అర్థమైందా రాజా -

- మోదీజీ వికసిత్ భారత్... సీబీఎన్ విజన్... ప్రతిరూపమే భోగాపురం ఎయిర్‌పోర్ట్
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి గ్రోత్ ఇంజన్ ఉత్తరాంధ్ర
- అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ సభలో మంత్రి లోకేష్



విశాఖపట్నం (చైతన్యరథం): 'కొందరు ఎర్ర బస్సు రాని ఊరికి విమానాశ్రయం అవసరమా అన్నారు. ఉత్తరాంధ్రను తక్కువగా అంచనా వేసి ఇక్కడి ప్రజలను అవమానించిన వాళ్లకి ఈరోజు దిమ్మ తిరిగే సమాధానమే అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం. ఎర్ర బస్సు రాదు అన్నచోటకి ఎయిర్‌పోర్ట్ వచ్చింది. ఎర్ర బస్సు రాదు అన్నచోటకి ఎయిర్ బస్ వచ్చింది. ఎర్ర బస్సు రాదు అన్నచోటకి ఏకంగా మన నమో వచ్చారు. ఇదీ ఉత్తరాంధ్ర దెబ్బ... అర్థమైందా రాజా' అంటూ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉత్తేజభరితంగా ప్రసంగించారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ సభలో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో కలసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

### ఉత్తరాంధ్ర కలలకు రెక్కలిచ్చిన నమో

ఎయిర్‌పోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావీరుడు అల్లూరి సీతారామరాజు నడయాడిన గొప్ప నేల ఉత్తరాంధ్ర. ఈ రోజు నుంచి ఈ నేల చరిత్ర, పౌరుషం గురించి ప్రపంచం మొత్తం మాట్లాడుతుంది. ఈ రోజు కేవలం ఒక ఎయిర్‌పోర్ట్ ప్రారంభం మాత్రమే కాదు. మన నమో వికసిత్ భారత్, మన సీబీఎన్ విజన్ కలిసిన రోజు. ఉత్తరాంధ్ర భవిష్యత్తు మారే రోజు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకెళ్లే రోజు. ఈ నేలపై స్వాతంత్ర్యం కోసం పోరాడింది అల్లూరి సీతారామరాజు అయితే ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు ఇచ్చింది మన నమో. రైతుల త్యాగం, కార్మిక కష్టం, మన సీబీఎన్ విజన్‌కు ప్రతిరూపం ఈ విమానాశ్రయం. అల్లూరి సీతారామరాజుకి ఉన్న పట్టుదల, పౌరుషం, దేశ భక్తి నాకు మన నమోలో కనిపిస్తుంది. నమో అంటే ధైర్యం, నమో అంటే విశ్వాసం, నమో అంటే సురక్షిత భారత్. నమో అంటే శత్రువు గుండెల్లో భయం, అభివృద్ధి, పేదల సంక్షేమం, భవిష్యత్తుకు భరోసా కోరుకునే వారికి ఒకే ఒక సమాధానం నమో.

### డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు వల్లే అభివృద్ధి

రాష్ట్ర విభజన వల్ల మనం కట్టుబట్టలతో ప్రయాణం ప్రారంభించాం. అలాంటి రాష్ట్రాన్ని ఆదుకుంది మన నమో. దేశం మొత్తం నమో అంటే గౌరవ ప్రధాని నరేంద్ర మోదీజీ. ఏపీలో నమో అంటే నాయుడుజీ - మోదీజీ జోడీ. ఆ ఇద్దరి కలయికే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. మన రాష్ట్రంలో అతి పెద్ద ఎయిర్‌పోర్ట్‌ను రికార్డ్ టైమ్‌లో పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం, అమరావతి పూర్తి చెయ్యడానికి నిధులు ఇచ్చారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేశారు. ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి విశాఖ ఉక్కుని కాపాడారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్, ఫైటర్ జెట్ ప్రాజెక్ట్స్ మన రాష్ట్రానికి రావడానికి కారణం మన నమో.

### ఆ నమ్మకమే భోగాపురాన్ని ప్రపంచపటంలో పెట్టింది

మోదీజీ విజన్-నాయుడుజీ ఎగ్జిక్యూషన్-ఇద్దరి ఏకైక లక్ష్యం వికసిత్ ఉత్తరాంధ్ర. మోదీ భారత్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు. నాయుడు ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు. వారిద్దరిపై ఇక్కడి ప్రజల నమ్మకమే భోగాపురాన్ని ప్రపంచపటంలో పెట్టింది. ఎన్డీఏకి కంచుకోట ఉత్తరాంధ్ర. గత ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు ఎన్డీయేకి క్లీన్ స్వీప్ ఇచ్చారు. ఇప్పుడు ఉత్తరాంధ్ర అభివృద్ధి మా బాధ్యత. నదులు, అడవులు, వనరులు, తీరప్రాంతం ఉత్తరాంధ్రకు వరం. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉత్తరాంధ్రను అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చింది.

### జన్మభూమి రుణం తీర్చుకున్న జీఎంఆర్

రాజాం నుంచి పారిశ్రామికవేత్తగా ఎదిగిన వ్యక్తి గ్రంధి మల్లికార్జునరావు. రికార్డ్ టైమ్‌లో ఎయిర్‌పోర్ట్ నిర్మించి జన్మ భూమి రుణం తీర్చుకున్నారు. శ్రీకాకుళం ముద్దుబిడ్డ, నా తమ్ముడు కేంద్ర మంత్రి రామ్మోహన్ కూడా అభినందిస్తున్నాను. ఐదు నెలల ముందే ఎయిర్‌పోర్ట్ పూర్తి చేశాడు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకి వరం. ఇది ఉద్యోగ, ఉపాధి కేంద్రంగా మారబోతుంది. ఎక్స్‌పోర్ట్, ఇంపోర్ట్ హబ్ కాబోతుంది. పరిశ్రమలు, ఐటీ, టూరిజం, హాస్పిటాలిటీ రంగాలకు ఈ విమానాశ్రయం వారధి కాబోతోంది. రోడ్డు, రైలు, విమాన, వాటర్ కనెక్టివిటీతో ఉత్తరాంధ్ర ఆంధ్రప్రదేశ్‌కి గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తుంది.

### ఉత్తరాంధ్ర అంటే వలసలు ఒకప్పుడు.. ఇప్పుడు భవిష్యత్తు

ఒక్కప్పుడు ఉత్తరాంధ్ర అంటే వలసలు, వెనకబాటుతనం, చిన్నచూపు. ఇప్పుడు ఉత్తరాంధ్ర అంటే ఉద్యోగాలు, ఉపాధి, బంగారు భవిష్యత్తు. ఇప్పుడు ఉత్తరాంధ్ర యువత ఉద్యోగాల కోసం విమానాలు ఎక్కాల్సిన అవసరం లేదు. అవకాశాలే విమానం ఎక్కి ఉత్తరాంధ్రకి వస్తాయి. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అయ్యింది. ఈ రెండేళ్లలో మన నమో రాష్ట్రానికి ఐదుసార్లు వచ్చారు. ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడ ప్రజలు అన్నా ఆయనకు ఎంతో ప్రేమ. రాష్ట్రం కోసం మనం అడిగినవన్నీ ఆయన ఇచ్చారు. గుజరాత్‌లో ఒకే ప్రభుత్వం దీర్ఘకాలంగా కొనసాగుతోంది కాబట్టే అభివృద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్‌కి కూడా అభివృద్ధి కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యం. సంక్షేమం-అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి. ఇది ఈస్ట్ ఇండియా కంపెనీ కాలం కాదు... ఇది ఈస్ట్ కోస్ట్ ఇండియా యుగం. ఇప్పుడు ఈస్ట్‌కోస్ట్ ఇండియా ఉజ్వలంగా ప్రకాశిస్తోంది. సుందర్‌బన్ నుంచి శ్రీహరికోట వరకు, ఎన్డీఏ డబుల్ ఇంజన్ ప్రభుత్వం రాకెట్‌లా దూసుకుపోతూ అభివృద్ధి సాధిస్తోంది. ఇది నమో (నరేంద్ర మోదీ) శక్తి- అని మంత్రి లోకేష్ ప్రశంసించారు.






# కూటమి కలయికే.. అభివృద్ధి

- **ఎర్ర బస్సు రాని చోటికి ఎయిర్ బస్సా అన్నవారికి 'భోగాపురం' ఒక సమాధానం**
- **ఈ అభివృద్ధి కోసమే 2024 ఎన్నికల్లో తపనపడ్డాను..**
- **సెలవు లేకుండా కష్టపడుతున్న ప్రధానిని ఇష్టానుసారం మాట్లాడడం బాధించింది**
- **మూడవసారి ప్రధానిగా దేశాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్తున్నారు**
- **మోదీ వెనుక బలంగా నిలబడదాం..**
- **అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం పవన్**

భోగాపురం (చైతన్య రథం): "2024 సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి కోసం ఎందుకు తపనపడ్డానంటే దేశ అభివృద్ధికి బలమైన నాయకత్వం అవసరం. 'ఎర్ర బస్సు రాని చోట ఎయిర్ పోర్ట్ కడతారంట' అంటూ అభివృద్ధిని అపహాస్యం చేసి, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసిన నాయకులకు గట్టిగా సమాధానం చెప్పాలనే కూటమిలో కచ్చితంగా మూడు పార్టీలుండాలని తపనపడ్డాను. 2024 తర్వాత రాష్ట్రానికి ఎన్నో పెట్టుబడులు, పలు పరిశ్రమలు రావడానికి ఇది ఓ దారి చూపింది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ లాంటి అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం రావడానికి కారణమైంది" అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. జాతి ఎవరికీ తల వంచదు, ఈ గుండె దేనికి భయపడదు అని చాటిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు ఎయిర్‌పోర్టుకు పెట్టడం గర్వంగా ఉందన్నారు. భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగించారు.

పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది నూతన అధ్యాయం. రూ.17,435 కోట్ల అభివృద్ధి పనులు ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం కావడం గొప్ప విషయం. ఈ పనులవల్ల రోడ్ల అనుసంధానం మరింత పెరుగుతుంది. ఎనర్జీ సెక్టార్లలో పరిశ్రమలకు అనువైన ఇంధన సరఫరా జరిగి యువతకు మరింతగా ఉపాధి అవకాశాలు



పెరుగుతాయి. ఒక దేశం ఎప్పుడూ ప్రకటనలతో అభివృద్ధి చెందదు. మౌలిక సదుపాయాల కల్పన, సౌకర్యాలను మరింత విస్తృతం చేయడం ద్వారా దేశం ప్రగతి ప్రయాణంలో ముందుకు సాగుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్, ఆత్మనిర్భర భారత్ ప్రణాళికల్లో భారత్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లే గొప్ప దార్శనికత ఉంది. కచ్చితంగా చరిత్ర మనం నిర్మించే కట్టడాలను కాదు, ఆ కట్టడాలతో నిర్మించే భవిష్యత్‌ను గుర్తుంచుకుంటుంది" అని వ్యాఖ్యానించారు.

## అభివృద్ధి బాటలు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖపట్నంలో రూ.2 లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభం చేశారు. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రూ. 50 వేల కోట్లతో అమరావతి పనులు, రాయలసీమ అభివృద్ధికి రూ.13,400 కోట్ల ప్రాజెక్టులు రాష్ట్ర నిర్మాణానికి బలమైన పునాదులుగా నిలుస్తాయి. విశాఖలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ద్వారా ప్రజల ఆకాంక్షలు తీరనున్నాయి.

## దేశానికి నిస్వార్థంగా సేవ చేసినవారిని గౌరవించాలి

పళ్ళున్న చెట్టుకే రాళ్ల దెబ్బలు అంటారు.. రాజకీయాల్లోకి వచ్చాక నన్ను కూడా చాలామంది అనరాని మాటలు అన్నారు. ఎన్నో నిందలు పడ్డాను. అయితే భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఇష్టానుసారం కొందరు తూలనాడుతుంటే గుండె కదిలిపోయింది. భారతదేశం ఒకప్పుడు ఖజానా దగ్గర ఉన్న బంగారాన్ని విదేశాలకు తరలించి తాకట్టు పెట్టి, రోజువారీ కార్యకలాపాలు నిర్వర్తించే దుస్థితి ఉండేది. ఆ పరిస్థితి నుంచి ఈనాడు ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా మన దేశం రూపొందడంలో మూడోసారి ప్రధానిగా తన బాధ్యతలను ఎంతో నిబద్ధతగా నిర్వర్తిస్తున్న నరేంద్ర మోదీని అనరాని మాటలు అనడం బాధించింది. కన్నీళ్లు వచ్చాయి, బాధ పడ్డాను. దేశం కోసం నిస్వార్థంగా కష్టపడే వారికి ఇవా బహుమతులు అనిపించింది?

## ఒక్క రోజు సెలవు తీసుకోని ప్రధాని

పదవి బాధ్యతలు తీసుకున్న తర్వాత ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా భారతదేశాన్ని ముందుకు నడిపిన వ్యక్తి మోదీ. కొత్త తరం మోదీ పడిన తపన, శ్రమ తెలుసుకోవాలి. భారతదేశానికి విదేశీ పెట్టుబడులు బలంగా వస్తున్నాయి. విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో మన దగ్గర ఉన్నాయి. శత్రు దేశాలు మన అభివృద్ధిని చూసి ఈర్ష్య పడుతున్నాయి. ఒక పక్క దేశాన్ని ముందుకు నడిపిస్తూ, సరిహద్దుల వద్ద శత్రు దేశాలతో పోరాడాలి. అంతర్గత శత్రువులతోనూ పోరాటం చేయాలి. అలాంటి వ్యక్తికి మనం చేయాల్సింది ఏమైనా ఉంది అంటే– మేమంతా మీ వెనుక ఉన్నాం.. దేశం కోసం మీతో కలిసి నడుస్తాం అనే భరోసాను ప్రధానికి మనం కల్పించాలి. మీ మీద మాట పడితే యావత్ భారతదేశం మీద మాట పడినట్లే అనే బలం ఇవ్వాలి. నేను సభా వేదిక సాక్షిగా చెబుతున్నాను... భారతదేశంలో నరేంద్ర మోదీకి సాటిగల నాయకుడు మరొకరు లేరు. రారు రాబోరు. 144 కోట్ల భారతీయుల ఆకాంక్షలను, ఆశలను బలంగా ముందుకు తీసుకువెళ్తుంటే, ఎన్నో సవాళ్లను ఆయన చిరు మందహాసంతోనే స్వీకరిస్తున్నారు.. వాటిని పరిష్కరిస్తున్నారు.

## యువత దేశానికి వనరు

25 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు ముఖ్యంగా నేను చెప్పేది ఒక్కటే. పిల్లలకు సరైన సంస్కారం, సంప్రదాయం నేర్పడం మన బాధ్యత. వారిని దేశానికి ఉపయోగపడే గొప్ప వనరులుగా మార్చాల్సిన ప్రాథమిక బాధ్యత మనపైనే ఉంది. ఉదయం ప్రధాని నరేంద్ర మోదీ వీడియో చూశాను. ఆయనను ఇష్టానుసారం తిట్టిన, తూలనాడిన యువతను సైతం పెద్ద మనసుతో ఆయన క్షమించడం గొప్ప విషయం. ఆయన స్వచ్ఛమైన మనసుకు వందనం. దేశాన్ని ముందుకు నడిపించడం అంటే రామకార్యం. హనుమంతుడు రామకార్యం నిమిత్తం లంకకు లంఘించినప్పుడు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొన్నాడు. అలాంటిది 144 కోట్ల మంది భారతీయులను ముందుకు నడిపించడం అంటే సాధారణ విషయం కాదు. అది మహాకార్యం. అలాంటి మోదీకి మనం ఏం ఇవ్వగలం..? ఆయనకు బలమైన మన విధేయత ఇవ్వాలి. ఆయన వద్దు అనుకున్న రోజు అధికారం పోవాలి తప్ప, అప్పటివరకు మోదీయే దేశాన్ని ముందుండి నడిపించాలని కోరుకుంటున్నాను" అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.










చైతన్యరథం




## ఉత్తరాంధ్ర అభివృద్ధికి

# సింహద్వారం భోగాపురం!

*- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉద్ఘాటన -*




భోగాపురం (చైతన్య రథం): ఒకప్పుడు అవకాశాల కోసం ప్రపంచంవైపు ఉత్తరాంధ్ర చూసేదని.. ఇప్పుడు ప్రపంచం మనవైపు చూసేలా భోగాపురం విమానాశ్రయం చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం నారా చంద్రబాబు నాయుడు, గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లతో పాటుగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. తొలుత విమానాశ్రయానికి చేరుకుని సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రితో కలసి ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. విమానాశ్రయం పరిసరాలను, టెర్మినల్ భవనాన్ని చూపించి.. అందులోని విశేషాలను వివరించారు. కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఏడాదికోమారు, పుష్కరానికి ఒకసారి జరిగే వేడుక కాదు ఇది అని.. యుగానికి ఒకసారి జరిగే పండగని అభివర్ణించారు. "అవకాశాల నిధి భోగాపురం విమానాశ్రయం. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగడం ఆనందంగా ఉంది" అన్నారు. ఏవియేషన్ హబ్‌గా ఉత్తరాంధ్ర మారిన నేపథ్యంలో మెంటినెన్స్ వ్యవస్థతో సహా.. అన్ని ఇక్కడ అందుబాటులో ఉండటంతో ప్రపంచం నలుమూలల నుండి విమానాలు ఇక్కడకు వచ్చి చేరుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం భోగాపురమన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని రైల్వే జోన్, విమానాశ్రయం, స్టీల్ ప్లాంట్‌లను అభివృద్ధి చేసిన ఘనత ఎన్డీయే సర్కారుకు దక్కుతుందని స్పష్టం చేశారు. తాను కేంద్ర మంత్రిగా బాధ్యత తీసుకున్న తరువాత ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో 16కి పైగా విమానాశ్రయాలను ప్రారంభోత్సవం చేసుకున్నామని.. వాటికన్నా ఎక్కువ తృప్తి భోగాపురం విమానాశ్రయం ఇచ్చిందని, 2 లక్షలకు పైగా స్థానిక ప్రజానీకంతో ఘనంగా ఈ కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రసంగం అనంతరం ప్రధాని ప్రసంగానికి సైతం తెలుగు అనువాదాన్ని రామ్మోహన్ నాయుడు ఇచ్చారు. కార్యక్రమంలో కేంద్ర, రాష్ట మంత్రులు, జిఎంఆర్ ప్రతినిధులు, అధికారులు, విశేషంగా ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీకి కేంద్రం సంపూర్ణ సహకారం




- **ప్రధాని మోదీ నాయకత్వంలో మౌలిక వసతులకు భారీ ప్రోత్సాహం**
- **భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేమ్‌చేంజర్**
- **కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**

భోగాపురం (చైతన్య రథం): ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తూ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి అండగా నిలుస్తోందన్నారు.

రాష్ట్ర అభివృద్ధిపై ప్రధాని నరేంద్ర మోదీకి ఉన్న ప్రత్యేక శ్రద్ధకు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు పర్యటించడం నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. భోగాపురంలో నిర్మించిన అత్యాధునిక అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేమ్‌చేంజర్‌గా మారనుందని శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. సుమారు రూ.5,000 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన విమానాశ్రయం రాబోయే రోజుల్లో లక్షలాది ప్రయాణికులకు సేవలు అందించనుందని తెలిపారు. విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్రలో పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకం, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయన్నారు.

ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే వ్యవసాయ, ఆక్వా, వాణిజ్య ఉత్పత్తులను దేశ, విదేశీ మార్కెట్లకు వేగంగా తరలించేందుకు విమానాశ్రయం కీలకమైన రవాణా కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఏటా సుమారు 20 వేల మెట్రిక్ టన్నుల కార్గోను నిర్వహించే సామర్థ్యంతో ఈ ప్రాంతంలోని ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునే అవకాశం మరింత పెరుగుతుందని చెప్పారు.

### దేశంలో మౌలిక వసతులకు పెద్దపీట

2014లో ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేశారని శ్రీనివాస వర్మ అన్నారు. రహదారులు, రైల్వేలు, జలమార్గాలు, విమాన మార్గాల ద్వారా దేశవ్యాప్తంగా కనెక్టివిటీని బలోపేతం చేస్తున్నారని తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి మెరుగైన కనెక్టివిటీ అత్యంత కీలకమని, ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దేశ అభివృద్ధికి కొత్త ఊపునిస్తున్నాయని పేర్కొన్నారు.

### ఉడాన్‌తో సామాన్యుడికి విమాన ప్రయాణం

విమానయాన రంగంలో విప్లవాత్మక మార్పులకు 2016లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఉడాన్ పథకం నాంది పలికిందని భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. విమాన ప్రయాణం కేవలం సంపన్నులకే పరిమితం కాకుండా సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకురావాలన్నదే ఉడాన్ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. "హవాయి చెప్పులు వేసుకునే సామాన్యుడు కూడా విమానంలో ప్రయాణించాలి" అన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షకు అనుగుణంగా దేశంలో విమానయాన రంగం వేగంగా విస్తరిస్తోందన్నారు. 2014కు ముందు దేశంలో ఉన్న విమానాశ్రయాల సంఖ్యతో పోలిస్తే ప్రస్తుతం విమానాశ్రయాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, దేశంలోని చిన్న నగరాలు, పట్టణాలకు కూడా విమాన కనెక్టివిటీ అందుబాటులోకి వస్తోందని చెప్పారు. దీంతో ప్రాంతీయ సమతుల్య అభివృద్ధికి మరింత ఊతం లభిస్తోందన్నారు.

### భోగాపురం విమానాశ్రయం కొత్త అభివృద్ధి అధ్యాయానికి నాంది

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం ఉత్తరాంధ్ర చరిత్రలో ఒక కీలక ఘట్టమని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. ఈ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన విమాన కనెక్టివిటీ అందడంతోపాటు పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకం, లాజిస్టిక్స్, హోటల్ రంగం, ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తే ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దవచ్చని శ్రీనివాస్ వర్మ అన్నారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర భవిష్యత్తుకు గగనద్వారంగా నిలుస్తుందని, ఈ ప్రాంత అభివృద్ధికి కొత్త శకం ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు.





చైతన్యరథం

# శెహభాష్...లోకేష్

### - మంత్రి లోకేష్ భుజం తట్టిన ప్రధాని మోదీ



నువ్వు చాలా బాగా పనిచేస్తున్నావు.. శెహభాష్ లోకేష్ అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భుజం తట్టారు. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం చేసిన అనంతరం బయల్దేరిన ప్రధానికి నారా లోకేష్ వీడ్కోలు పలికారు. ఆప్యాయంగా భుజం తట్టిన ప్రధాని.. బాగా పని చేస్తున్నావు... ఇదే వేగం, స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. గతంలోనూ ఏపీలో ప్రధాని మోదీ పాల్గొన్న కార్యక్రమాలు విజయవంతం చేయడం, యోగాంధ్ర రికార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన లోకేష్ కృషిని అప్పట్లో ప్రధాని మెచ్చుకున్నారు.



## శంకుస్థాపన చేసింది మేమే.. ప్రారంభించిందీ మేమే

భోగాపురం (చైతన్యరథం): 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేసిన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఏఎస్ఆర్ అంతర్జాతీయ విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర ప్రగతిలో సరికొత్త అధ్యాయం మొదలవుతుంది. గిరిజన సంప్రదాయ థింసా నృత్యంతో ప్రధానికి ఘన స్వాగతం పలికి, గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన మహిళలకు అభినందనలు. ఈ ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసింది మేమే... నేడు పూర్తి చేసి గుమ్మడికాయ కట్టింది మేమే అనే తృప్తి మాకు ఎప్పటికీ ఉంటుంది. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుతో విమానాలే కాదు..కొత్త అవకాశాలు, కొత్త పెట్టుబడులు కూడా వస్తాయి. ఉత్తరాంధ్ర దశ దిశ మారుతుంది. ఆర్థిక ప్రగతికి సరికొత్త రెక్కలు తొడిగే భోగాపురం ఎయిర్‌పోర్టుతో.... ఉత్తరాంధ్ర ఇక ఉత్తమాంధ్ర, ఉన్నతాంధ్ర అవుతుంది. ప్రధాని పాల్గొన్న ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు, అభినందనలు.' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు.



### ఉత్తరాంధ్ర స్వర్ణయుగానికి

# 'భోగాపురం' నాంది



- **ఉత్తరాంధ్ర ప్రజల తరపున సీఎం, పీఎంలకు కృతజ్ఞతలు**
- **చరిత్ర సృష్టించిన అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రశంసలు**

భోగాపురం (చైతన్య రథం): భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం కావడం ఉత్తరాంధ్ర చరిత్రలో చిరస్మరణీయ ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశ లభించడంతో పాటు అంతర్జాతీయస్థాయిలో పెట్టుబడులు ఆకర్షితమై పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాల విస్తరణ, పర్యాటక, వాణిజ్య రంగాల అభివృద్ధికి విశేష ఊతం లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మహత్తర ప్రాజెక్టు సాకారం కావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, అభివృద్ధిపై ఆయనకున్న స్పష్టమైన సంకల్పం, నిరంతర పర్యవేక్షణే ప్రధాన కారణమని మంత్రి అచ్చెన్నాయుడు కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అనుకున్న సమయంకంటే ముందుగానే ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిరంతర కృషి, ప్రత్యేక చొరవతో నిర్మాణ పనులు వేగవంతమై తక్కువ కాలంలోనే పూర్తై ప్రారంభోత్సవం జరగడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమన్నారు.

**అధికార యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భోగాపురం పర్యటనను విజయవంతం చేయడంలో రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లాస్థాయి అధికారులు, పోలీసు యంత్రాంగం, వివిధ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది గత 15 రోజులుగా అంకితభావంతో, సమన్వయంతో విధులు నిర్వహించి అద్భుతమైన పనితీరును కనబరిచారని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశంసించారు. లక్షలాది ప్రజలు ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి తరలివచ్చినప్పటికీ ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేసి విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి అధికారి, ఉద్యోగి, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఉత్తరాంధ్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఈ మహత్తర కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి సమిష్టి కృషి ఎంతో కీలకమైందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# మన కుమార్తెలు ఏపీకి గర్వకారణం




భోగాపురం (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో థింసా నృత్య ప్రదర్శనతో మన కుమార్తెలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో గర్వకారణంగా నిలిచారు. గిరిజన ప్రాంతాలకు చెందిన 13వేల మందికి పైగా కుమార్తెలు సాధించిన ఈ ప్రపంచ రికార్డు ప్రదర్శన మన సంపన్నమైన సంస్కృతీ సంప్రదాయాలను, భవిష్యత్ ఆకాంక్షలను అత్యంత అద్భుతంగా ఆవిష్కరించడమే కాకుండా, గౌరవనీయ ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికింది. మన అభివృద్ధి పయనంతో పాటు సాంస్కృతిక వారసత్వాన్ని కూడా ముందుకు తీసుకెళ్లడమే "వికాస్ భీ, విరాసత్ భీ" యొక్క అసలైన స్ఫూర్తి. ఈ క్షణాన్ని ఎంతో ప్రత్యేకమైనదిగా మలచినందుకు మన కుమార్తెలకు, వారి తల్లిదండ్రులకు, వారి గురువులకు వారి అంకితభావం, శ్రమ, అద్భుతమైన ప్రదర్శనకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.' అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా స్పందించారు.




చైతన్యరథం






# ఉత్తరాంధ్ర మణిహారం

**ఘనంగా భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం**

భోగాపురం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర అభివృద్ధి ముఖ చిత్రాన్ని మార్చే సరికొత్త చరిత్రకు తెరలేచింది. విజయనగరం జిల్లా భోగాపురంలో రూపుదిద్దుకున్న అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగింది. 2,703 ఎకరాల భారీ విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో నిర్మించిన ఎయిర్‌పోర్ట్ టెర్మినల్‌ను ప్రధాని మోదీ స్వయంగా పరిశీలించి జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్‌లతో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.













# భోగాపురం... జనసంద్రం

భోగాపురం (చైతన్యరథం): ఉత్తరాంధ్రవాసుల కలల స్వప్నం సాకారమైంది. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఒకవైపు గిరిజనుల థింసా నృత్యం, మరోవైపు కళాకారుల భరతనాట్య ప్రదర్శన హోరెత్తించాయి. ఈ చిరస్మరణీయ వేడుకను చూడ్డానికి ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రం నలమూలల నుంచి తరలివచ్చిన వారితో భోగాపురం ఎయిర్‌పోర్టు పరిసరాలు జనసంద్రమయ్యాయి.












చైతన్యరథం

## ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో

# రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం



భోగాపురం(చైతన్యరథం): ఉత్తరాంధ్ర పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జా తీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో పాటు పలు ప్రాజెక్టుల కు శంకుస్థాపనలు చేశారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతి కి అంకితం చేసిన ఆయన పలు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించారు. విశాఖపట్నం తర్లువాడలో ఏఎస్‌ఐపీ టెక్నాలజీస్ సెమీకండక్టర్ ప్యాకేజింగ్ - టెస్టింగ్ యూనిట్ తొలి దశకు శంకుస్థాపన చేశారు. రూ.468 కోట్ల వ్యయంతో ఏఎస్‌ఐపీ సెమీకండక్టర్ ప్రాజెక్టును ప్రారంభించారు. కొరియా రిపబ్లిక్‌కు చెందిన ఏపీఏసీటీ భాగస్వామ్యంతో ఏఎస్‌ఐపీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తోంది. కర్నూలు జిల్లాలో 4 రెన్యువబుల్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.5,550 కోట్ల వ్యయంతో పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. కర్నూలు విండ్, సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ ప్రారంభించారు. రూ.3,547 కోట్ల వ్యయంతో కర్నూలు ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు, అనంతపురంలో 2500 మెగావాట్లు, కర్నూలులో రూ.823 కోట్ల వ్యయంతో చేపట్టిన 1000 మెగావాట్లు సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ పథకాలను ప్రారంభించారు. రూ.27 కోట్లతో పెంచలకోన-ఎర్రపాడు హైలెవల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. రూ.763 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-4, రూ.933 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-5 ప్రారంభించారు. రూ.160 కోట్లతో తాడిపత్రి 4 లేన్ బైపాస్ నిర్మాణానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కొరియా రిపబ్లిక్‌కు చెందిన ఏపీఏసీటీ భాగస్వామ్యంతో ఏఎస్‌ఐపీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తోంది. ఇది ఆంధ్రప్రదేశ్లో తొలి సెమీకండక్టర్ తయారీ కేంద్రం. ఈ ప్లాంట్ ఏటా సుమారు 96 మిలియన్ల సెమీకండక్టర్ చిప్లను తయారుచేయడంతో పాటు అధిక నైపుణ్యం కలిగిన ఉద్యోగావకాశాలను కల్పిస్తుంది. పెంచలకోన- యరపాడు మధ్య బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఎన్‌హెచ్-565లోని పెంచల కోన ఏర్పేడు మధ్య లింగసముద్రం వద్ద హైలెవెల్ వంతెనకు మోదీ శంకుస్థాపన చేశారు.

## అక్కా చెల్లెళ్లకు, గురువులకు

# హృదయపూర్వక ధన్యవాదాలు



భోగాపురం (చైతన్యరథం): 'భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా వేలాది మంది విద్యార్థులు, మహిళలు ప్రదర్శించిన థింసా డ్యాన్స్ never before.. ever after.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మనస్సు గెలిచిన థింసా నృత్యం చేసిన వేలాది మంది అక్కా చెల్లెళ్లకు, నేర్పిన గురువులకు హృదయపూర్వక ధన్యవాదాలు. వరల్డ్ రికార్డు సాధన కృషిలో భాగమైన వారందరికీ కృతజ్ఞతలు. ఉత్తరాంధ్ర చరిత్ర, సంస్కృతి, సంప్రదాయ వారసత్వాన్ని దేశానికి చాటిన మీ అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.' అంటూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా తన అంతరంగాన్ని పంచుకున్నారు.


# ఉత్తరాంధ్ర ప్రజలకు శిరసా నమామి

భోగాపురం (చైతన్యరథం): 'భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం శంకుస్థాపన నుంచి ప్రారంభం వరకు అన్ని విధాలా అండగా నిలిచిన ఉత్తరాంధ్ర ప్రజలకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. పెద్ద పండుగలా, దేశమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా, వరల్డ్ రికార్డులు సాధించే విధంగా ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేసిన కూటమి నేతలు, కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు, సిబ్బంది, మీడియా, జీఎంఆర్ యంత్రాంగానికి ధన్యవాదాలు. అందరి కృషి, సమన్వయం ఫలితమే ఈ ప్రారంభోత్సవ వైభవం. నిర్వహణ, ఏర్పాట్లు, హడావిడిలో ఏమైనా లోటుపాట్లు తలెత్తి ఉంటే మనస్ఫూర్తిగా మన్నించాలని కోరుతున్నాను. ఇది సమష్టి కృషి ఫలితం.. ఇది ప్రజల విజయం' అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.



# ఏపీకి కేంద్రం మరో గుడ్ న్యూస్

**పన్నుల వాటా రూ.4597 కోట్లు విడుదల**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. పన్నుల వాటా కింద ఏపీకి రూ.4597 కోట్లు విడుదల చేసింది. అన్ని రాష్ట్రాలకు కలిపి సుమారుగా లక్ష కోట్లకు పైగా విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం.. ఏపీకి రూ.4597 కోట్లు, తెలంగాణకు రూ.2370 కోట్లు విడుద ల చేసింది. నిధుల విడుదల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాల ఆర్థిక స్థితిని మరింత బలపరిచేందుకు.. మౌలికవసతు లు, అభివృద్ధి పనులకు నిధుల కొరత రాకుండా చూసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పన్నుల వాటా కింద ఆయా రాష్ట్రాలకు రూ.1,09,019 కోట్లు విడుదల చేసింది. సాధారణంగా ప్రతీ నెలా పదో తేదీలోపు ఈ నిధులను విడుదల చేస్తారు. అయితే గడువు కంటే ముందే కేంద్ర ప్రభుత్వం ఈ అదనపు వాటాను విడుదల చేయడం విశేషం. దీనివల్ల రాష్ట్రాల వద్ద నిధుల లభ్యత పెరిగి అభివృద్ధి, సంక్షేమ పథకాలు సజావుగా ముందుకు సాగే అవకాశం కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్ర మాలను అంతరాయం లేకుండా అమలు చేసేందుకు, మూలధన వ్యయం పెంచడానికి ఈ నిధులు ఉపయోగపడతాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. నిధుల విడుదల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీకి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "రాష్ట్రాలకు సకాలంలో వనరులను అందించడమే బలమైన, వేగవంతమైన, సుసంపన్న మైన భారత్‌కు పునాది. సాధారణ షెడ్యూల్ కంటే ముందే రాష్ట్రాల కు పన్నుల వాటా కింద రూ.1,09,019 కోట్లను ముందస్తు విడతగా విడుదల చేయాలన్న కేంద్రం నిర్ణ యం దూరదృష్టితో తీసుకున్న చర్య. ఇది మూలధన వ్యయాన్ని పెంచుతుంది, మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేస్తుంది.






# ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి మీ సహకారం అమోఘం

'ఏపీ పట్ల ప్రధానికి ఆప్యాయత, ప్రత్యేక శ్రద్ధ ఉంది. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న, ప్రోత్సహిస్తున్న మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో, విధ్వంసమైన వ్యవస్థలతో వెంటిలేటర్‌పై ఉంది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రం తిరిగి గాడిలో పడేలా ప్రధాని అందించిన అండదండలతో ఒక్కో మెట్టూ ఎక్కుతూ నేడు ఇక్కడి వరకు రాగలిగాం. ప్రధాని ఇచ్చిన ప్రోత్సాహం, చూపిన చొరవే ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి బలమైన పునాది. రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులకు ప్రధాని ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచారు. కోట్లాది ఆంధ్రుల మనోభావాలను గౌరవిస్తూ విశాఖ ఉక్కు కర్మాగారం పునరుద్ధరణకు సాయం చేశారు. రాయలసీమలో డిఫెన్స్ ప్రాజెక్టు వచ్చినా.... ఇవాళ భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం చేసుకున్నా.... అది ప్రధాని మోదీ సహకారానికి నిదర్శనం. ఆయన సంకల్పించిన 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి అంకితభావంతో పనిచేస్తాం. దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టే ప్రధాని మోదీ నాయకత్వానికి, దేశాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషికి మా ప్రభుత్వం, ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎల్లప్పుడూ అండగా నిలుస్తాం.'

– మిత్రుడు చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోందంటూ ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్'లో పెట్టిన పోస్టుకు ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రిప్లై

# అభిమానుల మధ్య ఘనంగా వర్ల రామయ్య పుట్టిన రోజు వేడుకలు









విజయవాడ (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ సీనియర్ నేత వర్ల రామయ్య పుట్టిన రోజు వేడుకలు ఆయన సొంత నివాసం విజయవాడలో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయుల మధ్య జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి వర్ల జయప్రదతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమం అనంతరం మాట్లాడిన వర్ల రామయ్య అభిమానులు, సొంత వాళ్ల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. క్రమశిక్షణకు మారు పేరుగా ఉన్న తెలుగుదేశం పార్టీ తనకు ఎన్నో అవకాశాలతోపాటు మంచి గుర్తింపు తీసుకొచ్చిందని కొనియాడారు. ప్రజల ఆదరాభిమానంతో భవిష్యత్‌లో కూడా ప్రజా సేవకే తాను క్రమ శిక్షణతో కూడిన నాయకుడిగా పనిచేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.

# బిజీ పర్యటనలోనూ ప్రజా సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యం

- **నిడదవోలు బస్టాండ్‌లో నిలిచిన వరద నీరు యుద్ధప్రాతిపదికన తొలగింపు**
- **ప్రజా సమస్యలపై మంత్రి కందుల దుర్గేష్ తక్షణ స్పందన: ప్రయాణికుల హర్షం**

గోదావరికి వరదల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచన

నిడదవోలు (చైతన్యరథం): ఎంతటి బిజీ షెడ్యూల్లో ఉన్నా ప్రజా సమస్యలపై తక్షణం స్పందించి పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ మరోసారి నిరూపించారు. శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో బిజీగా ఉన్నప్పటికీ నిడదవోలు బస్టాండ్‌లో భారీ వర్షాల కారణంగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న



ఇబ్బందుల గురించి తెలిసిన వెంటనే ఆయన త్వరితగతిన స్పందించారు. సమస్య తీవ్రతను గ్రహించిన మంత్రి దుర్గేష్ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అత్యవసర ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి దుర్గేష్ స్పందనతో అధికారులు తక్షణం రంగంలోకి దిగి, మోటార్ల సహాయంతో నిలిచిన వర్షపు నీటిని బయటకు పంపించి ప్రయాణికులకు ఉపశమనం కలిగించారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు స్పందించడం నా ప్రాథమిక బాధ్యత. నేను ఎక్కడ ఉన్నా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. గోదావరికి వరదల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలపై మంత్రి కందుల దుర్గేష్ చూపిన తక్షణ స్పందన, సమర్థవంతమైన పనితీరుపై నిడదవోలు నియోజకవర్గ ప్రజలు, ప్రయాణికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




*భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంలో శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, ఆ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.*

# నీట్- యూజీ 2026 కౌన్సెలింగ్‌కు షెడ్యూల్ ఖరారు

**ఆగస్టు 4నుంచి తొలి విడత ప్రక్రియ ప్రారంభం**

**ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి చంద్రశేఖర్**



విజయవాడ (చైతన్య రథం): నీట్–యూజీ 2026 ప్రవేశాలకు సంబంధించి అఖిల భారత కోటా, డీమ్డ్ యూనివర్సిటీలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర కోటా కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్ ఖరారైందని డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి పులాల చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన తేదీలను గమనించి, నిర్దేశిత గడువులో అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. నీట్–యూజీ 2026లో తొలి విడత అఖిల భారత కోటా కౌన్సెలింగ్ ఆగస్టు 4నుంచి 17 వరకు నిర్వహించనున్నారన్నారు. అఖిల భారత కోటాలో చేరిన అభ్యర్థుల వివరాల ధృవీకరణ ఆగస్టు 23న జరుగుతుందన్నారు. రాష్ట్ర కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్టు 13నుంచి 22 వరకు కొనసాగనుండగా, చేరిన అభ్యర్థుల వివరాల రాష్ట్రస్థాయి ధృవీకరణ ఆగస్టు 29న నిర్వహించనున్నారన్నారు. తొలి విడత అఖిల భారత కోటా కౌన్సెలింగ్‌లో చేరేందుకు ఆగస్టు 22 చివరి తేదీ కాగా, రాష్ట్ర కౌన్సెలింగ్‌కు సంబంధించి చేరికకు ఆగస్టు 28 చివరి తేదీగా నిర్ణయించారన్నారు. రెండో విడత కౌన్సెలింగ్ అఖిల భారత కోటాలో ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 2 వరకు, రాష్ట్ర కోటాలో ఆగస్టు 31నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహించనున్నారన్నారు. రెండో విడతలో చేరేందుకు అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 8, రాష్ట్ర కోటాలో సెప్టెంబర్ 14 చివరి తేదీలుగా నిర్ణయించారన్నారు. మూడో విడత కౌన్సెలింగ్ అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 10నుంచి 18 వరకు, రాష్ట్ర కోటాలో సెప్టెంబర్ 16 నుంచి 26 వరకు నిర్వహించనున్నారన్నారు. మూడో విడతలో చేరేందుకు అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 26, రాష్ట్ర కోటాలో అక్టోబర్ 1 చివరి తేదీలుగా ఉన్నాయన్నారు. స్ట్రే వేకెన్సీ రౌండ్ అఖిల భారత కోటాలో సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 3 వరకు, రాష్ట్ర కోటాలో అక్టోబర్ 3 నుంచి 5 వరకు నిర్వహించనున్నారు. ఈ రౌండ్‌లో కేటాయించిన అభ్యర్థులు అక్టోబర్ 10 లోపు చేరాల్సి ఉంటుంది. నీట్ –యూజీ 2026 ద్వారా యూజీ కోర్సుల్లో విద్యా సంవత్సరం సెప్టెంబర్ 8 నుంచి ప్రారంభంకానుందన్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియకు సమయం పరిమితంగా ఉన్నందున, షెడ్యూల్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శనివారాలు, ఆదివారాలు, గెజిటెడ్ సెలవు దినాలను కూడా పని దినాలుగా పరిగణించాలని అన్ని సంబంధిత వైద్య కళాశాలలు, సంస్థలకు సూచించినట్లు ఉప కులపతి పి. చంద్రశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు కౌన్సెలింగ్‌కు సంబంధించిన ప్రతి దశలోనూ నిర్దేశిత తేదీలను తప్పనిసరిగా పాటించాలని, గడువు ముగిసిన తర్వాత అవకాశాలు పరిమితమయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర వివరాలను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు.








# భోగాపురం సభ గ్రాండ్ సక్సెస్

- లక్షలాదిగా తరలివచ్చిన ఉత్తరాంధ్ర ప్రజలు
- పండుగ వాతావరణంలో కార్యక్రమం
- గుడ్ జాబ్.. ఎక్సలెంట్ టీం వర్క్
- మంత్రులు, అధికార యంత్రాంగానికి సీఎం చంద్రబాబు అభినందనలు
- ఉత్తరాంధ్ర ప్రజల అభిమానాన్ని ఎన్నటికీ మరువలేనంటూ హర్షం
- ప్రధానికి 'థింసా' స్వాగతం నుంచి బహిరంగ సభ వరకు ఏర్పాట్లు అద్భుతం

భోగాపురం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మలుపు భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. విమానాశ్రయ ప్రారంభోత్సవం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. పండుగ వాతావరణంలో జరిగిన కార్యక్రమానికి ఉత్తరాంధ్ర ప్రజలు లక్షలాదిగా తరలిరావడం ఉత్సాహాన్ని నింపింది. సభ గ్రాండ్ సక్సెస్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హర్షం వ్యక్తం చేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సీఎం ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత శోభాయమానంగా, క్రమశిక్షణతో నిర్వహించడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరినీ పేరుపేరునా అభినందించారు. మంత్రులు, ప్రభుత్వ అధికారులు పూర్తి సమన్వయంతో రేయింబవళ్లూ శ్రమించడం వల్లనే ఈ చారిత్రాత్మక


భోగాపురం విమానాశ్రయంలో ల్యాండ్ అయిన మోదీ స్పెషల్ ఫ్లైట్

ఘట్టాన్ని అత్యంత వైభవంగా నిర్వహించగలిగామని పేర్కొన్నారు. గిరిజన సంప్రదాయ 'థింసా' నృత్య రూపకాలతో ప్రధానికి పలికిన ఘన స్వాగతం నుంచి సభ ముగిసే వరకు ప్రతి ఏర్పాటూ అద్భుతంగా సాగిందని ప్రశంసించారు. "ఉత్తరాంధ్ర ప్రజల నుంచి వచ్చిన అపూర్వ స్పందనను నేను జీవితంలో ఎప్పటికీ మరచిపోలేను. ప్రభుత్వం ప్రజానుకూలమైన మంచి పని చేపట్టినప్పుడు ప్రజల ఆదరణ ఏ స్థాయిలో ఉంటుందో భోగాపురం సభ మరోసారి స్పష్టంగా నిరూపించింది" అని వ్యాఖ్యానించారు. లక్షలాది మంది ప్రజలు సభకు తరలివచ్చినప్పటికీ ఎక్కడా ఎటువంటి రాకపోకల విఘాతం లేదా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్, రవాణా శాఖ అధికారులు అద్భుతమైన సమర్థత చూపించారని కొనియాడారు. దూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రవాణా సౌకర్యాలు, తాగునీరు, భోజన వసతులను పక్కాగా ఏర్పాట్లు చేయడంపై ప్రజల్లో పూర్తి సంతృప్తి వ్యక్తమైందని అధికారులు సీఎంకు వివరించారు. శాఖల మధ్య ఉన్న ఈ సమన్వయ స్ఫూర్తిని రాబోయే రోజుల్లోనూ కొనసాగించి, రాష్ట్రాభివృద్ధికి మరింత వేగంగా అడుగులు వేయాలని సీఎం పిలుపునిచ్చారు.










చైతన్యరథం

# విద్యుత్ కనెక్షన్ ఇక ఇంటి నుంచే..

- 1912 ద్వారా కొత్త సేవ ప్రారంభం
- 1912 (ఐవీఆర్ఎస్) ద్వారా నూతన విద్యుత్ సర్వీస్ కనెక్షన్ దరఖాస్తుల స్వీకరణ సేవ ప్రారంభం
- సేవల సరళీకరణలో మరో ముందడుగు: ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి



విజయవాడ (చైతన్య రథం): విద్యుత్ వినియోగదారులకు మరింత సులభమైన, పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్) మరో వినూత్న డిజిటల్ సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఏపీసీపీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి 1912 ఇంటిగ్రేటెడ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ ద్వారా నూతన విద్యుత్ సర్వీస్ కనెక్షన్ దరఖాస్తుల స్వీకరణ సేవను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సేవలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ దిశగా తీసుకెళు తున్నామని తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుల నమోదు, సేవలకు సంబంధించిన సమాచారం, వినియోగదారుల సమస్యల పరిష్కారంలో 1912 సేవలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, ఇప్పుడు అదే వేదిక ద్వారా నూతన విద్యుత్ సర్వీస్ కనెక్షన్ దరఖాస్తులను కూడా స్వీకరించే విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా వినియోగదారులకు మరింత సౌలభ్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

ఇకపై కొత్త విద్యుత్ కనెక్షన్ అవసరమైన వినియోగదారులు 1912కు కాల్ చేసి ఐవీఆర్ఎస్ సూచనలను అనుసరించి తమ దరఖాస్తును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు నమోదైన వెంటనే సంబంధిత వివరాలు విద్యుత్ శాఖ అధికారులకు చేరుతాయని, అధికారులు వినియోగదారుని సంప్రదించి అవసరమైన పత్రాల పరిశీలన, సాంకేతిక తనిఖీలు, ఇతర ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత కాలవ్యవధిలో కనెక్షన్ మంజూరు చేసే చర్యలు తీసుకుంటారని వివరించారు. ఈ సేవ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు, వృద్ధులు, దివ్యాంగులు, ఉద్యోగ రీత్యా కార్యాలయాలకు రావడానికి సమయం లేని వినియోగదారులకు ఎంతో ఉపయోగపడుతుందని సీఎండీ తెలిపారు. కార్యాలయాలకు పలుమార్లు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో పాటు సేవలలో పారదర్శకత, సమర్థత, జవాబుదారీతనం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

సాంకేతికత ఆధారిత సేవల ద్వారా విద్యుత్ వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించడమే ఏపీసీపీడీసీఎల్ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా మరిన్ని వినియోగదారుల అనుకూల సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ వినూత్న సేవను విజయవంతంగా అభివృద్ధి చేసి అమలు చేసిన ఐటీ విభాగం, కస్టమర్ సర్వీసెస్ విభాగం, 1912 కాల్ సెంటర్ సిబ్బందిని సీఎండీ అభినందించారు. ఈ సేవపై డిస్కమ్ వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రతి వినియోగదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ టెక్నికల్ ఆవుల మురళీకృష్ణ యాదవ్, చీఫ్ జనరల్ మేనేజర్ ఆపరేషన్స్ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ జీఎం శ్రీనివాసులరెడ్డి, ఐటీ విభాగం, కస్టమర్ సర్వీసెస్ విభాగం, 1912 కాల్ సెంటర్ అధికారులు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ టీడీపీ..

### - ఆరో రోజూ ప్రచారం సూపర్ సక్సెస్ -

- "రెండేళ్ల ఏళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం"
- రాష్ట్రవ్యాప్తంగా 14.6 లక్షల ఇళ్లకు చేరిన కూటమి శ్రేణులు



అమరావతి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికీ టీడీపీ -2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి-సంక్షేమం" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఆరో రోజూ విజయవంతంగా కొనసాగింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆరో రోజు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.6 లక్షల ఇళ్లను కూటమి శ్రేణులు సందర్శించగా, గత ఆరు రోజుల్లో కలిపి మొత్తం 14.6 లక్షల ఇళ్లను సందర్శించి ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, రాష్ట్ర, జిల్లా, మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతున్నారు. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు తదితర అంశాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమానికి ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తోంది.

నియోజకవర్గాల వారీగా కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ సమీక్షిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి "ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయన ప్రత్యేక చర్యలు చేపట్టారు. నేడు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనడం, రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు కురిసినప్పటికీ అత్యధిక ప్రాంతాల్లో కూటమి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించడంపై యువనేత నారా లోకేష్ కూటమి నాయకులు, కార్యకర్తలను అభినందించారు. రానున్న రోజుల్లోనూ ఇదే ఉత్సాహంతో 2 ఏళ్లలో కూటమి పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.



## అవయవ దాతల కోసం 5,839 మంది ఎదురుచూపు!

- బ్రెయిన్ డెడ్ దాతలే వేలాది మందికి ఆశాకిరణం
- 2025లో దేశంలో ఆరో స్థానానికి ఏపీ
- గత ఏడాది 93మంది దాతలతో 301 అవయవ మార్పిడులు
- ఈ ఏడాది ఇప్పటివరకు 56 మందినుంచి అవయవాల సేకరణ
- అవయవదానంపై ప్రతి కుటుంబం చర్చించాలి: మంత్రి సత్యకుమార్
- రేపు జీవన్‌దాన్ ఆధ్వర్యంలో వైజాగ్‌లో ప్రత్యేక కార్యక్రమం

*అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో అవయవ మార్పిడి కోసం వేలాది మంది ప్రాణాలతో పోరాడుతున్నారు. జీవన్‌దాన్ తాజా గణాంకాల ప్రకారం 2026 జూలై 1నాటికి మొత్తం 5,839 మంది వివిధ అవయవాల దాతల కోసం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. వీరిలో అత్యధికంగా మూత్రపిండాలు, కాలేయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి వారికి బ్రెయిన్ డెడ్ (మెదడు మరణం) చెందిన వ్యక్తుల కుటుంబాలు తీసుకునే అవయవదాన నిర్ణయమే కొత్త జీవితం ప్రసాదిస్తోంది. రాష్ట్రంలో బ్రెయిన్ డెడ్ దాతల సంఖ్య ఏడాదికేడాది పెరుగుతుండటంతో అవయవ మార్పిడి సేవలు కూడా విస్తరిస్తున్నాయి. గత ఏడాది 93 మంది బ్రెయిన్ డెడ్ దాతల ద్వారా ఏకంగా 301 అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరిగి జీవన్‌దాన్ చరిత్రలో కొత్త మైలురాయిగా నిలిచాయి. వైజాగ్‌లో అవయవ దానంపై జీవన్‌దాన్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయి కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ పాల్గొననున్నారు.*

### రికార్డు దిశగా అవయవదానం

*రాష్ట్రంలో బ్రెయిన్ డెడ్ దాతల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2023లో 41 మంది దాతలు నమోదు కాగా, 2024లో 66 మందికి, 2025లో రికార్డు స్థాయిలో 93 మందికి చేరింది. ఈ ఏడాది జూలై 24 నాటికే 56 మంది దాతలు నమోదయ్యారు. ఈ పురోగతితో బ్రెయిన్ డెడ్ అవయవదానంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో ఆరో స్థానం సాధించింది. గతంలో కేవలం మూడు ఆసుపత్రుల్లో మాత్రమే అవయవ మార్పిడి సేవలు అందుబాటులో ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య తొమ్మిదికి పెరిగింది.*

*గతంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకే ఎక్కువగా పరిమితమైన ఈ సేవలు ఇప్పుడు విజయవాడ, గుంటూరు, ప్రకాశం, తిరుపతి, నెల్లూరు, కర్నూలు, అనంతపురం జిల్లాలకు విస్తరించాయి. ముఖ్యంగా విజయవాడ పరిధిలో బ్రెయిన్ డెడ్ దాతల నుంచి జరిగిన మూత్రపిండ మార్పిడులు 2024లో ఎనిమిది మాత్రమే ఉండగా, 2025లో 42కు పెరిగాయి.*

### ఒక్క నిర్ణయం... 8 మందికి జీవితం

*జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి కుటుంబం అవయవదానంపై చర్చించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. "బ్రెయిన్ డెడ్ అంటే మెదడు పూర్తిగా పనిచేయడం ఆగిపోయిన పరిస్థితి. ఇది కోమాతో పూర్తిగా భిన్నం. కోమా నుంచి కోలుకునే అవకాశం ఉంటుంది. కానీ బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి తిరిగి కోలుకునే అవకాశం ఉండదు. అలాంటి పరిస్థితిలో కుటుంబం తీసుకునే అవయవదాన నిర్ణయం గరిష్ఠంగా ఎనిమిది మంది ప్రాణాలను కాపాడుతుంది. ప్రస్తుతం 5,839 మంది దాతల కోసం నిరీక్షిస్తున్నారు. అందుకే ప్రతి కుటుంబం ముందుగానే అవయవదానంపై అవగాహన పెంచుకుని నిర్ణయం తీసుకోవాలి. దాతల కుటుంబాలకు ప్రస్తుతం రూ.10 వేలను అంత్యక్రియల కింద ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని, సదరు కుటుంబాల త్యాగాన్ని ఎలా గుర్తించాలన్న దానిపై పరిశీలన చేస్తున్నామని మంత్రి చెప్పారు.*

### పూర్తిగా పారదర్శక విధానం

*"అవయవాల కేటాయింపులో ఎలాంటి సిఫార్సులు, పలుకుబడి లేదా దళారీలకు అవకాశం లేకుండా జీవన్‌దాన్ కేంద్రీకృత డిజిటల్ విధానాన్ని అమలు చేస్తోంది. రోగి నమోదు చేసిన తేదీ, వ్యాధి తీవ్రత, కణజాల సరిపోలిక వంటి ప్రమాణాల ఆధారంగానే అవయవాలను కేటాయిస్తున్నారు" అని చీఫ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫీసర్ డాక్టర్ మన్మధరావు చెప్పారు.*

## బొట్టు బొట్టు ఒడిసిపట్టేలా

# చంద్రన్న ప్రణాళికలు

- ఎల్ నినో ప్రభావంలోనూ రైతాంగానికి అండగా చంద్రన్న
- పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించి కాపాడుతున్న ప్రభుత్వం
- ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీశైలానికి పోటెత్తిన వరద
- లక్ష క్యూసెక్కుల రాకతో రాయలసీమ రైతుల్లో ఆనందోత్సాహాలు



ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గినా రైతులకు ఇబ్బందులు కలగకుండా కూటమి ప్రభుత్వం ముందస్తు నీటి నిర్వహణ ప్రణాళికలను అమలు చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతి ప్రధాన ప్రాజెక్టుకు ప్రత్యేక నీటి నిర్వహణ కార్యాచరణ రూపొందించి, రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ జిల్లా వారీగా ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వ్యవసాయ, వాతావరణ శాఖల ద్వారా రైతులకు పంటలపై ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తూ, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించే డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగునీటి విధానాలను ప్రోత్సహిస్తున్నారు. చెరువులు, కాలువలు, రిజర్వాయర్లలోని నీటిని సమర్థంగా వినియోగిస్తూ, వర్షాభావ పరిస్థితులకు అనుగుణమైన విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నారు. గోదావరి వరద జలాలను పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు మళ్లించి సుమారు 13 లక్షల ఎకరాల పంటలకు నీటి భద్రత కల్పించారు. రాష్ట్రంలో దీర్ఘకాలిక నీటి సంరక్షణ కోసం “జలధార–జలహారతి” కార్యక్రమం కింద రూ.3,312 కోట్లతో 77,474 పనులు చేపట్టి, 20.43 టీఎంసీల భూగర్భ జలాల రీఛార్జ్ లక్ష్యంతో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. అదనంగా ప్రతి రైతుకు పంట బీమా అందేలా చర్యలు కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంటోంది.

### క్రమంగా పెరుగుతున్న శ్రీశైలం ఇన్‌ఫ్లో:

కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆలమట్టి, నారాయణపూర్, భీమా నది నుంచి కృష్ణా బేసిన్‌కు భారీగా వరద జలాలు చేరుతున్నాయి. జూరాల జలాశయం పూర్తిగా నిండి 1,31,094 క్యూసెక్కుల వరద జలాలు శ్రీశైలం వస్తోంది. శ్రీశైలం జలాశయం ప్రస్తుతం 215.81 టీఎంసీల సామర్థ్యం కాగా... 54.349 టీఎంసీలకు చేరుకుంది. శ్రీశైలం జలాశయానికి వరద ఇన్‌ఫ్లో 1,31,094 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 834.40 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం తుంగభద్ర జలాశయానికి ఎగువ నుంచి 24,968 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా, కాలువలకు 3,003 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. తుంగభద్రలో 105.788 టీఎంసీల సామర్థ్యానికిగాను 38.68 టీఎంసీలుగా ఉంది.

### “36 ప్రాజెక్టులకు ఇరిగేషన్ క్యాలెండర్”

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 36 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులకు రూ.35,555 కోట్లతో ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించి, వాటిని 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేసే కార్యాచరణ రూపొందించింది. పోలవరం ప్రాజెక్టులో కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం, బట్రెస్ డ్యామ్, ఎడమ ప్రధాన కాలువ పనులను వేగవంతం చేసి, నిర్వాసితులకు రూ.2,250 కోట్లకు పైగా పరిహారం విడుదల చేసింది. వెలిగొండ, హంద్రీ–నీవా, గాలేరు–నగరి, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు, చింతలపూడి ఎత్తిపోతల వంటి కీలక ప్రాజెక్టులను తిరిగి గాడిలో పెట్టి వేగంగా ముందుకు తీసుకెళ్లింది. రెండేళ్లలోనే సాగునీటి ప్రాజెక్టులపై రూ.24,611 కోట్లు, అందులో రాయలసీమ ప్రాజెక్టులకే రూ.12,484 కోట్లు ఖర్చు చేసింది. అదనంగా 623 ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ, 789 పథకాల ఆడిట్, సాగునీటి సంఘాల ఎన్నికలు, “జలధార–జలహారతి” కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల పెంపు, డ్యామ్ భద్రత కోసం కొత్త గేట్లు, రక్షణ పనులు చేపట్టి సాగునీటి వ్యవస్థను బలోపేతం చేసింది.

### పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేస్తున్న మంత్రి నిమ్మల

రాష్ట్రంలో రైతులకు సకాలంలో సాగునీరు అందించడం, కాలువలు–డ్రైన్ల నిర్వహణ, నీటి పొదుపు, ప్రాజెక్టుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన సాగునీటి సంఘాలు రైతు భాగస్వామ్యానికి కీలకంగా నిలిచాయి. 1999లో చంద్రబాబు ప్రారంభించిన ఈ వ్యవస్థకు 2015లో ఎన్నికలు నిర్వహించి సాగునీటిని కాలువలకు సక్రమంగా పారించేలా చర్యలు తీసుకున్నారు. 2019లో సంఘాల రద్దుతో కాలువల నిర్వహణ, మరమ్మతులు, సాగునీటి పంపిణీపై ప్రభావం పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల్లోనే మళ్లీ సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించి, వాటికి నేరుగా పనులు అప్పగించే విధానాన్ని అమలు చేస్తూ, ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులకు రూ.610 కోట్లు ఖర్చు చేసింది. అలాగే 100 రోజుల నీటి సంరక్షణ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల పెంపు, చెరువులు–కాలువల పునరుద్ధరణ, నీటి వనరుల సమర్థ నిర్వహణకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో సాగునీటి నిర్వహణకు ప్రస్తుతం 6,047 నీటి సంఘాలు, 267 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 58 ప్రాజెక్టు కమిటీలు నీటి నిర్వహణలో ప్రధాన భూమిక వహిస్తున్నాయి.

### గత ప్రభుత్వంలో సాగునీటి రంగం కుదేలు:

గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లోనే పోలవరం పనులను రద్దు చేసి 17 నెలల పాటు పోలవరం పనులు ముందు సాగనివ్వలేదు. పోలవరం పనులు నిలిపివేయవద్దని ఐఐటీ హైదరాబాద్ హెచ్చరించినా పట్టించుకోలేదు. డయాఫ్రమ్ వాల్ ధ్వంసానికి కారణమయ్యాడు. పోలవరం నిర్వాసితులకు రూపాయి కూడా ఖర్చు చేయలేదు. జగన్ హయాంలో రూ.4,167 కోట్లు ఖర్చు చేయగా రూ.3,385 కోట్ల నిధులు దారి మళ్లించాడు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.32,059 కోట్లు ఖర్చు చేస్తే... అందులో రూ.18 వేల కోట్లు బకాయిలు పెట్టాడు. ప్రాజెక్టులు సరైన సమయంలో పూర్తి చేయకపోవడంతో పెరిగిన అంచనాల విలువ రూ.25 వేల కోట్లకు చేరింది. టీడీపీ ఐదేళ్లలో సీమ సాగు నీటి ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చు చేస్తే, జగన్ రెడ్డి ఖర్చు చేసింది కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే. హంద్రీనీవా ప్రాజెక్టుకు టీడీపీ రూ.4,182 కోట్లు ఖర్చు చేస్తే జగన్ రెడ్డి రూ.515.78 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. కరెంట్ బిల్లులకు కూడా నిధులు కేటాయించకుండా ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు టీడీపీ రూ.1,531 కోట్లు ఖర్చు చేస్తే... జగన్ కేవలం రూ.453 కోట్లు చేశాడు. వంశధార ప్రాజెక్టుకు టీడీపీ హయాంలో రూ.878 కోట్లు ఖర్చు చేస్తే జగన్ రెడ్డి మాత్రం రూ.305 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.170 కోట్లు ప్యాచింగ్ వర్క్స్ చేసి పూర్తి చేసినట్టు జాతికి అంకితం చేశాడు. వైసీపీ హయాంలో దాదాపు సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశాడు. జీఓ 365 తెచ్చి 225 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేస్తే అందులో రాయలసీమలోనే 102 ప్రాజెక్టులను రద్దు చేశాడు. కనీసం కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేదు. మొత్తం సాగునీటి రంగాన్నే నిర్వీర్యం చేసి రాష్ట్రంలో వ్యవసాయం కుంటుపడేలా చేశాడు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39 మంది మరణించారు. పింఛా డ్యామ్ దెబ్బతింది. శ్రీశైలం ప్లంజ్ పూల్ దెబ్బతింది. గోరకల్లు, అలగనూరు, తుంగభద్ర, సర్ ఆర్థర్ కాటన్ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు కేటాయించలేదు. రిపేర్లు చేయించలేదు. సాగునీటి కమిటీల రద్దు కారణంగా డ్రయిన్లు, పంట కాలువలు పూడిపోయి పంటలకు సాగునీరు లభించలేదు. 2014–19లో కోటి 28 లక్షల ఆయకట్టు విస్తీర్ణం... జగన్ పాలనలో దిగిపోయే నాటికి 92,23,000 ఎకరాలకు తగ్గిపోయింది. దాదాపు 36 లక్షల ఆయకట్టు విస్తీర్ణం గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తగ్గిపోయింది.

### ఎల్ నినోపై సీఎం చంద్రబాబు సమీక్ష

### రాష్ట్రవ్యాప్తంగా నీటి పరిస్థితి

రాష్ట్రంలోని ప్రధాన, మధ్యతరహా జలాశయాల మొత్తం నిల్వ సామర్థ్యం 1,106.359 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 435.72 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణా, గోదావరి నదులపై వరద ప్రవాహాలు కొనసాగుతుండటంతో రానున్న రోజుల్లో నిల్వలు మరింత పెరిగే అవకాశం ఉంది. కృష్ణా బేసిన్‌లోని ప్రధాన జలాశయాల్లో శ్రీశైలం జలాశయంలో 215.810 టీఎంసీల సామర్థ్యానికి గాను ప్రస్తుతం 54.349 టీఎంసీలు, నాగార్జునసాగర్‌లో 312.050 టీఎంసీల సామర్థ్యానికి 136.993 టీఎంసీలు నిల్వ ఉంది. పులిచింతల ప్రాజెక్టులో 28.999 టీఎంసీలు, గాజులదిన్నె ప్రాజెక్టులో 2.426, ప్రకాశం బ్యారేజ్‌లో 2.978 టీఎంసీలు నిల్వ ఉంది. తుంగభద్ర ఆనకట్టలో 105.788 టీఎంసీల సామర్థ్యానికి ప్రస్తుతం 38.688 టీఎంసీలు నీరు నిల్వ ఉండగా, 24,968 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, 3,003 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో నమోదైంది. గోదావరి బేసిన్‌లో సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ పూర్తిస్థాయి (100శాతం) నీటి నిల్వతో 2.930 టీఎంసీలు కలిగి ఉంది. డొంకరాయి జలాశయంలో 12.825, సీలేరు (గుంటవాడ) జలాశయంలో 1.769 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. పెన్నా బేసిన్‌లో గోరకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 2.499 టీఎంసీలు, బ్రహ్మంసాగర్‌లో 9.277, సోమశిలలో 28.353 టీఎంసీలు, కండలేరులో 25.490, గండికోటలో 16.087 టీఎంసీల నీటి నిల్వ ఉంది. యేలేరు జలాశయంలో 8.400 టీఎంసీలు, తాండవలో 4.100, గుండ్లకమ్మలో 2.251 టీఎంసీలు, తాటిపూడిలో 2.050, తోటపల్లి బ్యారేజ్‌లో 2.140, హిరమండలం జలాశయంలో 2.735 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు ఖరీఫ్ సాగు, తాగునీటి అవసరాలకు గణనీయమైన భరోసా ఏర్పడింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా బేసిన్‌లో వరద ప్రవాహాలు కొనసాగుతుండగా, గోదావరిలో 15 లక్షల క్యూసెక్కులు, కృష్ణాకు లక్ష క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాబోతోంది.

కరెంట్ అనాలిసిస్
తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

- ప్రవీణ్ బోయ, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్






# గనుల రంగంలో ప్రగతి బాట



## కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో విప్లవాత్మక సంస్కరణలు

**ఆర్థికాభివృద్ధికి బలమైన పునాదులు వేయాలంటే సహజ వనరుల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలి. ముఖ్యంగా గనుల రంగం ఏ రాష్ట్రానికైనా ఆదాయ వనరే కాదు, పారిశ్రామికాభివృద్ధికి, ఉపాధి కల్పనకు, మౌలిక సదుపాయాల విస్తరణకు మూలస్తంభం. అలాంటి కీలక రంగం గతంలో అక్రమాలు, అవినీతి, ఇసుక దోపిడీ, పారదర్శకత లేమితో తీవ్రంగా దెబ్బతిన్న పరిస్థితి నుంచి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో గణనీయమైన మార్పు తీసుకువచ్చింది. రాష్ట్ర ఖనిజ సంపదను కొద్దిమంది ప్రయోజనాలకు కాకుండా ప్రజల సంక్షేమానికి వినియోగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు గనుల రంగానికి కొత్త ఊపిరి పోశాయి.**

### శ్వేతపత్రంతో అక్రమాలు బహిర్గతం

ఏ వ్యవస్థనైనా బాగు చేయాలంటే ముందుగా సమస్యను అంగీకరించాలి. అదే విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం గనుల రంగంపై శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. 2019–2024 మధ్య గనుల లీజుల నిర్వహణ, ఇసుక విధానం, అక్రమ తవ్వకాలు, వేలం ప్రక్రియలో జరిగిన లోపాల వల్ల రాష్ట్రానికి రూ.19,137 కోట్లకు పైగా ఆదాయ నష్టం జరిగినట్లు వెల్లడించింది. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదు. వ్యవస్థలో ఎక్కడ లోపాలున్నాయో గుర్తించి వాటిని సరిచేసే దిశగా ప్రభుత్వం సంస్కరణలను ప్రారంభించింది. ప్రజల ఖనిజ సంపద ప్రజలకే ఉపయోగపడాలనే పరిపాలనా తత్వం ఇక్కడ స్పష్టంగా కనిపించింది.

### మైనర్ మినరల్ పాలసీ-2025

రాష్ట్ర గనుల రంగాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించేందుకు రూపొందించిన AP Minor Mineral Policy--2025 కీలక మలుపుగా నిలిచింది. ఈ విధానంలో వార్షిక డెడ్ రెంట్‌ను 10 రెట్ల నుంచి 5 రెట్లకు తగ్గించడం, మైనింగ్ లీజుల కాలపరిమితిని 20 నుంచి 30 సంవత్సరాలకు పెంచడం, పునరుద్ధరణ గడువును 20 సంవత్సరాలకు విస్తరించడం, వేలం విధానానికి బదులుగా దరఖాస్తు ఆధారిత పారదర్శక విధానాన్ని అమలు చేయడం వంటి నిర్ణయాలు పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచాయి. దీని ఫలితంగా రెండేళ్లలోనే 1,700కు పైగా దరఖాస్తులు వచ్చాయి. 172 కొత్త మైనింగ్ లీజులు మంజూరయ్యాయి. లీజుల ద్వారా రూ.172 కోట్ల ఆదాయం సమకూరగా, గత ప్రభుత్వ కాలంతో పోలిస్తే గనుల రంగంలో 262 శాతం వృద్ధి నమోదవడం సంస్కరణల ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తోంది.

### మేజర్ మినరల్స్‌లో వేగం... పరిశ్రమలకు బలం

కేంద్ర MMDR చట్టానికి అనుగుణంగా ఖనిజ బ్లాకుల వేలాన్ని వేగవంతం చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులకు కొత్త అవకాశాలను తెరిచింది. 21 ఖనిజ బ్లాకులను వేలం వేసి 11 మైనింగ్ లీజులు, 10 కాంపోజిట్ లైసెన్సులు మంజూరు చేసింది. ఈ నిర్ణయాలతో ఖనిజ వనరుల శాస్త్రీయ వినియోగానికి మార్గం సుగమమైంది. పరిశ్రమలకు అవసరమైన ముడి ఖనిజాల లభ్యత పెరిగి, విలువ ఆధారిత పరిశ్రమలు రాష్ట్రానికి ఆకర్షితమవుతున్నాయి.

### ఏపీపై జాతీయ, అంతర్జాతీయ సంస్థల దృష్టి

సంస్కరణలు ఫలిస్తే పెట్టుబడులు వస్తాయి. అదే ఆంధ్రప్రదేశ్‌లో కనిపిస్తోంది. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, వేదాంత, హిందుస్థాన్ జింక్, అంబుజా సిమెంట్స్, శ్రీ సిమెంట్స్, దాల్మియా సిమెంట్, జేకే సిమెంట్, వీఎన్ఆర్ మినరల్స్ వంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం యాదృచ్ఛికం కాదు. పారదర్శక విధానాలు, స్థిరమైన పాలన, వేగవంతమైన అనుమతులు, స్పష్టమైన విధానాలే ఇందుకు కారణం.
ఈ పెట్టుబడులు రాష్ట్ర ఆదాయాన్ని పెంచడమే కాదు, వేలాది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలకు దారితీయనున్నాయి.



**ఉచిత ఇసుక విధానం... ప్రజలకు ప్రత్యక్ష లాభం**

గతంలో ఇసుక కొద్దిమంది చేతుల్లో ఉండి భారీ దోపిడీకి దారితీసింది. అధిక ధరలు, అక్రమ వసూళ్లు, నిర్మాణ రంగంలో తీవ్ర సంక్షోభం ఏర్పడ్డాయి. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలుచేసి పరిస్థితిని పూర్తిగా మార్చింది. ఇప్పటివరకు 1.91 కోట్ల మెట్రిక్ టన్నులకు పైగా ఇసుకను ఉచితంగా అందించింది. 412 ఇసుక రీచ్‌లు, 238 స్టాక్ యార్డులు ఏర్పాటు చేసి సరఫరాను క్రమబద్ధీకరించింది. వర్షాకాల అవసరాల కోసం 64 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ నిల్వలను సిద్ధం చేసింది. దీంతో నిర్మాణ వ్యయం సుమారు 50 శాతం వరకు తగ్గింది. సామాన్య కుటుంబాలు, గృహనిర్మాణదారులు, చిన్న కాంట్రాక్టర్లు, నిర్మాణ కార్మికులకు ఇది గణనీయమైన ఊరటనిచ్చింది.

### అక్రమ మైనింగ్‌పై సాంకేతిక యుద్ధం

గనుల రంగంలో అవినీతిని నియంత్రించాలంటే కేవలం తనిఖీలు సరిపోవు. సాంకేతిక పరిజ్ఞానం అవసరం. అందుకే ప్రభుత్వం ఉపగ్రహ పర్యవేక్షణ, డ్రోన్ సర్వేలు, GIS మ్యాపింగ్, GPS ట్రాకింగ్, CCTV, ANPR వ్యవస్థలు, వాహన ట్రాకింగ్, రియల్ టైమ్ మానిటరింగ్ వంటి ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టింది. ఈ చర్యల ఫలితంగా అక్రమ తవ్వకాలపై రూ.3,500 కోట్లకు పైగా డిమాండ్ నోటీసులు జారీ చేయడం గనుల శాఖ కట్టుదిట్టమైన నిఘాకు నిదర్శనం.

### డిజిటల్ గనుల పరిపాలనకు శ్రీకారం

గనుల రంగాన్ని పూర్తిగా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకురావడంలో ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోంది. ఆన్‌లైన్ అనుమతులు, డిజిటల్ చెల్లింపులు, డ్రోన్ మానిటరింగ్, AI ఆధారిత విశ్లేషణలను అమలు చేస్తోంది. IIT (ISM) ధన్‌బాద్‌కు చెందిన TEXMiN Foundationతో కుదిరిన అవగాహన ఒప్పందం ద్వారా గనుల రంగంలో అత్యాధునిక సాంకేతికతను వినియోగించే దిశగా రాష్ట్రం అడుగులు వేస్తోంది. ఇది భవిష్యత్తులో అక్రమాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడమే కాకుండా, పరిపాలనను మరింత పారదర్శకంగా మార్చనుంది.

### బీచ్ శాండ్స్... భవిష్యత్తు ఆర్థిక ఇంజిన్

ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల్లో ఉన్న ఇల్మెనైట్, రూటైల్, జిర్కాన్, గార్నెట్ వంటి విలువైన ఖనిజాలు రాష్ట్రానికి అపార అవకాశాలను అందిస్తున్నాయి. ఇవి కేవలం ముడి ఖనిజాలుగా ఎగుమతి కాకుండా రాష్ట్రంలోనే టైటానియం స్పాంజ్, రేర్ ఎర్త్ ప్రాసెసింగ్, అధునాతన ఖనిజ పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. ఈ రంగంలోనే సుమారు రూ.20వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇది రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి కీలక మలుపు కానుంది.

### ఆదాయ వృద్ధి... సంస్కరణల ఫలితం

గనుల శాఖలో తీసుకున్న నిర్ణయాలు ప్రభుత్వ ఆదాయంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే శాఖ ఆదాయం 32 శాతం పెరిగింది. 2025–26 సంవత్సరానికి రూ.3,500 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు నిర్దేశించిన లక్ష్యంలో 95 శాతం సాధించడం పరిపాలనా సామర్థ్యానికి నిదర్శనం.

### స్వర్ణాంధ్ర నిర్మాణంలో గనుల రంగం పాత్ర

స్వర్ణాంధ్ర–2047 లక్ష్య సాధనలో గనుల రంగాన్ని ప్రభుత్వం కీలక ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేస్తోంది. పారదర్శకత, సాంకేతికత, పెట్టుబడులు, విలువ ఆధారిత పరిశ్రమలు, ఉపాధి, పర్యావరణ పరిరక్షణ అనే ఐదు ప్రధాన సూత్రాలపై గనుల రంగాన్ని పునర్నిర్మిస్తోంది. ఖనిజ సంపదను కేవలం భూమిలోని వనరుగా కాకుండా ప్రజల అభ్యున్నతికి ఉపయోగపడే ఆర్థిక ఆస్తిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

రెండేళ్ల కూటమి పాలనలో గనుల రంగంలో చోటుచేసుకున్న మార్పులు కేవలం ఆదాయ గణాంకాలకే పరిమితం కావు. అవి పరిపాలనా దృక్పథంలో వచ్చిన మార్పునకు నిదర్శనం. అక్రమాలపై కఠిన చర్యలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, పెట్టుబడిదారులకు విశ్వాసం, ప్రజలకు ఉచిత ఇసుక, డిజిటల్ పరిపాలన, విలువ ఆధారిత పరిశ్రమల ప్రోత్సాహం... ఇవన్నీ కలిసి గనుల రంగాన్ని కొత్త దిశలో నడిపిస్తున్నాయి.

ఖనిజ సంపదను కొద్ది మంది లాభాలకు కాకుండా రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి వినియోగించాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఈ రెండేళ్లలో కార్యరూపం దాల్చడం ప్రారంభమైంది. ఇదే వేగంతో సంస్కరణలు కొనసాగితే, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత పారదర్శక, సాంకేతికత ఆధారిత గనుల పరిపాలన కలిగిన రాష్ట్రంగా నిలవడం సాధ్యమవుతుంది.




### జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్... బంగారు భవిష్యత్తు

కర్నూలు జిల్లాలోని జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ రాష్ట్ర గనుల రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోంది. సుమారు 1,500 ఎకరాల లీజులో ఇప్పటికే 13 టన్నుల బంగారు నిల్వలు గుర్తించబడ్డాయి. మిగిలిన ప్రాంతాల్లో అన్వేషణ కొనసాగుతోంది. రామగిరి, చిగురుగుంట, విశాఖ ప్రాంతాల్లో కూడా బంగారు అన్వేషణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. బంగారు, ఇనుప ఖనిజం, సున్నపురాయి వంటి విలువైన ఖనిజాల అన్వేషణ రాష్ట్రానికి భవిష్యత్తులో భారీ పెట్టుబడులను తీసుకురానుంది.

**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు



# భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభించిన ప్రధాని మోదీ..

## ఉత్సాహభరితంగా సాగిన థింసా నృత్యం... దేశ ప్రధాని ప్రశంసలు



భోగాపురం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర వాసుల కల నెరవేరింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాని మోదీ.. ఇక్కడి జనం అద్భుత రీతిలో స్వాగతం పలికారు. ముఖ్యంగా 13,000 మందితో ప్రదర్శించిన థింసా నృత్యం కార్యక్రమానికే హైలెట్‌గా నిలిచింది. గిరిజనుల వస్త్రధారణ, ఆహార్యంతో లయబద్ధంగా అడుగులు వేస్తూ 13 వేల మందితో నిర్వహించిన ఈ ప్రదర్శన.. ప్రధానమంత్రి మోదీ మనస్సులోనే కాదు ప్రపంచ రికార్డుల్లోనూ చోటు దక్కించుకుంది. ఉత్సాహభరితంగా సాగిన థింసా నృత్యం తన మనసును తాకిందంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మీయతకు, రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి, మన గిరిజన సమాజాల గొప్ప సంప్రదాయాలకు ఈ అద్భుత ప్రదర్శన నిదర్శనంగా నిలిచిందని కొనియాడారు. అలాగే అత్యంత నైపుణ్యంతో హస్త కళతో రూపొందించిన బొబ్బిలి ఏకాండ వీణను అందుకోవడం కూడా ఎంతో ఆనందంగా ఉందని ప్రధాని ట్వీట్ చేశారు. భారతీయ సంగీత సంప్రదాయాల్లో వీణకు ఒక విశిష్ట స్థానం ఉందని.. ఈ వీణ ఆంధ్రప్రదేశ్ కళాకారుల అపూర్వ నైపుణ్యానికి ప్రతీకగా ప్రధాని అభివర్ణించారు.

**మన బిడ్డలు గర్వకారణంగా నిలిచారు.. చంద్రబాబు**

అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో మన బిడ్డలు థింసా నృత్యంతో ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలిచారని సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాలకు చెందిన 13,000 మందికి పైగా ఆడబిడ్డలు తమ ప్రదర్శనతో ప్రపంచ రికార్డు సృష్టించారని.. మన సంప్రదాయాలు, భవిష్యత్ ఆకాంక్షలను అందంగా ప్రదర్శించారని ప్రశంసించారు. మన అభివృద్ధి ప్రయాణంతో పాటు మన వారసత్వం కూడా ముందుకు సాగే "వికాస్ భీ, విరాసత్ భీ" యొక్క నిజమైన స్ఫూర్తి ఇదేనంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భాన్ని ఇంత ప్రత్యేకంగా మార్చడంలో అంకితభావం, కృషి, అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన ఆడబిడ్డలకు, వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

**ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ దూకుడు: ప్రధాని మోదీ**

ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి మోదీ.. స్వర్ణాంధ్ర విజన్‌కి నేడు అత్యంత కీలకమైన రోజు అని అభివర్ణించారు. భోగాపురం విమానాశ్రయానికి గిరిజన యోధుడు, మన్యం వీరుడు అయిన 'శ్రీ అల్లూరి సీతారామరాజు' పేరును నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు.. గతం లోని ప్రభుత్వాలు విమానాశ్రయాలకు కేవలం ఒకే కుటుంబం పేర్లు పెట్టేవని, కానీ ఎన్డీఏ ప్రభుత్వం ఆ సంప్రదాయాన్ని బద్దలుకొట్టి జాతి కోసం త్యాగం చేసిన మహనీయుల పేర్లను పెడుతోందని ఆయన గర్వంగా చెప్పారు.

# రౌతులపూడిలో ఇంటింటికి తెలుగుదేశం



రౌతులపూడి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ రెండేళ్ల నమ్మకం పేరిట కార్యక్రమాన్ని శృంగవరం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. కూటమితోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి, ప్రగతి, సంక్షేమ పథకాల అమలు సాధ్యమైందని, రానున్న రోజుల్లో మరింత మేలు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. స్థానిక నాయకులు లొండ దేవుళ్లు, వాసం సాంబశివరావు, యండమూరి గోపి తదితరులతో కలిసి పథకాలను వివరించి కరపత్రాలు అందించారు. ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, కూటమి నాయకులు తమరాల సత్యనారాయణ, సోమరౌతు చంద్రమౌళి, పైలా పైడిరాజు, పైలా వేణుగోపాల్, ఇటంశెట్టి భాస్కరబాబు, కరణం సుబ్రహ్మణ్యం, లెక్కల రాము తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## పైపులైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆమదాలవలస (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మున్సిపాలిటీకి తాగు నీరు అందించేందుకు అల్మాజీపేట వద్ద రూ.81.52 కోట్లతో చేపడుతున్న పైప్ లైన్ పనులను ఎమ్మెల్యే కూన రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు పూర్తయితే ఆమదాలవలస మున్సిపాలిటీలోని 23 వార్డులకు పూర్తిస్థాయిలో ఇంటింటికి కుళాయిల ద్వారా తాగునీరు అందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తమ్మినేని గీత విద్యాసాగర్, ఆమదాలవలస కోర్టు బార్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి బాయి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షం కోసం అన్నవరం ఆలయంలో వరుణయాగం



అన్నవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో చాలా ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఒకవైపు గోదావరి నదికి ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం కొనసాగుతున్నప్పటికీ, మరోవైపు పలు జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతుండటంతో సాగుపై ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మంచి వర్షాలు కురవాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ ప్రముఖ పుణ్యక్షేత్రంలో ప్రత్యేక వరుణ యాగాలు నిర్వహించడం భక్తుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తూర్పుగోదావరి



జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరి కొండపై ఈ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దేవస్థానం ఆధ్వర్యంలో వరుణ దేవుడి అనుగ్రహం కోసం ప్రత్యేక పూజలు, హోమాలు, యాగాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులకు పాడిపంటలు పండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని సంకల్పంతో ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. మూడు రోజులుగా కొనసాగుతున్న ఈ వరుణ యాగాల్లో భాగంగా శ్రీ సత్యనారాయణ స్వామివారు, అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవ మూర్తులతో వైభవంగా ఆధ్యాత్మిక ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ప్రధాన గోపురం చుట్టూ వేద మంత్రోచ్ఛారణల నడుమ ప్రదక్షిణ నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం యాగశాలలో వేదపండితులు వరుణ యాగం, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే క్షేత్రంలోని పవిత్ర పంపా సరోవరం వద్ద కూడా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు.

# గోదావరి ఉగ్రరూపం... కోనసీమలో రహదారులపై వరద నీరు



తూర్పుగోదావరి (చైతన్యరథం): ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో గోదావరి నది రోజురోజుకూ ఉగ్రరూపం దాల్చుతోంది. భద్రాచలం నుంచి ధవళేశ్వరం వరకు వరద ప్రవాహం వేగంగా పెరుగుతుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కోనసీమ జిల్లాలోని పలు ప్రాంతాల్లో గోదావరి ఉద్ధృతి స్పష్టంగా కనిపిస్తుండగా, కొన్ని చోట్ల రహదారులపైకి వరద నీరు చేరడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. గోదావరి వరద ప్రవాహం పెరగడంతో పి.గన్నవరం సమీపంలోని పాత డొక్కా సీతమ్మ అక్విడెక్ట్‌ను వరద నీరు తాకింది. నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉండటంతో లంక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా అంబాజీపేట, అయినవిల్లి, మామిడికుదురు, పి.గన్నవరం మండలాల పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ, పోలీసు, విపత్తు నిర్వహణ శాఖలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరుకోవడంతో అక్కడ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మరోవైపు ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద కూడా వరద ప్రవాహం పెరగడంతో మొదటి ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో దిగువ ప్రాంతాల్లో పరిస్థితులు మరింత మారే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం ప్రాంతానికి చేరుకున్నారు. పడవలో వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన ఆయన అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. లంక గ్రామాల్లో ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించేలా అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వరద పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు.



# పాపికొండల విహారయాత్రకు బ్రేక్... గోదావరికి పెరుగుతున్న వరద

దేవీపట్నం (చైతన్యరథం): మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి భారీగా వరదనీరు వచ్చిచేరుతోంది. దేవీపట్నం మండలం గండిపోశమ్మ ఆలయం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్వే వద్ద శుక్రవారం 31.90 మీటర్లకు నీటిమట్టం చేరడంతో పాపికొండలు విహారయాత్ర తాత్కాలికంగా నిలిచిపోయింది. గండిపోశమ్మ ఆలయం వద్ద స్థానికుల దుకాణాలు పూర్తిగా నీటమునిగాయి. వరద పెరుగుతున్న నేపథ్యంలో ముంపు గ్రామాల్లో ఉన్న పశువులను నిర్వాసితులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

**జలతరంగిణి, అమృతధార జలపాతాల మూసివేత**



మారేడుమిల్లి పర్యాటక ప్రాంతంలోని జలతరంగిణి, అమృతధార జలపాతాలను మూసివేస్తూ, సందర్శకుల ప్రవేశాలను నిషేధిస్తూ శుక్రవారం డీఎఫ్వో శివకుమార్గంగల్ ఉత్తర్వులు జారీ చేశారు. మారేడుమిల్లి మండలంలోని గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో జలపాతాల్లోని ప్రవాహం పెరిగింది. దీంతో పర్యాటకుల భద్రత దృష్ట్యా తదుపరి ఉత్తర్వులు వెలువరించే వరకు జలపాతాలను మూసివేస్తున్నట్లు డీఎఫ్వో తెలిపారు. ఈ ఉత్తర్వులను అటవీశాఖ అధికారులు, పోలీసు, రెవెన్యూశాఖల సమన్వయంతో అమలు చేయాలని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు.

## ఒకటో తేది అంటేనే పేదల పండుగ రోజు

● పెనమలూరు పెన్షన్ పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్



పెనమలూరు (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతినెల ఒకటో తేదీ ఇప్పుడు పేదల పండుగగా మారిందని, ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పారదర్శక సంక్షేమ పాలన ఫలితమని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. పేదల సంక్షేమాన్ని మాటల్లో చెప్పే పాలనకు, చేతల్లో చేసి చూపించే పాలనకు ఉన్న తేడాను రాష్ట్ర ప్రజలు స్పష్టంగా చూస్తున్నారని అన్నారు. నేడు ప్రతి నెల ఉదయం 7 గంటలకే ఇంటింటికి వెళ్ళి, మధ్యాహ్నం 12 గంటలలోపు దాదాపు 99 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయడం కూటమి ప్రభుత్వ పరిపాలనా సామర్థ్యానికి నిదర్శనమన్నారు. అర్హతను బట్టి రూ.4,000, రూ.6,000, రూ.10,000, రూ.15,000 వరకు పెన్షన్లు అందిస్తూ పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని తెలిపారు, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పే వ్యవస్థకు ముగింపు పలికి, ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి గడపకే తీసుకెళ్లిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. ప్రతిపక్ష నాయకులు వాస్తవాలను పక్కనపెట్టి విమర్శలు చేయడం మానుకుని, ప్రతినెల లక్షలాది కుటుంబాల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందాన్ని ఒకసారి గమనించాలని హితవు పలికారు. ప్రజలు ప్రచారాన్ని కాదు. ప్రత్యక్షంగా తమకు అందుతున్న సంక్షేమాన్ని విశ్వసిస్తున్నారని, అందుకే కూటమి ప్రభుత్వానికి రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతోందన్నారు. పునాదిపాడు గ్రామంలోనే ప్రతినెల 658 మంది లబ్ధిదారులకు రూ.26.35 లక్షల పెన్షన్లు అందుతున్నాయని, ఇది ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. "పేదల ఆశీర్వాదాలే మా బలం... సంక్షేమమే మా రాజకీయ సిద్ధాంతం... ప్రజల తీర్పే మా సమాధానం" అని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ 64వ డివిజన్ కండ్రికలో పింఛన్ల పంపిణీ

విజయవాడ (చైతన్యరథం): ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ విప్, సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరావు ఆదేశాలతో, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనల మేరకు 64వ డివిజన్ కండ్రికలో ఆగస్టు నెల సామాజిక పింఛన్లను సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, వికలాంగులు, వితంతు పింఛన్లను రూ.4000లకు పెంచి ఇస్తున్నాం. అర్హులందరికీ పింఛన్లు అందేలా సీఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. గత ప్రభుత్వం హామీలు నిలబెట్టుకోలేదు. అర్హుల పింఛన్లు కూడా తొలగించారు. ఇప్పుడు ప్రతి నెల 1వ తేదీనే ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని అన్నారు.

## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

●రెండేళ్ల పాలనలో అభివృద్ధి-సంక్షేమానికి పెద్దపీట..

●గత పాలకుల వైఫల్యాలను ఎండగట్టిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తున్నారు. ఇందులో భాగంగా శనివారం నందిగామ పట్టణం 11వ వార్డులో కూటమి నేతలతో కలిసి ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. గత పాలకుల హయాంలో జరిగిన వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న తీరును వివరించారు. నందిగామ నియోజకవర్గ అభివృద్ధిని ప్రాధాన్యతా క్రమంలో ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా, నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, సంక్షేమం తదితర అంశాలకు ప్రాధాన్యతనిస్తూ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. "గత పాలకుల నిర్లక్ష్యంతో నిలిచిపోయిన అభివృద్ధికి కూటమి ప్రభుత్వం వేగం తీసుకొచ్చింది. ప్రజల అవసరాలను తెలుసుకుని, ప్రాధాన్యతా క్రమంలో ఒక్కొక్క సమస్యకు పరిష్కారం చూపుతూ నందిగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం" అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు.

## ఇంటింటికీ వెళ్లి ప్రజల్ని కలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్థానిక 35వ డివిజన్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హాజరై అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే డివిజన్‌లో నిర్వహించిన డోర్ టూ డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. స్థానిక సమస్యలు, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్న టీడీపీ నేత వై.వి.బి రాజేంద్రప్రసాద్



ఉయ్యూరు (చైతన్యరథం): ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు వైవిబి. రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. శనివారం డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ఉయ్యూరు టౌన్ పార్టీ అధ్యక్షులు జంపాన గురునాథరావు ఆధ్వర్యంలో ఉయ్యూరులోని 15వ వార్డులో పర్యటించి ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకొని, త్వరలోనే వాటన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగానే ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే పిల్లలు ఉంటే అంతమందికి పెళ్ళికి వందనం పథకం ఇవ్వడం జరిగిందని, అర్హులై ఉండి రాని విద్యార్థులు ఎవరైనా ఉంటే గ్రీవెన్స్ ద్వారా మరల అప్లై చేసుకుంటే తప్పకుండా వారికి ఈనెలలో రెండో విడత తల్లికి వందనం డబ్బులు విడుదల చేయడం జరుగుతుందన్నారు.

## గురజాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



గురజాల (చైతన్యరథం): పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల మండలం పందిటివారిపాలెం గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. పిడుగురాళ్ల మండలం పందిటివారిపాలెం గ్రామానికి చెందిన వివిధ రకాల పింఛన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల ఎంపీడీవో విష్ణు చిరంజీవి, పిడుగురాళ్ల పట్టణ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ పొన్నం నాగమల్లికార్జునరావు, పిడుగురాళ్ల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల మండలంలోని వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## వర్షాన్ని లెక్కచేయని ఎమ్మెల్యే అరవిందబాబు... ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం



నరసరావుపేట (చైతన్యరథం) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం నరసరావుపేట మండలం ఎక్కలవారిపాలెం గ్రామంలో నిర్వహించిన డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే ప్రజలను కలిసి రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను ప్రజలకు తెలియజేస్తూ కూటమి ప్రభుత్వ పనితీరును వివరించారు.అదేవిధంగా గ్రామస్తుల సమస్యలు, స్థానిక అవసరాలపై వారి నుంచి వినతులు, సూచనలు స్వీకరించి, పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వర్షం కారణంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

● పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలోని 23వ వార్డు మిట్టగూడెం మసీదు సెంటర్‌లో అర్హులైన లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్. ఈ సందర్భంగా ఆయన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో సంక్షేమం మరియు అభివృద్ధి రెండు కళ్ళుగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు ఇంటి వద్దకే చేరేలా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, గ్రామీణ రహదారులు, తాగునీటి పథకాలు, విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత : ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం అంపాపురంలో శుక్రవారం నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి సంక్షేమం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలోని అవ్వాతాతలు, దివ్యాంగుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారుల గడప వద్దకే పింఛన్లు అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు నేరుగా పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. అంపాపురం గ్రామంలో సుమారు రూ.7.80 లక్షల పింఛన్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో 40,608 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.17.39 కోట్లు, కృష్ణా జిల్లా వ్యాప్తంగా 2.29 లక్షల మందికి రూ.100.83 కోట్ల పింఛన్లు అందుతున్నాయని వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, జల్ జీవన్ మిషన్ కింద రూ.70 లక్షలతో వాటర్ ట్యాంక్, పైప్‌లైన్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పథకం కింద విద్యుత్ సరఫరా మెరుగుదలకు అవసరమైన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని చెప్పారు. రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన ఎనిమిది గోకుల షెడ్లు గ్రామ పశుసంపద అభివృద్ధికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామంలో ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసిన ఎమ్మెల్యే, రక్త పరీక్షల నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో 1,124 మంది జనాభా ఉండగా కేవలం 105 మందికే పరీక్షలు నిర్వహించడం సరికాదని అధికారులను ప్రశ్నించారు. ఆరోగ్య పరీక్షలను వేగవంతం చేసి ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# విజయవాడ అభివృద్ధిలో రైల్వేది కీలక పాత్ర! : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగరంలో రైల్వే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, నగరాన్ని దేశంలోనే ఆదర్శ రైల్వే కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని స్థాయిల్లో కృషి చేస్తున్నామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. సౌత్ కోస్టల్ రైల్వే జోన్ జనరల్ మేనేజర్ మాథుర్‌ను కలిసి విజయవాడతో పాటు పరిసర ప్రాంతాలకు సంబంధించిన కీలక రైల్వే సమస్యలను వివరించారు. అనంతరం ఎంపీ చిన్ని మీడియాతో మాట్లాడుతూ... విజయవాడ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎనిమిది రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణంపై జీఎంతో విస్తృతంగా చర్చించినట్లు ఎంపీ తెలిపారు. ముఖ్యంగా ఎర్రకట్ట వంతెన పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాల ప్రజలకు అత్యంత కీలకమని, అలాగే గుణదల ఎల్‌సీ-8 వద్ద ఆర్వోబీ నిర్మాణం కూడా అత్యవసరమని స్పష్టం చేసినట్లు చెప్పారు. విజయవాడ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు టెండర్లు పిలిచినా స్పందన రాకపోవడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్న ఎంపీ, ఈ ప్రాజెక్టు వేగవంతం అయ్యేలా కేంద్ర రైల్వే శాఖతో ప్రత్యేకంగా చర్చిస్తామని వెల్లడించారు. విజయవాడ రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద మరింత అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రిని అన్ని ఎంపీలు కలిసి కోరనున్నట్లు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని విజయవాడ-బెంగళూరు (గుత్తి మీదుగా) కొత్త రైలు సేవ ప్రారంభించాలని కేంద్ర రైల్వే మంత్రిని కోరనున్నట్లు చెప్పారు. అదేవిధంగా కొండపల్లి రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చి అభివృద్ధి చేయాలని జీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే మరియు ప్రధానమైన స్టేషన్లలో విజయవాడ ఒకటని... ఇది దేశంలోని నలుమూలలను కలిపే ప్రధాన రైల్వే మార్గాలకు కేంద్ర బిందువుగా ఉందని చిన్ని పేర్కొన్నారు.

# అపూర్వ అభివృద్ధి ఘట్టంలో భాగస్వామినవడం ఒక గొప్ప మధురానుభూతి

●విమానాశ్రయ ప్రారంభోత్సవ వేడుకలకు తరలివచ్చిన ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



భోగాపురం / చిలకలూరిపేట (చైతన్యరథం): ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో చిరస్మరణీయ మధుర ఘట్టంగా నిలిచిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ వేడుకలు, కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లలో భాగస్వామిని కావడం మాటలకందని ఒక గొప్ప మధురానుభూతి అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. భోగాపురంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లలో భాగంగా గత రెండురోజులు విజయనగరంలో పర్యటించిన ప్రత్తిపాటి, శనివారం ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. టీడీపీ అధిష్ఠానం తనకు అప్పగించిన బాధ్యతలకు సంపూర్ణ న్యాయం చేసిన ప్రత్తిపాటి.. విజయనగరం నుంచి ప్రారంభోత్సవ వేడుకలకు తరలివచ్చిన వేలమంది ప్రజలకోసం ఏర్పాటు చేసిన భోజన, తాగునీటి సదుపాయాలను, స్థానిక కూటమి నాయకులతో కలిసి స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. విమానాశ్రయ ప్రారంభోత్సవ వేడుకలకు తరలి వచ్చిన మహిళలు, యువకులతో ప్రత్తిపాటి ప్రత్యేకంగా మాట్లాడారు.

**నాడు కేసులు వేస్తామన్నవారు....నేడు నిస్సిగ్గుగా తమే గొప్పనంటున్నారు**

కూటమి ప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటే ప్రజలు భవిష్యత్ లో ఇంతకు రెట్టింపు అభివృద్ధిని చూడవచ్చని, కొందరు అవకాశవాద రాజకీయ నాయకులు, రాష్ట్ర విచ్ఛిన్నం కోసం పనిగట్టుకొని చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ప్రత్తిపాటి హితవు పలికారు.

# ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం చేపట్టిన టీడీపీ నేత బుద్ధా వెంకన్న

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 52వ డివిజన్ అధ్యక్షులు ఈగల సాంబ ఆధ్వర్యంలో రావి చెట్టు సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్ధా వెంకన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా సంఘం ఛైర్మన్ నాగుల్ మీరా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేశారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో పెన్షన్ 3000 రూపాయలకు చేరడానికి ఐదు సంవత్సరాల సమయం పట్టిందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా, పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రధాని మోడీ సహకారంతో పెన్షన్ మొత్తాన్ని 4000 రూపాయలకు పెంచిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు మరియు 'తల్లికి వందనం' వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే బొండా ఉమా

●ఇంటింటికి తెలుగుదేశం'కు ప్రజల నుంచి విశేష ఆదరణ, ప్రజల ఆశీర్వాదాలతో మరింత సేవ చేస్తాం



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 36వ డివిజన్ రామకోటి మైదానం, కుసుమ హరినాథ్‌గుడి వద్ద, అలాగే 33వ డివిజన్ సత్యనారాయణపురం చల్లపల్లి వారి వీధి, కొమ్మువారి వీధిలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతు మహిళలకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని అన్నారు. ప్రతి నెల 1వ తేదీ ఉదయం 6 గంటలకే వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సామాజిక భద్రతా పింఛన్లను ఇంటి వద్దే అందిస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, వితంతువుల పింఛన్‌ను రూ.4,000కు, వికలాంగుల పింఛన్‌ను రూ.6,000కు పెంచి అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, 'తల్లికి వందనం' పథకం ద్వారా అర్హులైన ప్రతి విద్యార్థికి లబ్ధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, మరోవైపు నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని అన్నారు.

# పెన్షన్ లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు.. సంక్షేమ పాలనకు నిదర్శనం

● సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పెన్షన్ లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు, సంక్షేమ పాలనకు నిదర్శనమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్ శ్రీనివాసరావుపేట 9వ లైన్‌లోని సాయితేజ అపార్ట్‌మెంట్ నుంచి నిర్వహించిన ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి స్వయంగా పాల్గొని, లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ... వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా ఇంటి వద్దకే పెన్షన్ అందించే విధానాన్ని కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. సమాజంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. పెన్షన్ పథకం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల జీవితాల్లో ఆర్థిక భద్రతను కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోందని తెలిపారు.

# వైసీపీ నేత అంబటి రాంబాబు తీరు అభ్యంతరకరం

●మండిపడ్డ ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్ ఆగ్రహం

గుంటూరు (చైతన్యరథం): రాజకీయాల్లో సిద్ధాంతాలపై, ప్రజా సమస్యలపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజం. కానీ వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని అసభ్యకర పోస్టులు, అభ్యంతరకర ప్రచారాలు చేయడం వైసీపీ రాజకీయ సంస్కృతికి అద్దం పడుతోందని మండిపడ్డారు. వైసీపీ సీనియర్ నాయకులే రాజకీయాల్లో హుందాతనం పాటించాలని సూచిస్తున్నా, అంబటి రాంబాబు మాత్రం ప్రతి రోజూ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజల తీర్పును గౌరవించకుండా, అభివృద్ధి పనులపై చర్చించకుండా వ్యక్తిగత దాడులతో కాలం గడపడం వైసీపీ దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తుంటే, ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారాలకు దిగడం వైసీపీ నాయకుల అసహనానికి నిదర్శనమని అన్నారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటుంటే, వైసీపీ మాత్రం విద్వేషాన్ని, విష ప్రచారాన్ని ఎంచుకుందని విమర్శించారు. ప్రజల తీర్పును గౌరవించి నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన బాధ్యతను వైసీపీ పూర్తిగా విస్మరించిందన్నారు.

# కారుకూతల కాకాణీ ఖబడ్దార్




## కోర్టుల్లో ఫైళ్లు లేపేసే కిలాడీ మాపై విమర్శలు చేయడమా ? ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అసహనం

సర్వేపల్లి (చైతన్యరథం): కాకాణి ముద్దాయిగా ఉన్న కేసుల్లోని ఫైళ్లే కోర్టుల్లో ఎందుకు మాయం అవుతున్నాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి ఆరోపించారు. నేరాలు, ఘోరాలతో అడ్డంగా దొరికిన కిరాతకుడు శనగలు, బెల్లం అంటూ నాపై కారుకూతలు కూయడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. పేదల అవసరాలకు కోట్లు విలువైన భూములు ఇచ్చిన చరిత్ర తమ కుటుంబానిదన్నారు. తమ కుటుంబం గురించి జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారని పేర్కొన్నారు. కాకాణి గొప్పతనంపై తోడేరు చుట్టుపక్కల అడిగినా చాల రాజకీయాల్లో వాస్తవానికి దగ్గరగా ఆరోపణలు, విమర్శలు చేయాలని కాకాణికి హితవు పలికారు. నెల్లూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాకాణి గోవర్ధన్ రెడ్డి దేవుడి దయతో జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, మంత్రి పదవులు అనుభవించినప్పటికీ ప్రజల మధ్య ఉండే అర్హతే ఆయనకు లేదన్నారు. సమాజంలో తలెత్తుకుని తిరిగే అర్హతలు, అవకాశాలు కూడా కాకాణికి లేవన్నారు. 014లో జరిగిన గోవా కల్తీ మద్యం కేసుల విచారణ విజయవాడలోని ప్రత్యేక కోర్టులో ఎప్పుడో ప్రారంభం కావల్సివుందన్నారు. నాలుగు కేసుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి నిందితుడిగా ఉన్నాడని వెల్లడించారు. అన్ని కేసుల్లో రిమాండ్ రిపోర్టులను కోర్టులో మాయం చేసేశారన్నారు. 13 ఏళ్లు అవుతున్నా విచారణ ఎందుకు ప్రారంభం కాలేదని విమర్శించారు. కోర్టులో ఆ ఫైళ్లు మాయం చేసింది ఎవరని నిలదీశారు. దీనికి కాకాణి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నకిలీ డాక్యుమెంట్ల కేసులోనూ కోర్టులో ఫైళ్ల దొంగతనం జరిగింది. ఈ కేసులో ఒరిజినల్ ఫైల్ లేని కారణంగా, విచారణ జరపవద్దని కాకాణి సహ ముద్దాయిలు ప్రస్తుతం కోర్టులో పిటీషన్ వేశారన్నారు. కోర్టులో నుంచి ఒరిజినల్ ఫైల్స్ ఎలా మాయమయ్యాయి, నకిలీ డాక్యుమెంట్ల కేసులో ఏ1 కాకాణి గోవర్ధన్ రెడ్డి కాదా కాకాణి ముద్దాయిగా ఉన్న కేసులకు సంబంధించిన ఫైళ్లే కోర్టులో ఎందుకు మాయమవుతున్నాయని ప్రశ్నించారు. ఇన్ని నేరాలు. ఘోరాలకు పాల్పడుతూ అడ్డంగా దొరికిపోయి నాపై శనగలు, బెల్లాలు అంటూ కారుకూతలు కూయడం హాస్యాస్పదం మని ఎద్దేవా చేశా రు. 2024 ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే కొద్ది గంటల ముందు అర్ధరాత్రి రామదాసుకండ్రిగలో 57 ఎకరాలు కారుచౌకగా కొట్టేసిన జీకేఎస్ ఇండస్ట్రీస్ కంపెనీ ఎవరిదని ప్రశ్నించారు. జీకేఎస్ ఇండస్ట్రీస్ కంపెనీ సీఈఓగా రాత్రికి రాత్రి చేరిన గోపాలకృష్ణారెడ్డి ఎవరు. కాకాణి గోవర్ధన్ రెడ్డి చిన్న అల్లుడు కాదా ఆ కంపెనీ ఎండీ ఊరిబిండి ప్రభాకర్ రెడ్డి, సీఈఓ గోపాలకృష్ణారెడ్డి రాజీనామా చేసి ఎందుకు వైదొలగారని ప్రశ్నించారు. సీఈఓగా చేరిన రెండో వ్యక్తి ఫణికృష్ణ కూడా ఎందుకు రాజీనామా చేశారని నిలదీశారు. మూడో వ్యక్తిగా వచ్చిన రావుల ఇంద్రసేన గౌడ్ కూడా ఎందుకు తప్పుకున్నాడన్నారు. ఇదే ఇంద్రసేన గౌడ్ ను నిరుపేదగా చూపించి మరుపూరులో భూములు పొందిన విషయం వాస్తవం కాదా అన్నారు. నాలుగో కృష్ణుడిగా వరిగొండకు చెందిన గూడూరు విష్ణుమోహన్ రెడ్డి చేరిన విషయం వాస్తవం కాదా అని నిలదీశారు. ఇంత మంది వ్యక్తులు ఎందుకు మారారన్నారు. జీకేఎస్ ఇండస్ట్రీ కోసం రూ.9 కోట్లు కొట్టిన కాకాణి అల్లుడు గోపాలకృష్ణారెడ్డి రాజీనామాకు కారణమేంటి అని నిలదీశారు. వావిలేటిపాడులో ఏడుగురు దళితులకు చెందిన 4.20 భూమిని కాకాణి గోవర్ధన్ రెడ్డి కబ్జా చేసిన విషయం వాస్తవం కాదా 2016లో ఆ భూమికి కాకాణి వేసిన కంచె పగలగొట్టించి కబ్జా కోరల నుంచి విడిపించింది నిజం కాదా, దళితులకు చెందిన ఆ భూముల విలువ ఈ రోజు రూ.30 కోట్లు పొదలకూరు మండలం మరుపూరులో రావుల దశయ్య గౌడ్ కుటుంబసభ్యులను నిరుపేదలుగా చూపించి భూములు కొట్టేసిన విషయం వాస్తవం కాదా, అసైన్మెంటు భూములను పొందేందుకు వీరు అర్హులు కాదని, సంపన్న కుటుంబానికి చెందిన వారని, స్థానికేతరులని అధికారులు తేల్చిన విషయం వాస్తవం కాదా అని అడిగారు. ఎకరా రూ.60 లక్షలు అంటే మొత్తంగా రూ.36 కోట్లకు పైగా విలువజేసే 60 ఎకరాల భూములను ఎవడబ్బ సొత్తు అని ఆ కుటుంబానికి దారాధత్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వెంకటాచలం మండలంలో కాకాణి రైట్ హ్యాండ్ మందల వెంకటశేషయ్య కుటుంబసభ్యులు పొందిన అసైన్మెంట్ భూముల పట్టాలను అధికారులు చట్టప్రకారం రద్దు చేశారని వెల్లడించారు. నకిలీ డాక్యుమెంట్ల కేసులో సుప్రీంకోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకున్నాడని తెలిపారు. రుస్తుం మైన్ లో అక్రమ మైనింగ్ కు పాల్పడి మూడు నెలలు చింతామణిలో అజ్ఞాతవాసం గడిపాడు పోర్టు రోడ్డులో టోల్ గేటు పెట్టి కోట్లు కొల్లగొట్టాడు...కాకాణి అండ్ బ్యాచ్ అరాచకాలతో ట్రాన్స్ పోర్టర్లు అర్ధరాత్రి నడిరోడ్డుపై ఆర్తనాదాలు పెట్టారన్నారు. గ్రావెల్ అక్రమంగా కొల్లగొట్టినందుకు రూ.53 కోట్లు రికవరీ చేయాలని విజిలెన్స్ తేలిస్తే కోర్టుకు పోయి స్టే తెచ్చుకున్నాడు పిల్లనిచ్చిన అత్తామామ 15 ఏళు ఇంట్లో అడుగుపెట్టని విషయం నిజం కాదా అని నిలదీశారు. జగనన్న కాలనీల భూముల కొనుగోలు పేరుతో దోపిడీ,,,అభివృద్ధి పేరుతో మరో దోపిడీ నేను చెబుతున్న మాటల్లో ఒక్కటి తప్పయినా క్షమాపణ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నా ఇన్ని వంకర లక్షణాలు పెట్టుకున్న కాకాణి నాపై విమర్శలు చేయడం హస్యాస్పదంనేను 1956లో పుట్టేనాటికే తమ కుటుంబానికి ఇంపోర్టెడ్ హిల్మన్ కారు ఉందన్నారు. నేను ఎలిమెంట్రీ స్కూలులో చదివే నాటికే నెల్లూరులోని శ్రీనివాస మహల్ యజమానుల్లో ఒకరినన్నారు. అప్పటికే తమది పెద్ద కమతం...అంతా డెల్టా అని వివరించారు. నలుగురు తలమనుషులు, 30, 40 మంది సేద్యగాళ్లు, మాల్తులు..సొంత రైసుమిల్లు ఉండేదన్నారు. పుస్తకాలు కొట్టేసి శనగలు, బెల్లాలు తినాల్సిన కర్మ నాకేంటన్నారు. ఇలాంటి కేసు ఒక్క సర్వేపల్లికి, నాకే తగిలిందన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సాధారణమే..కానీ నాపై నిర్మాణాత్మక విమర్శలు చేయమని హితవు పలుకుతున్నానన్నారు.

తమ కుటుంబ ఆస్తులను పేదల అవసరాలకు అప్పగించాం తప్ప...దళితులు, గిరిజనులు, పొరుగు రైతుల భూముల కొట్టేసిన చరిత్ర తమ కుటుంబానికి లేదన్నారు. రావూరువారి కండ్రిగ, పెద్దచెరుకూరులో మా కుటుంబ భూములను పేదల కాలనీలకు ఇచ్చామన్నారు. అల్లీపురంలో 2.50 ఎకరాల భూమిని జిల్లా పరిషత్ హైస్కూలుకు, అర ఎకరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇచ్చామన్నారు. నవలాకులతోటలోనూ జిల్లా పరిషత్ హైస్కూలుకు భూమి అప్పగించామని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ భూముల విలువ కనిష్టంగా రూ.80 కోట్ల పైమాటేనని వెల్లడించారు. రాజకీయాల్లో ఆస్తులు పోగొట్టుకున్నాం కానీ ఎక్కడా ఊళ్లోళ్ల ఆస్తుల మీద పడలేదు ఇలాంటి దరిద్రపు రాజకీయాలు చేసే వ్యక్తిని జిల్లా చరిత్రలో ఎప్పుడూ చూడలేదన్నారు.

## కూటమి చేసిన అభివృద్ధే విపక్షాలకు సమాధానం

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడి



కోవూరు (చైతన్యరథం): అభివృద్ధి పనులు చేయకుండానే ప్రజల్లోకి వెళ్తున్నామని ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలకు, రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులే సమాధానమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దాదాపుగా అమలు చేసి, అభివృద్ధి, సంక్షేమ ఫలితాలతోనే ప్రజల ముందుకు వస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కోవూరు నియోజకవర్గంలోని నార్తురాజుపాళెంలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పాలన సాగిస్తోందని చెప్పారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం-2, మత్స్యకారుల సేవలో, ఆటో సేవలో వంటి పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారమే మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని, వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వేలు నిర్వహించి భూ సమస్యలను పరిష్కరిస్తున్నామని, అంగన్‌వాడీ సిబ్బందికి కూడా తల్లికి వందనం వర్తింపజేశామని తెలిపారు. పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్, అన్నా క్యాంటీన్లు, ఇంకా మూడేళ్ల పాటు ప్రజలకు మరింత మేలు చేసే కార్యక్రమాలను అమలు చేస్తామని చెప్పారు. గత రెండేళ్లలో నార్తురాజుపాళెం పంచాయతీలో వివిధ శాఖల ద్వారా మొత్తం రూ.2.41 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇరిగేషన్ శాఖ ద్వారా రూ.17 లక్షలతో గుర్రపుడెక్క తొలగింపు, రెగ్యులేటర్ మరమ్మతులు చేపట్టగా, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.87 లక్షలతో మూడు సీసీ రోడ్లు, రెండు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించారు. విద్యుత్ శాఖ ద్వారా రూ.79 లక్షలతో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద 40 ఇళ్లకు సోలార్ రూఫ్‌టాప్ కనెక్షన్లు కల్పించారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా రూ.16 లక్షలతో తాగునీటి పైపులైన్లు, బోరు, పంపుసెట్ ఏర్పాటు చేశారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎస్‌ఆర్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో జెడ్పీ హైస్కూల్లో వాటర్ ప్లాంట్, అదనపు తరగతి గదులు, వంటగది పునరుద్ధరణ చేపట్టారు. అదేవిధంగా సొంత ఇంటి స్థలాలు ఉన్న 47 కుటుంబాల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 20 పేద కుటుంబాలకు రూ.22 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు.

## దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపిన సీఎం చంద్రబాబు

### దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి (చైతన్యరథం): స్థానిక మార్కెట్ యార్డ్‌లో శనివారం అలిమ్కో సేవా సంస్థ దివ్యాంగులకు పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజబాబుతో కలిసి దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని బ్యాటరీ సైకిళ్లు - 143, ట్రైసైకిళ్ళు - 59, వీల్ చైర్లు - 30, వినికిడి యంత్రాలు - 40, చేతి కర్రలు - 37 మొత్తం : 309 పరికరాలను పంపిణీ చేసి దివ్యాంగులకు భరోసా ఇచ్చారు. రెండేళ్ల కూటమిపాలనలో ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు సారధ్యంలో ప్రజలకు అవసరాలకు ఇచ్చే లక్ష్యంగా ప్రభుత్వం పాలన నడుస్తుందన్నారు. అందులో ముఖ్యంగా ఒకనాడు వికలాంగులు అంటే చిన్న చూపు చూసేవారు ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు వికలాంగులను దివ్యాంగులుగా నామకరణం చేసి సమాజంలో గౌరవం పెంచారు. దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకూడదని 3000 రూపాయలు ఉన్న పెన్షన్ను ఒకేసారి 6000 పెంచి వారిలో మనోధైర్యాన్ని నింపారు. దివ్యాంగులు ధైర్యంగా సమాజంలో బతకగలమనే భరోసాని ఇచ్చారు. ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అలిమ్కో సంస్థ జిల్లాలో మెగా మెడికల్ క్యాంపు ని ఏర్పాటు చేసి ఒక దర్శి నియోజకవర్గం లోని 309 మంది దివ్యాంగులను గుర్తించి వారికి అవసరమైన ట్రై సైకిళ్లు, బ్యాటరీ మోటార్ బైకులు, ఇనికిడి వస్తువులు, హ్యాండ్ స్టిక్స్ తదితర పరికరాలను అందించి వారు ఉదార తను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు.



# మాట తప్పకుండా పెన్షన్ల పంపిణీ

## నిబద్ధతకు నిలువుటద్దం ముఖ్యమంత్రి చంద్రబాబు : పురపాలకమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరంలోని 4వ డివిజన్ దీనదయాళ్ నగర్‌లో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరిగింది. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ నగదును అందజేశారు. అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి వారికి సక్రమంగా అందుతున్నదా అని ఆరా తీశారు. రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగారు. దీనదయాళ్ నగర్ లో రెండు నెలల్లో ఎండ్ టూ ఎండ్ రోడ్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అడగకుండానే అన్నీ చేస్తున్న మంత్రికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి స్వయంగా ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ అందజేయడం, యోగక్షేమాలు తెలుసుకోవటంతో వృద్ధులు వారి కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఒకే కుటుంబానికి పెన్షన్, 'తల్లికి వందనం', ఉచిత గ్యాస్ సిలిండర్లు, నారాయణ సైకిళ్లు వంటి పథకాల ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొంటూ ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీ అంటే ప్రజలకు గుర్తొచ్చేది ఎన్టీఆర్ భరోసా పెన్షన్లేనని అన్నారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవంలో పాల్గొని పెన్షన్ ల పంపిణీ కోసం నెల్లూరు రావటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్‌ను ఒకేసారి రూ. 4 వేలకు పెంచి అమలు చేశారని చెప్పారు. గత ప్రభుత్వం వాయిదాల పద్ధతిలో పెన్షన్ పెంచగా, కూటమి ప్రభుత్వం మాట తప్పకుండా ఒకేసారి పెంపు అమలు చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు నెలలో 62.07 లక్షల మందికి రూ. 2,712.84 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు పెన్షన్ల కోసం రూ. 71,312 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. రాష్ట్ర జనాభాలో 12.88 శాతం మందికి ఏటా రూ. 33 వేల కోట్ల వ్యయంతో పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వం దేశంలో మరెక్కడా లేదని పేర్కొన్నారు. దివ్యాంగులకు రూ. 6 వేలు, పూర్తి వికలాంగులకు రూ. 15 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 10 వేల పెన్షన్లు అందిస్తున్నామని వివరించారు. నెల్లూరు జిల్లాలో ఈ నెల 2,86,106 మందికి రూ. 126.36 కోట్ల పెన్షన్లు మంజూరు కాగా, నగర పాలక సంస్థ పరిధిలో 45,041 మందికి రూ. 19.88 కోట్ల పంపిణీ జరుగుతోందన్నారు.

నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 20,305 మందికి రూ. 8.91 కోట్ల పెన్షన్లు అందజేస్తుండగా, ఒక్క 4వ డివిజన్‌లోనే 1,228 మందికి రూ. 54.19 లక్షల పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గత పాలకులు అన్నా క్యాంటీన్లు,ఏసీ బస్ స్టాప్ లు మూసేశారని, రాష్ట్రాన్ని 10 లక్షలకోట్ల అప్పుల్లో ముంచి వెళ్లారని ఆరోపించారు. సీఎం అపార అనుభవంతో పరిస్థితులు గాడిలో పడుతున్నారు. 16 వేల మందికి మెగా డీఎస్సీతో ఉద్యోగాలు ఇచ్చారని, దానిపైనా అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, మహిళా నేతలు విజేతా రెడ్డి, పొత్తూరు శైలజ, డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్‌దారులతో మంత్రి ఆనం మమేకం

మర్రిపాడు (చైతన్యరథం): సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తోందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. మర్రిపాడు మండలంలో శనివారం సామాజిక పింఛన్ల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు, విద్యార్థులతో సహపంక్తి భోజనం, రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమ విజయోత్సవ సభ తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి ఆనం శనివారం ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే పింఛన్ అందుతుండటంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి మర్రిపాడులో మొత్తం రూ. 3.95 కోట్ల (రూ. 395.30 లక్షలు) విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. :ఎస్సీ కాలనీలో రూ. 61.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 64 సోలార్ ప్యానెల్ యూనిట్లను ప్రారంభించారు. రూ. 55 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభించారు. రూ. 25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రజలకు అంకితం చేశారు. రూ. 2.54 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల భవనం, ఆధునిక ల్యాబ్‌లను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని మంత్రి తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## 47వ డివిజన్‌లో ధర్మవరం సుబ్బారావు, డాక్టర్ గణేష్ కుమార్

నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగర 47వ డివిజన్‌లో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, 47వ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలతో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పెట్టుబడులకు అనుసంధానించే అభివృద్ధి కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాగే మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నాయకత్వంలో నెల్లూరు నగరం మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగంగా అభివృద్ధి చెందుతోందని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపట్టిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం విద్యార్థుల చదువుకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తోందని, గ్రామీణ పట్టణ ప్రాంతాల విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్, సిద్దకళాచారి, గౌరీశంకర్, వీరమల్ల చంద్ర, చిలకపాటి మధు, వన్నె చైతన్య, పసుపులేటి పెంచలయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.



# భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ ఘనత కూటమి ప్రభుత్వానిదే

## చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నేతల వెల్లడి




చిత్తూరు (చైతన్యరథం): భోగాపురం ఎయిర్పోర్ట్ కట్టింది నేనే అని జగన్ మోహన్ రెడ్డి డబ్బా కొట్టుకోవడం చూస్తా ఉంటే నవ్వు వస్తోంది అని చిత్తూరు జిల్లా నాయకులు ఎద్దేవా చేశారు. ఐదేళ్లు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు పులివెందులలో తన సొంత నియోజకవర్గమైన పులివెందులకు బస్టాండ్ కూడా కట్టలేని వ్యక్తి, భోగాపురంలో విమానాశ్రయం కట్టానని తన సోషల్ మీడియా ఖాతాలో వైసీ నాయకులు ప్రచారం చేసుకుంటా ఉండటం సిగ్గుచేటు అనీ చిత్తూర్ టిడిపి నాయకులు విమర్శించారు. ప్రపంచం ఉత్తరాంధ్ర వైపు చూసే విధంగా నాలుగు,4727 కోట్ల రూపాయలతో భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వాన్ని అని అన్నారు. 2703 ఎకరాలలో గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్ట్ కట్టి దాదాపు వేలాది కోట్ల రూపాయలు పెట్టుబడులు రావడానికి మార్గం సుగం చేశారని అన్నారు. ఎయిర్పోర్ట్ రావడం వలన 60 వేల ఉద్యోగాలు వస్తుందని కొనియాడారు. ఈ ఎయిర్పోర్ట్ కి స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు స్వతంత్ర సమరయోధులు అందరిని కూడా స్మరించుకున్నట్లు అవుతుందని అన్నారు. ఎయిర్పోర్ట్ కి అల్లూరు సీతారామరాజు పేరు పెట్టడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచ దేశాల్లో ఉన్నటువంటి నాయకులు అందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మించేటప్పుడు రైతులు చేత కేసులు వేయించి ,రైతుల రెచ్చగొట్టి భూములు ఇవ్వకుండా రైతులని రెచ్చగొట్టి ఈ ప్రాంతానికి ఎర్ర బస్సు కూడా రాదు... అని ఎద్దేవ చేసిన జగన్ ఈరోజు ఏర్పోర్ట్ నేనే కట్టాను అనేసి డబ్బా కొట్టుకోవడం చూస్తుంటే జగన్మోహన్ రెడ్డి పైత్యం ఏ స్థాయికి వెళ్లిందో అర్థమవుతుంది. ఐదేళ్ల పదవీకాలంలో ఈరోజు ఒక రూపాయి ఖర్చుపెట్టిన వ్యక్తి ఏ రోజు పరిశ్రమల పైన పెట్టుబడి పెట్టనీ వ్యక్తి ఎయిర్పోర్టు కట్టానని చెప్పడం సిగ్గుచేటని టీడీపీ నాయకులు ఎద్దేవ చేశారు. 2015లో భోగాపురం ఎయిర్పోర్ట్ కి రూపకల్పన చేసి శంకుస్థాపన చేసింది చంద్రబాబునాయుడు అన్న విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలని అన్నారు. 31 నెలల్లో ఏర్పోర్ట్ నిర్మించి జాతికి అంకితం చేసిన చరిత్ర ఘనత తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. ఈ యొక్క ప్రెస్మీట్లో టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టీడీపీ నాయకులు యువరాజు నాయుడు పాల్గొన్నారు.

# అమెరికాలో ఉట్టిపడిన తెలుగుదనం

## కాలిఫోర్నియాలో 'సిలికానాంధ్ర' రజతోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం

**కాలిఫోర్నియా:** తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే ధ్యేయంగా 2001లో ప్రారంభమైన 'సిలికానాంధ్ర' 25 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కాలిఫోర్నియాలోని ఓక్లాండ్ ఎరీనాలో రజతోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పాశ్చాత్య దేశాల్లో సంప్రదాయంగా జరిగే బఫే పద్ధతులకు భిన్నంగా సిలికానాంధ్ర తన ప్రత్యేకతను చాటుకుంది. వేడుకలకు విచ్చేసిన వేలాది మంది అతిథులకు, పండితులకు, దాతలకు అరటాకుల్లో షడ్రుచులతో కూడిన వేడివేడి విందు భోజనాన్ని కొసరికొసరి వడ్డించారు. అతిథులకు, గురువులకు కప్పి సత్కరించిన శాలువాలను కూడా ప్రత్యేకమైన డిజైన్, రంగుల్లో రూపొందించి విభిన్న శైలిని చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి విచ్చేసిన ప్రముఖ జానపద కళాకారుడు మిద్దె రాములు మనవడు పరశురాం తన బృందంతో కలిసి ప్రదర్శించిన పురాతన 'ఒగ్గు కథ' ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. అమెరికాలోని వివిధ నగరాల్లో నివసిస్తూ గత 25 ఏళ్లుగా శాస్త్రీయ నృత్యం, సంగీతం నేర్పుతున్న గురువులను వేదికపై ఘనంగా సన్మానించారు. సిలికానాంధ్ర వ్యవస్థాపక వైస్ చైర్మన్ దిలీప్ కొండిపర్తి మాట్లాడుతూ... 120 మంది కళాకారులతో 'దక్షయజ్ఞం' నాటికను క్రీడా రంగం మాదిరిగా నలువైపులా ప్రేక్షకులు కూర్చునేలా 'ఎరీనా' పద్ధతిలో ప్రదర్శించబోతున్నామని వెల్లడించారు. సిలికానాంధ్ర సంస్థ మూలస్తంభాలైన దాతలను, వారి కుటుంబ సభ్యులను వ్యవస్థాపకులు డాక్టర్ ఆనంద్ కూచిభొట్ల ప్రత్యేకంగా గుర్తుచేసుకుంటూ సత్కరించారు. అధ్యక్షురాలు సత్యప్రియ తణుగుల ఆధ్వర్యంలో గురువులను స్వర్ణ కంకణాలతో సన్మానించారు.






ఈ వేడుకలకు అతిథులుగా బీజేపీ సీనియర్ నేత కె.మురళీధరరావు, అధికార ప్రతినిధి వామరాజు సత్యమూర్తి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ప్రముఖ కవి, రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు హాజరయ్యారు.

ఈ వేడుకల కోసం ఆంధ్రా గోలీ సోడాలను స్థానికంగా ఉన్న భీమవరం రుచులు రెస్టారెంట్ నిర్వాహకులు ప్రత్యేకంగా తెప్పించి విక్రయించారు. అమెరికాలో స్థిరపడిన 1960-90 తరం ఆంధ్రా ప్రజలు ఈ గోలీ సోడాలను ఎంతగానో ఆస్వాదించారు. గోలీ సోడాతో తమకు చిన్ననాటి నుంచి ఉన్న అనుబంధాన్ని, జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. గోలీసోడా అంటే ఏంటో తెలియని జెన్ జీ, జెన్ ఆల్ఫా కిడ్స్ మాత్రం వీటిని చూసి ఆశ్చర్యపోతున్నారు. తొలిసారి ఆ గోలీ సోడాల రుచి చూసేందుకు వారంతా ఎంతో ఉత్సాహం కనబరిచారు.



# ఆహ్లాదంగా... ఆత్మీయంగా...




## మరపురాని జ్ఞాపకాలతో చికాగో ఆంధ్ర సంఘం 'పిక్నిక్' విజయవంతం

**చికాగో:** చికాగో ఆంధ్ర సంఘం (సీఏఏ) ఆధ్వర్యంలో పిక్నిక్-2026 అహ్లాదకర వాతావరణంలో అద్భుతంగా జరిగింది. మిత్రుల ఆత్మీయ కలయికతో మరపురాని జ్ఞాపకాన్ని మిగిల్చింది. ఈ వేడుకలో 'టాలీవుడ్ లాంజ్' అందించిన వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రత్యక్షంగా తయారుచేసిన లైవ్ గ్రిల్స్, వేడివేడి బజ్జీల నుంచి అరటి ఆకుల్లో వడ్డించిన సంప్రదాయ వన భోజనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాయంత్రం అందించిన వేడి ఇరానీ ఛాయ్, పకోడీ, చల్లని ఐస్‌క్రీమ్‌తో కూడిన క్యారెట్ హల్వా ఆహూతులకు అపూర్వ రుచి, అనుభూతి పంచాయి. ఈ వేడుక విజయవంతం కావడానికి నిరంతరం సహకరించిన సీఏఏ బోర్డు పెద్దలకు, ఎగ్జిక్యూటివ్ టీమ్‌కు, సభ్యులకు, స్పాన్సర్లకు, శ్రేయోభిలాషులకు అధ్యక్షురాలు తమిస్రా కొంచాడ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. యువ బీవోడీలు, యువ వాలంటీర్లు శ్రీయ కొంచాడ, అర్జున్ రెడ్డి ఒగ్గు, సమన్వి తాడేపల్లి, నిధి గాలి, ప్రవస్తి మండలతో పాటు పెద్దలైన ప్రియ మాటుకుమల్లి, ప్రశాంతి తాడేపల్లి తదితరులు వచ్చినవారిని స్వాగతించారు. ఫుడ్‌కు సంబంధించి సురేష్ ఇనాపుడి, డిజిటల్ లీడ్ మురళి రెడ్డివారి టాలీవుడ్ లాంజ్‌తో కలిసి మెనూను సమర్థవంతంగా సమన్వయం చేశారు. సీనియర్లు సుగుణ, ఇతర పెద్దలు, అనేక మంది వాలంటీర్లు పదార్థాలను ఆప్యాయంగా వడ్డించారు. నారాయణ మేడెంపూడి, శ్రీని పడాల తమ వంతు సహకారం అందించారు. ధర్మేంద్ర గాలి నేతృత్వంలో ఏర్పాట్లు చేశారు. సౌండ్, టెంట్, వేదిక ఏర్పాట్లను నరసింహారెడ్డి ఒగ్గు చక్కగా చేశారు. సుభాష్ చాపలమడుగు, శైలజ సప్ప, స్మిత నందూరి నేతృత్వంలో స్పూన్ అండ్ లెమన్ రేస్, హులా హూప్స్ వంటి కుటుంబ ఆటలతో పాటు వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. సురేష్ మహాలి ఆధ్వర్యంలో వచ్చినవారి అవసరాలను ఎప్పటికప్పుడు తీర్చారు. ప్రభాకర్ మల్లెంపల్లి ఆర్థిక వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించారు.

సరికా రెడ్డిశెట్టి రూపొందించిన ప్రత్యేక రీల్ ద్వారా పిల్లలు తమ తండ్రులకు పాటల రూపంలో ప్రేమను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఫాదర్స్ డే వేడుకలు జరుపుకున్నారు.

సిమోనా రాచపల్లి ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. కుటుంబాలన్నింటికీ పవిత్రమైన 'ద్రోణపుష్పి' మొక్కలను సునీత రాచపల్లి, ఉమా కొత్తమాసు పంపిణీ చేశారు. శైలేష్ మద్ది, హరిణి మేడ నిర్వహించిన 'బింగో' గేమ్‌లో పెద్దలు, పిల్లలు సరదాగా పాల్గొన్నారు. సునీత.ఆర్, నరసింహ ఒగ్గు పర్యవేక్షణలో యువ వాలంటీర్లు జై అనికేత్, జై అభి, సంసిత, ఆరాధ్య, కుషిర, మన్విత్, తేజ్, ధీరజ్, గీతిక, సమన్వి, అభిరామ్, లోహిత పిక్నిక్ ప్రాంతాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి సామాజిక బాధ్యత చాటుకున్నారు.

శ్రీకో బ్యాటరీస్ (కొండలరావు), శ్రీని ఓరుగంటి, టాలీవుడ్ లాంజ్ (శ్రీహరి), ఆదిబాబు, చైతన్య, తనిష్క్ (క్రిషా దలాల్), ఇండియాకో (చింతన్ పటేల్), క్రాసన్ కన్సల్టింగ్, చార్లెస్ రూటెన్‌బర్గ్ రియల్టీ, PMSI, ఇ-అలయన్స్, ING రూఫింగ్ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం సలహాలు అందించిన రమ్య మైనేని, రామారావు కొత్తమాసు, సాహితీ కొత్త, స్వర్ణ నాగిరెడ్డి, కిరణ్ వంకాయలపాటి, శృతి కూచంపూడి, దివిజ చల్లా, జిష్ణు వీరపనేని, రామకృష్ణ, శ్రీకృష్ణలతో పాటు చైర్మన్ రాఘవ్, ట్రస్టీలు శ్రీనివాస్ పెదమల్లు, మల్లేశ్వరి, ఉమా కటికి, పద్మారావు అప్పలనేని, దినకర్ కరుమూరి, పవిత్రలకు సీఏఏ కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.







# స్వాతంత్ర్యం అంటే అపరిమిత స్వేచ్ఛకాదు

## జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్



నీట్ పేపర్ లీక్‌పై జెన్ జీ నిరసనల నేపథ్యంలో జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం అంటే ఇష్టారీతిన వ్యవహరించగలిగే అపరిమిత స్వేచ్ఛ కాదని అన్నారు. పూణెలో హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా లోకమాన్య తిలక్ జాతీయ అవార్డు స్వీకరించిన అనంతరం డోభాల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర పోరాటం నాటి త్యాగాలు, విలువలకు యువత ప్రతిబింబంగా నిలవాలని అన్నారు. వ్యక్తులకు స్వేచ్ఛతో పాటు సమాజం, దేశం విషయంలో బాధ్యతలు కూడా ఉంటాయన్న విషయాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. 'భారత్ గతంలో కూడా ఇలాగే ఉండేదని కొందరు యువత అనుకుంటూ ఉండవచ్చు. లేదా స్వాతంత్ర్యం అంటే ఇష్టారీతిన వ్యవహరించగలిగే అపరిమిత స్వేచ్ఛ అని పొరపాటుపడుతూ ఉండొచ్చు. కానీ స్వాతంత్రం అంటే అది కాదు' అని అన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛతో పాటు దేశం పట్ల బాధ్యత కూడా కలిగి ఉండాలని సూచించారు. స్వాతంత్ర సమర యోధుడు బాల గంగాధర్ తిలక్ జీవితం నుంచి యువత స్ఫూర్తి పొందాలని సూచించారు. 'ఆయన చెప్పిన విషయాల గురించి యువత లోతుగా ఆలోచించాలి. భారత భవిష్యత్తు, జాతి నిర్మాణం గురించి ఆయనకున్న ఆలోచనల గురించి తెలుసుకోవాలి' అని అన్నారు.

### హోం మంత్రి ప్రశంసలు..

అవార్డు ప్రదానం సందర్భంగా హోం మంత్రి అమిత్ షా అజిత్ దోవల్‌పై ప్రశంసలు కురిపించారు. భారత విదేశాంగ విధానం, జాతీయ భద్రతా విధానాలను ఆయన బలోపేతం చేశారని అన్నారు. జాతీయ భద్రతకు సంబంధించి ప్రధాని తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక డోభాల్ పాత్ర, సూచనలు ఉంటాయని అన్నారు. చరిత్రలో అజిత్ దోవల్‌కంటూ ఒక బంగారు పేజీ ఉంటుందని వ్యాఖ్యానించారు.



# లోపభూయిష్టంగా కొలీజియం నిర్ణయాలు

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ఆందోళన

న్యాయమూర్తులను నియమించే 'కొలీజియం' వ్యవస్థ నిర్ణయాల్లో పారదర్శకత లోపిస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ఆందోళన వ్యక్తం చేశారు. కొలీజియం తీసుకునే నిర్ణయాల వెనుక గల కారణాలను బహిరంగపరచకపోవడం వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని అన్నారు. అర్హత లేని వ్యక్తులు న్యాయవ్యవస్థలోకి ప్రవేశించడానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. శనివారం ఢిల్లీలో విధి థింక్ ట్యాంక్ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో జస్టిస్ ఉజ్జల్ భుయాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్లేటో నుంచి బెంతమ్ వరకు అందరూ చెప్పినట్లు.. కోర్టులలో ఏం జరుగుతోంది? తమ న్యాయమూర్తులు ఎవరు? వారు ఎలాంటి తీర్పులు ఇస్తున్నారు? అని తెలుసుకునే పూర్తి హక్కు దేశ పౌరులకు ఉంది. ఈ సమాచారమంతా ప్రజలకు అందుబాటులో ఉండాలి. 2023లో సౌరభ్ కిర్పాల్‌ను ఢిల్లీ హైకోర్టు జడ్జిగా సిఫార్సు చేసినప్పుడు కొలీజియం చాలా స్పష్టమైన కారణాలను వెల్లడించింది'..'అయితే0, సౌరభ్ కిర్పాల్‌ను కొలీజియం సిఫార్సు చేసి మూడేళ్లు గడిచినా ఆయన నియామకం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. కారణాలను వెల్లడించకపోవడం వల్ల సమర్థులైన, నిజాయితీ గల న్యాయమూర్తులకు అన్యాయం జరుగుతుంది. ఎలాంటి అర్హత లేని వ్యక్తులు వ్యవస్థలోకి రావడం వల్ల, వారు భవిష్యత్తులో రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా ఒక వర్గం ప్రజలను కించపరిచే వ్యాఖ్యలు చేసే ప్రమాదం ఉంది' అని జస్టిస్ భుయాన్ హెచ్చరించారు.

# మైలేజీ తగ్గినా ఇథనాలే మేలు : కేంద్రం

ఇథనాల్ బ్లెండింగ్ విధానాన్ని కేంద్రం మరోసారి సమర్థించుకుంది. ముడి చమురు బ్యారెల్ ధర 135 డాలర్లకు చేరిన రోజుల్లో ఇథనాల్ బ్లెండింగ్ లేకపోయి ఉంటే న్యూఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.125కు చేరేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇథనాల్ బ్లెండింగ్ కారణంగా అప్పట్లో ప్రజలు లీటరుకు రూ.94.77 మాత్రమే చెల్లించారని తెలిపింది. లీటర్ పెట్రోల్‌లో 20 శాతం వరకూ ఇథనాల్ కలపడంతో పెరిగిన ముడి చమురు ధరల భారం నుంచి ప్రజలకు రక్షణ లభించిందని పేర్కొంది. ధరలు పతాకస్థాయిలో ఉన్నప్పుడు లీటరుకు రూ.30 వరకూ ప్రజలకు ఆదా అయ్యిందని తెలిపింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మొదలైన తరువాత దాదాపు 75 రోజుల పాటు ఇంధన ధరలు స్థిరంగానే ఉన్నాయని కేంద్రం పేర్కొంది. మే నెలలో లీటరుకు రూ.7.5 చొప్పున పెంచాల్సి వచ్చిందని పేర్కొంది. ప్రస్తుతం ఈ20 పెట్రోల్ (91-ఆక్టేన్) ధర ఢిల్లీలో రూ.102.12గా ఉందని, 100-ఆక్టేన్ పెట్రోల్ ధర రూ.169గా ఉందని పేర్కొంది. పేదల కోసం ఉద్దేశించిన ధాన్యాన్ని ఇథనాల్ ఉత్పత్తికి మళ్లిస్తున్నారన్న ఆరోణలను కూడా కేంద్రం తోసిపుచ్చింది. ఇథనాల్ బ్లెండింగ్ విధానాన్ని శాస్త్రీయమైన పద్ధతిలో దశలవారీగా ప్రవేశపెట్టామని కూడా పెట్రోలియం శాఖ చెప్పింది. ఉత్పత్తి సామర్థ్యం, మౌలిక వసతులకు అనుగుణంగా ఈ విధానాన్ని అంచలంచెలుగా ప్రవేశపెట్టామని పేర్కొంది. ఈ10 ఇంధనానికి అనువుగా రూపొందించిన బీఎస్-3, బీఎస్-4, బీఎస్-6 వాహనాల్లో ఈ20 పెట్రోల్ వాడినప్పుడు మైలేజీ వాహన కేటగిరీని బట్టి 2-6 శాతం మేర తగ్గొచ్చని తెలిపింది. అయితే, ఈ వాహనాల మైలేజీ 3-5 శాతం మేర తగ్గే అవకాశం ఉందని పెట్రోలియం శాఖ గతంలో రాజ్యసభలో వెల్లడించింది.

# రూ. 2 లక్షల కోట్లు దాటిన జీఎస్టీ కలెక్షన్లు

దేశంలో జూలై నెలకు సంబంధించిన వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లను కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ నెలలో మొత్తం రూ.2.11 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. గత ఏడాది జూలైతో పోలిస్తే ఇది 15.4 శాతం అధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నెలవారీ జీఎస్టీ వసూళ్లు రూ.2 లక్షల కోట్ల మార్క్‌ను దాటడం రెండోసారి. అంతకుముందు ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో రూ.2.43 లక్షల కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. దేశీయ వ్యాపార లావాదేవీల నుంచి వచ్చిన పన్ను ఆదాయం 10.1 శాతం పెరిగి రూ.1.44 లక్షల కోట్లకు చేరుకుంది. అదే సమయంలో దిగుమతులపై లభించిన స్థూల పన్ను ఆదాయం 29 శాతం వృద్ధితో రూ.66,511 కోట్లకు పెరిగింది. జూలై నెలలో కేంద్ర జీఎస్టీ రూ.39,835 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ రూ.47,881 కోట్లు, సమీకృత జీఎస్టీ రూ.1.23 లక్షల కోట్లు నమోదయ్యాయి.ఇక, జులై నెలలో మొత్తం రూ.29,968 కోట్ల రీఫండ్లు జారీ చేయగా, వాటిని మినహాయించిన తర్వాత నికర జీఎస్టీ వసూళ్లు రూ.1.81 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.రాష్ట్రాల వారీగా చూస్తే తెలంగాణలో రూ.5,819 కోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. ఇది గతేడాది జులైతో పోలిస్తే 19 శాతం పెరుగుదల. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో జూలై నెలలో రూ.3,366 కోట్ల జీఎస్టీ వసూలైంది.



# ఉగ్ర కుట్ర భగ్నం

పశ్చిమ బెంగాల్ పోలీసు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఉగ్ర కుట్రను భగ్నం చేసింది. ఇటీవలే అరెస్టయిన జైషే మహమ్మద్ (జీవవీ) అనుమానిత ఉగ్రవాది మహమ్మద్ హమీమ్ మోండల్ స్నేహితురాలు అర్పిత సర్కార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి జార్ఖండ్‌లోని సాహెబ్‌గంజ్‌లో ఎస్టీఎఫ్ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను పశ్చిమ బెంగాల్‌లోని బర్ధమాన్‌కు తరలించారు. అనుమానిత ఉగ్రవాది హమీమ్ మోండల్‌ను గురువారం బర్ధమాన్ పట్టణంలోని ఒక పెద్ద ఇంట్లో ఎస్టీఎఫ్ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ మద్దతుతో పనిచేస్తున్న ఒక పెద్ద ఉగ్ర నెట్‌వర్క్‌లో హమీమ్ కీలక పాత్ర పోషిస్తున్నాడని అధికారులు వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లోని బీజేపీ నాయకులతో పాటు పలువురు ముఖ్యమైన వీఐపీల సమాచారాన్ని సేకరించడం వారి టార్గెట్. దీని కోసం కొత్త వారిని రిక్రూట్‌మెంట్‌లో చేర్చుకోవడం, రాష్ట్రంలో ఉగ్ర కార్యకలాపాలకు ప్రణాళికలు రచించేందుకు సిద్ధమయ్యారు. దర్యాప్తులో భాగంగా హమీమ్, అర్పితల మధ్య క్రమం తరచూ జరిగిన వాట్సాప్ సంభాషణల వివరాలను అధికారులు సేకరించారు. పశ్చిమ బెంగాల్‌లోని కీలకమైన రాజకీయ నాయకులతో సంబంధాలు ఏర్పరచుకోవడానికి, వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడానికి హమీమ్ ఈమెను ఒక సాధనంగా వాడుకున్నట్లు ఎస్టీఎఫ్ గుర్తించింది. అరెస్టు అనంతరం ఇద్దరినీ విచారిస్తున్న పోలీసులు, ఈ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న మరికొందరి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

పశ్చిమ బెంగాల్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ అరెస్ట్ చేసిన మొహమ్మద్ హమీమ్ మోండల్ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. జైష్ఎమొహమ్మద్ ఉగ్రవాద సంస్థతో పాటు పాకిస్తాన్‌కు చెందిన ఇంటెలిజెన్స్ సంస్థ ఐఎస్ఐతో మోండల్‌కు సంబంధాలు ఉన్నట్లు బయటపడింది. ఐజీ (స్పెషల్ టాస్క్ ఫోర్స్) గౌరవ్ శర్మ శనివారం కోల్‌కతాలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. గౌరవ్ శర్మ తెలిపిన వివరాల మేరకు.. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన విద్యార్థుల నిరసన కార్యక్రమాల్లో దాడులు చేయడానికి మొహమ్మద్ హమీమ్ మోండల్ ప్లాన్ చేశాడు. దాడుల కోసం పోలీసు యూనిఫాం సంపాదించేందుకు ప్రయత్నించాడు. పలువురు పోలీసులు, రాజకీయ నాయకులను అతడు లక్ష్యంగా చేసుకున్నాడు. షాజాద్ భట్టి గ్యాంగ్‌కు చెందిన 'రాణా', 'ఉజైర్', 'ఆబిద్ జట్ 333', 'హమద్' హ్యాండ్లర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపాడు.వీరంతా మొదట ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమై.. ఆ తర్వాత వాట్సాప్, టెలిగ్రామ్ వంటి ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా సందేశాలు పంపుకున్నారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన రాజకీయ నాయకులను 'హనీ-ట్రాప్' ద్వారా బ్లాక్ మెయిల్ చేసి, వారి నుంచి పెద్ద ఎత్తున డబ్బు వసూలు చేయడానికి మొహమ్మద్ హమీమ్ మోండల్ ప్లాన్ చేశాడు. ఓ ప్రముఖ నాయకుడి కుమారుడిని అపహరించడానికి కూడా ప్లాన్ చేశాడు.

# వలసదారులు 24 గంటల్లోనే వెనక్కి



మొరాకో–స్పెయిన్ సరిహద్దు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. స్పెయిన్ అధీనంలోని సెయూటా ద్వీపం సరిహద్దులకు మొరాకో నుంచి వేలాదిగా చొచ్చుకొచ్చిన వలసదారులు ఇప్పుడు వెనక్కి మళ్లుతున్నారు. ప్రాణాలకు తెగించి వచ్చినవారు స్పెయిన్‌లో పరిస్థితులు చూసి తమ నిర్ణయాన్ని మార్చుకుని వెనుతిరుగుతున్నారు.

ఆఫ్రికా దేశాలతో ఐరోపా సమాఖ్యకు ఉన్న రెండు భూ సరిహద్దుల్లో సెయూటా ఒకటి. అందుకే ఆఫ్రికా నుంచి ఐరోపా దేశాలకు వలస వెళ్లేందుకు ఈ నగరాన్ని ప్రవేశ మార్గంగా భావిస్తారు. ఈ క్రమంలోనే సముద్రాన్ని ఈదుకుంటూ, సరిహద్దులు దాటుకుంటూ 60వేల మంది పైగా మొరాకో నుంచి సెయూటాకు దూసుకొచ్చారు. అలాంటి వారు ఇప్పుడు స్వచ్ఛందంగా వెనక్కి వెళ్లిపోతున్నారు. రెండురోజులపాటు భారీ సంఖ్యలో వచ్చిన వీరిని సెయూటా సరిహద్దు వద్ద స్పెయిన్ భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. బాష్పవాయువు, జల ఫిరంగులు ప్రయోగించారు. హెచ్చరికగా కొన్ని షాట్స్ ఫైర్ చేశారు. ఇరు దేశాల సరిహద్దుల్లో భారీగా భద్రతాబలగాలను మోహరించారు. మొరాకోలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కొండలమీద తిష్టవేసిన వలసదారులు ఈ దృశ్యాలను చూసి.. సెయూటాకు వెళ్లడం అంత సులభం కాదని గ్రహించి వెనక్కి వెళ్లడం ప్రారంభించారు. ఇక స్పెయిన్ నగరం సెయూటాలోకి వెళ్లిన వారికి తినడానికి ఆహారం, ఉండేందుకు ఆశ్రయం, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కూడా లభించలేదు. చాలామంది రోడ్లపైనే రాత్రి గడపాల్సి వచ్చింది. కొందరు తమను భద్రతా సిబ్బంది కొట్టారని కూడా ఆరోపించారు. ఐరోపాలో మెరుగైన జీవితం దొరుకుతుందన్న ఆశ నిజం కాదని తేలడంతో చాలా మంది తిరిగి మొరాకోకు వెళ్లిపోయారు. దాంతో వరదలా వచ్చిన గంటల వ్యవధిలోనే 45వేల మంది వెనక్కి వెళ్లిపోయారు.

రెండురోజుల క్రితం మొరాకో రాజు వేల మంది ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించారు. చిన్న చిన్న నేరాల్లో జైలుశిక్ష అనుభవిస్తున్న వారిని మానవతా దృక్పథంతో విడిచిపెట్టారు. ఇలా విడుదలైన వారే సరిహద్దులు దాటి స్పెయిన్‌లోకి చొరబడినట్లు ఆరోపణలొచ్చాయి. సముద్రాన్ని ఈదుకుంటూ దేశంలోకి ప్రవేశించిన వారిని సరైన ప్రక్రియ లేకుండా తక్షణమే వెనక్కి పంపించొద్దని అధికారులను జులై నెల ఆరంభంలో స్పెయిన్ కోర్టు ఆదేశించింది. ఈ రెండు కారణాలతో వలస సంక్షోభం ఏర్పడింది. సముద్రంలో మునిగిపోవడం, రద్దీలో తొక్కిసలాటకు గురికావడం వంటి కారణాలతో ఇప్పటివరకు 67 మంది ప్రాణాలు కోల్పోయారు. కాగా, ఈ వలసపై స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వలసలను ప్రోత్సహిస్తున్న మానవ అక్రమ రవాణా ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### ట్రంప్ హెచ్చరికలు..

ఈ వలస సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ.. "ఇదంతా భయానకంగా ఉంది. ఈ చిత్రాన్ని గుర్తుపెట్టుకోండి" అని వ్యాఖ్యానించారు. డెమొక్రాట్లు అధికారంలోకి వస్తే, అమెరికా కూడా ఇలాంటి పరిస్థితులనే ఎదుర్కోంటుందని తన దేశ ప్రజలను హెచ్చరించారు.

# భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపాను

**- ట్రంప్ నోట పాతపాట**



భారత్ పాక్ యుద్ధాన్ని తానే ఆపానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పాతపాటే పాడారు. సుంకాలతో బెదిరించి యుద్ధాన్ని ఆపేలా చేశానని చెప్పారు. తాజా పత్రికా సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తొలుత రష్యా ఉక్రెయిన్ యుద్ధం గురించి ట్రంప్ ప్రస్తావించారు. యుద్ధం ముగించేలా డీల్ కోసం రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికే తాను అనేక యుద్ధాలను ఆపానని చెప్పారు. అనంతరం భారత్–పాక్ యుద్ధం గురించి ప్రస్తావించారు. భారత్–పాక్ యుద్ధానికి మేమే ఫుల్ స్టాప్ పెట్టాము. ఆ సమయంలో 11 యుద్ధ విమానాలు కూలిపోయాయి. యుద్ధం భీకరంగా ఉంది. వెంటనే నేను సుంకాల అంశాన్ని తెరపైకి తెచ్చా.. మీరు యుద్ధం చేస్తే 250 శాతం సుంకం విధిస్తానని అన్నాను. దీంతో ఆ రెండు దేశాలు తొలుత ఆగ్రహం వ్యక్తం చేశాయి. మరుసటి రోజు మళ్లీ నాకు ఫోన్ చేసి యుద్ధం ఆపేస్తున్నట్లు చెప్పారని ట్రంప్ చెప్పుకొచ్చారు. యుద్ధం అడ్డుకుని 50 మిలియన్ల మంది ప్రాణాలు కాపాడారని పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ తనను ప్రశంసించారని ట్రంప్ చెప్పారు. ట్రంప్ గతంలో కూడా ఇలాంటి ప్రకటనలే చేశారు. అనేక సందర్భాల్లో భారత్ ఈ వాదనలను తోసిపుచ్చింది. పాక్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ద్వైపాక్షిక అంశమని తేల్చి చెప్పింది. మరో దేశం జోక్యం లేనేలేదని స్పష్టం చేసింది. పలు ఫైటర్ జెట్స్ కూలిపోయాయన్న ట్రంప్ ప్రకటనను కూడా భారత్ గతంలోనే తోసిపుచ్చింది.

## చంద్రుడిని ఢీ కొట్టనున్న ఫాల్కన్-9 రాకెట్



అమెరికాకు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ ప్రయోగించిన ఫాల్కన్–9 రాకెట్ మరో నాలుగు రోజుల్లో చంద్రుడిని ఢీ కొట్టనుంది. 2025 జనవరిలో రెండు ల్యాండర్లను అంతరిక్షంలోకి ఈ రాకెట్ తీసుకెళ్లింది. అనంతరం ఈ రాకెట్ ఇంధనం పూర్తిగా ఖాళీ కావడంతో అంతరిక్షంలోనే తేలియాడుతూ ఉండిపోయింది. ప్రస్తుతం చంద్రుడి గురుత్వాకర్షణ ప్రభావంతో అది అటు వైపు దూసుకెళ్తోంది. ఖగోళ శాస్త్రవేత్తల అంచనా ప్రకారం, ఈ రాకెట్ ఆగస్టు 5న గంటకు సుమారు 8,700 కిలోమీటర్ల వేగంతో చంద్రుడి ఉపరితలాన్ని ఢీకొట్టనుంది. ఆ రాకెట్ పొడవు 12 మీటర్లు. బరువు సుమారు 4,500 కిలోలు. చంద్రుడి పశ్చిమ అంచున ఉన్న ఐన్‌స్టీన్ బిలం సమీపంలో ఈ రాకెట్ ఢీకొట్టే అవకాశం ఉంది.

ఆ రాకెట్ ఢీ కొట్టడం వల్ల చంద్రుడిపై సుమారు 27 మీటర్ల వెడల్పు, 5 మీటర్ల లోతు గల కొత్త బిలం ఏర్పడవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఢీకొట్టిన సమయంలో చంద్రుడిపై భారీగా ధూళి, శకలాలు పైకి ఎగిరే అవకాశం ఉంది. ఈ ఘటనను భూమిపై ఉన్న శక్తివంతమైన టెలిస్కోపులతో పరిశీలించేందుకు శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు.

ఈ ఘటన వల్ల భూమికి ఎలాంటి ప్రమాదమూ లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇది పూర్తిగా చంద్రుడిపైనే జరిగే సంఘటన. ఇలా ఢీకొట్టడం వల్ల చంద్రుడి ఉపరితల నిర్మాణం గురించి కీలక సమాచారం లభించే అవకాశం ఉందంటున్నారు. ఈ నేపథ్యంలో నాసాతో పాటు ఇతర అంతరిక్ష సంస్థలు కూడా ఈ ఘటనను నిశితంగా గమనించనున్నాయి.

## గాజాలో శాంతి పవనాలు

ఇజ్రాయెల్–హమాస్ మధ్య మూడేళ్లుగా సాగిన యుద్ధంలో అల్లకల్లోలమైన గాజాలో శాంతి పవనాలు వీచే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆయుధాలు వీడేందుకు హమాస్ అంగీకరించిందని అధికారులు వెల్లడించారు. అయితే గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాలను ఉపసంహరించినప్పుడే తాము ఆయుధాలు అప్పగిస్తామని హమాస్ స్పష్టం చేసింది. దీనిపై ఇజ్రాయెల్ తన స్పందన తెలియజేయలేదు. మరోవైపు.. మిలిటెంట్ సంస్థ హమాస్ నిరాయుధీకరణ, గాజా ప్రాంతం నుంచి ఇజ్రాయెల్ బలగాల ఉపసంహరణపై ఒక అంగీకారం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఒప్పందం జాగ్రత్తగా నిర్ణయించిన అంచెల ప్రకారం అమలవుతుందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. హమాస్ తన ఆయుధాలను అప్పగించడంతోపాటు తన రహస్య సొరంగ మార్గాలను ధ్వంసం చేయాలని ట్రంప్ ప్రతిపాదించిన 20 పాయింట్ల కాల్పుల విరమణ ఒప్పందం పేర్కొంటోంది. ఇజ్రాయెలీ బలగాలు గాజా నుంచి ఉపసంహరించాలని, పాలస్తీనాలో ఒక కొత్త సాంకేతిక ప్రభుత్వం ఏర్పాటు కావాలని, అంతర్జాతీయ భద్రతా దళాల మోహరింపు జరగాలని, పాలస్తీనా పునర్నిర్మాణం జరగాలని ట్రంప్ 20 పాయింట్ల పథకం పేర్కొంటోంది.

# వీసా బాండ్ ఇక 20 వేల డాలర్లు




**- శాశ్వతంగా కొనసాగింపునకు అమెరికా నిర్ణయం**

గతంలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన వీసా బాండ్ విధానాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు అమెరికా విదేశాంగ శాఖ నిర్ణయించింది. గతంలో నిర్వహించిన పైలట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో అమెరికా విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ఏ విషయంలో పిడుగులాంటి వార్త చెప్తారో తెలియని పరిస్థితిలో తాజాగా ఆయన యంత్రాంగం 50 దేశాలకు వీసా బాండ్‌ను శాశ్వతం చేసింది. బీ–1 (వ్యాపారం), బీ–2 (పర్యాటకం) వీసాల జారీకి శాశ్వత వీసా బాండ్ ప్రోగ్రామ్‌ను తీసుకువచ్చింది. దీనికింద ఆ దేశాల పర్యాటకులు 20 వేల డాలర్ల బాండ్ సమర్పించాల్సి ఉంటుంది. యూఎస్ వీసా బాండ్ ప్రోగ్రామ్ తొలుత పైలట్ కార్యక్రమంగా ప్రారంభమైంది. ఇప్పుడు యూఎస్ ప్రభుత్వం దీనికి కొన్ని మార్పులు చేసి, విస్తృత స్థాయిలో అమల్లోకి తీసుకువస్తోంది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది. కొత్త నిబంధనలు ఆగస్టు 3, 2026 నుంచి అమల్లోకి రానున్నాయి.

50 నిర్దేశిత దేశాల నుంచి వ్యాపారం. పర్యాటకం వంటి తాత్కాలిక పనుల కోసం వచ్చే సందర్శకులు కొంత మొత్తాన్ని డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రోగ్రామ్ వల్ల వీసా గడువు ముగిసినా దేశంలోనే ఉండిపోయేవారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని అధికారులు గుర్తించారు. దీంతో దీనిని శాశ్వతంగా అమలు చేయాలని నిర్ణయించారు. ఫెడరల్ రిజిస్టర్ నోటీసు ప్రకారం.. పైలట్ ప్రోగ్రామ్ కింద అమలు చేసిన కార్యక్రమంలో దరఖాస్తుదారులు బాండ్ రూపంలో డిపాజిట్ చేసే మొత్తం 5000 డాలర్లు, 10 వేల డాలర్లు, గరిష్ఠ మొత్తం 15 వేల డాలర్లుగా ఉంది. తుది నిబంధనల్లో 5000 డాలర్ల ఆప్షను తొలగించారు. గరిష్ట మొత్తాన్ని 20వేల డాలర్లకు పెంచారు.

ఈ నిబంధనలు ఎవరికి?

వీసా ఓవర్ స్టే రేటు ఎక్కువగా ఉన్న 50 దేశాల పౌరులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఈ జాబితాలో ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా దేశాలు ఉన్నాయి. భారత్ పేరు లేకపోవడం ఊరటనిచ్చే విషయం.

ఈ బాండ్ పరిధిలోకి వచ్చే ప్రయాణికులు కేవలం కమర్షియల్ విమానాల్లోనే అమెరికాకు రాకపోకలు సాగించాలి. ఇక, వీసా తిరస్కరణకు గురైన సందర్భంలో, నిర్దేశిత గడువులోగా అమెరికాలో పనులు ముగించుకొని వెళ్లిన సమయంలో ఈ బాండ్ మొత్తం రీఫండ్ అవుతుంది. వీసా గడువు దాటినా అక్కడే ఉంటే.. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ఫ్రీజ్ చేస్తుంది.

అయితే, ఈ విధానాన్ని వలసదారుల హక్కుల కార్యకర్తలు, సంస్థలు మాత్రం విమర్శిస్తున్నాయి. బాండ్ భారంగా మారి అర్హులైన వారు అమెరికాకు దూరమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నాయి.

# జూడో క్రీడాకారుల అద్భుతం

**- కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు రెండు స్వర్ణాలు -**

కామన్వెల్త్ క్రీడల్లో భారత జూడో క్రీడాకారులు అద్భుతం చేశారు. ఇప్పటిదాకా ఈ ఆటలో పసిడి పతకం లేని భారత్‌కు శనివారం ఒకే రోజు రెండు స్వర్ణాలు అందించారు.

మహిళల 48 కేజీల విభాగంలో సంచలన ప్రదర్శన చేసిన త్రిపురకు చెందిన 23 ఏళ్ల అస్మిత డే విజేతగా నిలిచి దేశానికి జూడోలో తొలి స్వర్ణాన్ని అందించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో కెనడా క్రీడాకారిణి హైదీ కువాచ్‌ను అస్మిత డే ఓడించింది. ఆరంభంలో వెనుకబడ్డ అస్మిత.. తర్వాత పుంజుకుని 1-1తో స్కోరు సమం చేసింది. నిర్ణీత నాలుగు నిమిషాల వ్యవధిలో ఎవరూ ఆధిక్యం సాధించకపోవడంతో 'గోల్డెన్ స్కోర్' ద్వారా విజేతను నిర్ణయించాల్సి వచ్చింది. అందులో ముందు ఎవరు స్కోర్ చేస్తే వారే చాంపియన్. అక్కడ అస్మితనే దూకుడుగా ఆడి ప్రత్యర్థిపై పైచేయి సాధించి స్వర్ణం చేజిక్కించుకుంది..

మరోవైపు పురుషుల 60 కేజీల విభాగంలో 23 ఏళ్ల హర్ష్ సింగ్.. ఎంతో అనుభవజ్ఞుడు, ఫైనల్లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన జాషువా కట్జ్ (ఆస్ట్రేలియా)ను ఓడించి పసిడి దక్కించుకున్నాడు. ఆ పోరు చాలా వరకు హోరాహోరీగా సాగింది. ఇద్దరు క్రీడాకారులు సమాన స్థాయిలో




నిలవడంతో 'గోల్డెన్ స్కోర్' అనివార్యమయ్యేలా కనిపించింది. కానీ ఇంకో 41 సెకన్లలో పోటీ ముగుస్తుందనగా హర్ష్ సింగ్ ఆధిక్యం సంపాదించాడు. తర్వాత ప్రత్యర్థిని తెలివిగా కాచుకుని విజేతగా నిలిచాడు.

మరోవైపు హోరాహోరీగా సాగిన మహిళల 57 కేజీల విభాగంలో యామిని రజతం దక్కించుకుంది. ఆమె ఫైనల్లో అసెల్యా టోప్రక్ (ఇంగ్లాండ్) చేతిలో ఓడింది. పోటాపోటీగా సాగిన ఫైనల్ బౌట్ లో నిర్ణీత వ్యవధిలో ఎవరూ పాయింట్ సాధించలేకపోయారు. 'గోల్డెన్ స్కోర్' మొదలయ్యాక కూడా మూడో నిమిషం వరకు ఎవరూ ఆధిక్యంలోకి వెళ్లలేదు. అయితే యామిని చేసిన తప్పిదం వల్ల పెనాల్టీ రావడంతో స్వర్ణం టోప్రక్ సొంతమైంది. ప్రస్తుత గ్లాస్గో క్రీడల ముందు వరకు కామన్వెల్త్ గేమ్స్ జూడోలో భారత్ 5 రజతాలు, 6 కాంస్యాలు గెలిచింది.

**సీమకు కాంస్యం..**

అంతకు ముందు డిస్కస్ త్రో లో సీమ కలీ రామ్నా కాంస్యం సాధించింది. సీమ డిస్క్ ను 58.65 మీటర్లు విసిరి మూడోస్థానంలో నిలిచింది. మూడో ప్రయత్నంలో ఆ స్కోరు సాధించిన ఆమె.. దాన్ని మెరుగుపరిచే క్రమంలో తడబడింది. మరో త్రోయర్ నిధి రాణి (57.10 మీ) పోరాడినప్పటికీ నాలుగో స్థానంలోనే నిలిచింది. సమంత హాల్ (61.66 మీ, జమైకా) స్వర్ణం, జూలియా టంక్స్ (60.67 మీ, కెనడా) రజతం దక్కించుకున్నారు.

## బాక్సింగ్‌లో రెండు స్వర్ణ పతకాలు

ఇంగ్లాండ్‌లోని గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో బాక్సింగ్‌లో భారత్ రెండు స్వర్ణాలు సాధించింది. తొలుత మహిళల 54 కేజీల విభాగంలో ప్రీతి పవార్ గోల్డ్ మెడల్ దక్కించుకుంది.




ఫైనల్లో కెనడాకు చెందిన స్కార్లెట్ సవన్నా డెల్టాడోను ప్రీతి 5-0 తేడాతో చిత్తుగా ఓడించింది. ప్రత్యర్థిపై పంచ్‌లతో విరుచుకుపడటంతో ప్రీతి పవార్‌ను ఏకగీవ్రంగా విజేతగా ప్రకటించారు. కాసేపటికే భారత్‌కు మరో పసిడి పతకం దక్కింది. మహిళల 57 కేజీల విభాగంలో జైస్మిన్ లాంబోరియా స్వర్ణం సాధించింది. ఫైనల్లో మైఖేలా వాల్ష్ (నార్తర్న్ ఐర్లాండ్)పై జైస్మిన్ 5-0 తేడాతో గెలుపొందింది.

మరోవైపు.. పురుషుల బాక్సింగ్ 55 కేజీల విభాగంలో జాదుమణి రజతం దక్కించుకున్నాడు. ఫైనల్లో లో ఆస్ట్రేలియాకు చెందిన బాక్సర్ జై డిక్సన్ చేతిలో జాదుమణి ఓటమిపాలయ్యాడు. పురుషుల షాట్‌పుట్ ఎఫ్57లో సోమన్ రానా (13.40 మీ) స్వర్ణం, శుభమ్ జుయల్ (13.28) రజత పతకాలు సాధించారు. ఇక, పురుషుల ట్రిపుల్ జంప్ లో ప్రవీణ్ చిత్రావెల్ (16.58 మీటర్లు) రజతం సొంతం చేసుకోగా.. సెల్వ ప్రభు తిరుమరన్ (16.52 మీటర్లు) కాంస్య పతకం అందుకున్నాడు.

## షాట్‌పుట్‌లో సోమన్‌కు పసిడి పతకం

గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత పారా అథ్లెట్లు సత్తా చాటారు. పురుషుల షాట్‌పుట్ ఎఫ్-57 ఫైనల్లో సోమన్ రాణా పసిడి పతకం సాధించగా, శుభమ్ జుయాల్ రజత పతకం గెలిచాడు. రాణా 13.40 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానంలో నిలువగా.. శుభమ్ 13.28 మీటర్ల త్రోతో రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు.



శుభమ్ జుయాల్, సోమన్ రాణా పతకాలతో భారత్ ఖాతాలో పతకాల సంఖ్య 30కి (8 స్వర్ణాలు, 15 రజతాలు, 7 కాంస్యాలు) చేరింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో భారత్ ఆరో స్థానంలో కొనసాగుతోంది. శనివారం ఒక్క రోజే భారత్ ఖాతాలో 3 స్వర్ణాలు చేరాయి. మహిళల బాక్సింగ్ 54 కేజీల విభాగంలో ప్రీతి పవార్, మహిళల బాక్సింగ్ 57 కేజీల విభాగంలో జాస్మిన్ లంబోరియా, పారా పురుషుల షాట్‌పుట్ ఎఫ్-57 విభాగంలో సోమన్ రాణాలు పసిడి పతకం పట్టుకున్నారు.

ట్రిపుల్ జంప్ పురుషుల విభాగంలోనూ భారత అథ్లెట్లు మెరిశారు. ప్రవీణ్ చిత్రావేల్ (16.58 మీటర్ల ఎత్తు) ఎగిరి రజతం ఒడిసిపట్టగా, భారత్‌కే చెందిన మరో అథ్లెట్ సెల్వ ప్రభు (16.52 మీటర్ల ఎత్తు) ఎగిరి కాంస్య పతకం సాధించాడు. పురుషుల 55 కేజీల విభాగంలో భారత బాక్సర్ జదుమణి సింగ్ రజతం సాధించాడు.

## 'బజ్ బాల్' తీరు మారదు



ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు తమ టెస్టు జట్టుకు మళ్లీ అనుభవజ్ఞుడైన జో రూట్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసింది. బెన్ స్టోక్స్ ఆకస్మిక రిటైర్‌మెంట్ ప్రకటించడంతో 35 ఏళ్ల రూట్ మరోసారి రెడ్ బాల్ క్రికెట్‌లో జట్టు సారథ్య బాధ్యతలను స్వీకరించాడు. దీంతో పాటు ఇంగ్లండ్ టెస్టు కొత్త హెడ్ కోచ్‌గా న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కోచ్‌గా వైదొలిగిన ఫ్లెమింగ్, ఇప్పుడు ఇంగ్లండ్ టెస్ట్ కోచ్‌గా నూతన ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు.

గతంలో 2017 నుంచి 2022 వరకు రికార్డు స్థాయిలో 65 టెస్టుల్లో ఇంగ్లండ్‌కు నాయకత్వం వహించిన రూట్, ఆ తర్వాత పేలవ ప్రదర్శనల కారణంగా కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. అయితే, రాబోయే పాకిస్థాన్ సిరీస్ నుంచి అతడు తిరిగి పూర్తిస్థాయి కెప్టెన్‌గా సేవలందించనున్నాడు. మరోసారి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత రూట్ కీలక వ్యాఖ్యలు చేశారు.

గతంలో బ్రెండన్ మెకల్లమ్-బెన్ స్టోక్స్ ద్వయం ప్రవేశపెట్టిన దూకుడు ఆటతీరు (బజ్‌బాల్) పూర్తిగా ఆగిపోదని, దానిలోని కీలక అంశాలను ముందుకు తీసుకెళ్తామని రూట్ స్పష్టం చేశాడు. '2022 నుంచి మేం అద్భుతమైన ప్రదర్శన చేశాం. పాత శైలిలోకి వెళ్లకుండా, బాజ్‌బాల్ శైలిని అవసరమైన మార్పులతో కొనసాగిస్తూ ప్రపంచ అత్యుత్తమ జట్లకు గట్టి పోటీనిస్తాం' అని రూట్ వెల్లడించాడు.

మళ్లీ కెప్టెన్సీ స్వీకరించడానికి స్టీఫెన్ ఫ్లెమింగ్ ప్రధాన కారణమని రూట్ తెలిపాడు. 'ఫ్లెమింగ్‌కు ఆటపై ఉన్న అవగాహన, రాబోయే రోజుల్లో జట్టును నడిపించే ప్రణాళికలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆటగాడిగా, కోచ్‌గా ఆయన అనుభవం మాకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇద్దరం కలిసి జట్టును కొత్త శిఖరాలకు తీసుకెళ్తాం' అని రూట్ ధీమా వ్యక్తం చేశాడు.

# పతక విజేతలకు ప్రధాని మోదీ అభినందనలు




కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత్ అథ్లెటిక్స్ దూసుకెళ్తున్నారు. కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌కు పతకాలు అందించిన అథ్లెట్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.

జావెలిన్ త్రోలో రజతం గెలిచిన నీరజ్ చోప్రా, కాంస్య పతక విజేత యశ్వీర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గ్లాస్గో వేదికగా కామన్వెల్త్ గేమ్స్‌లో నీరజ్ చోప్రా అద్భుతం చేసి.. రజత పతకం అందుకున్నాడు. మెడల్ సాధించే క్రమంలో నిలకడ, సంయమనం, స్ఫూర్తిని ప్రదర్శించాడు. ఇదే ఆత్మవిశ్వాసంతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.

యశ్వీర్‌కు శుభాకాంక్షలు. అద్భుతంగా త్రో చేసి.. పతకం సాధించావు. ఆటపై నీకున్న ఆసక్తి, నిబద్ధతకు ఇదే నిదర్శనం. ఈ విజయంతో యువ అథ్లెట్లకు స్ఫూర్తిగా నిలిచావు' అని మోదీ పోస్ట్ చేశారు.

అలానే ఇతర విభాగాల్లో మెడల్స్ సాధించిన యామిని మౌర్య, తేజశ్విన్ శంకర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. 'జూడో 57 కేజీల విభాగంలో రజతం నెగ్గిన యామిని మౌర్య, డెకథ్లాన్ ఈవెంట్‌లో కాంస్యం సాధించిన శంకర్‌కు శుభాకాంక్షలు. జూడో పట్ల యామిని అభిరుచి అభినందనీయం. ఎక్కువ మంది యువత జూడో వైపు వచ్చేందుకు మౌర్య విజయం బాటలు వేస్తుంది. ఇక పది ఈవెంట్లలో ఆల్ రౌండర్ ప్రదర్శన చేసిన తేజశ్విన్ కష్టానికి ప్రతిఫలం దక్కింది. భవిష్యత్తులోనూ ఇలానే కొనసాగాలని ఆశిస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 2 ఆగస్టు 2026 X

# భారీ మొత్తానికి 'కింగ్' మ్యూజిక్ హక్కులు




బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ షారూఖ్ ఖాన్ 'కింగ్' సినిమా ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది. దీన్ని సిద్ధార్థ్ ఆనంద్ తెరకెక్కిస్తున్నారు. భారీ అంచనాలు నెలకొన్న ఈ సినిమా నాన్ థియేట్రికల్ బిజినెస్ ఇవాళ బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ మూవీ మ్యూజిక్ రైట్స్ కోసం పలు సంస్థలు పోటీ పడుతున్నట్టు తెలుస్తోంది. బాలీవుడ్ సంగీత ప్రపంచంలో అగ్ర సంస్థలైన సోనీ మ్యూజిక్, టీ–సీరిస్, సారేగామా... 'కింగ్' మ్యూజిక్ రైట్స్ కోసం పోటీ పడుతున్నాయి. ఇందులో ఓ సంస్థ ఏకంగా రూ. 50 కోట్లను ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. 'కింగ్' సినిమాకు సచిన్ – జిగర్ సంగీతం అందిస్తున్నారు. ఒక వేళ బయట ప్రచారం జరుగుతున్నట్టుగా 'కింగ్' సినిమా మ్యూజిక్ రైట్స్ ను 50 కోట్ల రూపాయలకు తీసుకుంటే మాత్రం అది ఓ కొత్త రికార్డ్ అవుతుంది. రెండు భాగాలుగా వస్తున్న 'రామాయణ' సినిమా మ్యూజిక్ రైట్స్ ను రూ. 75 కోట్లకు కొనుగోలు చేశారు. అలానే 'ధురంధర్–2'కీ భారీ మొత్తాన్నే ఇచ్చారు. ఇప్పుడు ఈ రెండు ప్రాజెక్ట్స్ సరసన షారూఖ్ 'కింగ్' కూడా నిలిచినట్టు అవుతుంది.

**కీలక పాత్రలో 'కిల్' విలన్!**

'కిల్' సినిమాలో విలన్ గా నటించిన అందరి దృష్టినీ తనవైపు తిప్పుకున్నాడు రాఘవ్ జుయల్. ప్రస్తుతం ఈ యువ నటుడు, నేచురల్ స్టార్ నాని 'ప్యారడైజ్' మూవీలో మోహన్ బాబు కొడుకుగా విక్రమ్ మాలిక్ పాత్రను పోషిస్తున్నాడు. అంతే కాదు... షారూఖ్ ఖాన్ 'కింగ్'లోనూ రాఘవ్ జుయల్ యాక్ట్ చేస్తున్నాడు. ఇందులో అతనిది విలన్ పాత్ర అనే ప్రచారం జరుగుతోంది. అయితే దీన్ని రాఘవ్ జుయల్ ఖండించాడు. 'కింగ్'లో తాను విలన్ గా నటించడం లేదని, తనదీ చిత్రంలో ఓ కీలక పాత్ర అని స్పష్టం చేశాడు. ఇదిలా ఉంటే 'కింగ్' సినిమా షూటింగ్ దాదాపు పూర్తయ్యింది. కేవలం పదిహేను రోజుల చిత్రీకరణ మాత్రం బాలెన్స్ ఉందని, మరో వైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ సైతం శరవేగంగా సాగుతోందని చిత్రం బృందం తెలిపింది. షారూఖ్ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రను పోషిస్తున్న 'కింగ్' మూవీ డిసెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# నవ్వులు పూయిస్తున్న 'కొరియన్ కనకరాజు' ట్రైలర్

వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితిక నాయక్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం మూవీ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను రామ్ చరణ్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. వరుణ్ తేజ్, సత్యల మధ్య వచ్చే కామెడీ సన్నివేశాలు ఆకట్టుకుంటుండగా, భయపెట్టే ఎలిమెంట్స్‌తో పాటు ఆసక్తికరమైన ట్విస్టులు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. థ్రిల్, హాస్యం, హారర్ అంశాలను మేళవించి మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. సత్య కీలక పాత్ర పోషిస్తున్న ఈమూవీకి తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు.




# 'చైనా పీస్' కాదు.. 'సీక్రెట్ సోల్జర్'

నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా నటించిన 'చైనా పీస్' సినిమా టైటిల్ కు సెన్సార్ అభ్యంతరం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. దాంతో ఇప్పుడీ సినిమా పేరును 'సీక్రెట్ సోల్జర్'గా మార్చారు. అక్కి విశ్వనాధ రెడ్డి దర్శకత్వంలో మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌పై స్పై డ్రామాగా ఈ సినిమాను నిర్మించారు. కమల్ కామరాజు, రఘు బాబు, 'రంగస్థలం' మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, ఆకట్టుకునే ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్, హ్యూమర్ ఎలిమెంట్స్‌తో విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్ ఇచ్చిన సెన్సార్ అధికారులు పేరు మార్చమని సలహా ఇచ్చినట్టు సమాచారం. దాంతో కథానుగుణంగా 'సీక్రెట్ సోల్జర్' అనే పేరును ఖరారు చేశారని తెలుస్తోంది. సెప్టెంబర్ లో ఈ సినిమాను జనం ముందుకు తీసుకు రాబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సురేష్ రగుతు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్‌గా పనిచేశారు. కార్తీక్ రోడ్రిగ్జ్ ఈ సినిమాకు సంగీతం అందించారు.

'కామాఖ్య' చిత్రం టైటిల్ కూ సెన్సార్ వారు అభ్యంతరం పెట్టడంతో చివరి నిమిషంలో 'కర్మాఖ్య'గా మార్చి, జూలై 31న విడుదల చేశారు. ఈ యేడాది ఇలా టైటిల్స్ మార్చుకున్న సినిమాలు దాదాపు ఐదారు వరకూ ఉన్నాయి. ఆ జాబితాలోకి తాజాగా 'చైనా పీస్' కూడా చేరింది




# సినిమా క్లిప్పింగులతో ట్రోలింగ్ సరికాదు..

తనపై సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్ వీడియోలపై బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఘాటుగా స్పందించారు. ఇటీవల యువతపై ఆమె చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. పలువురు హిందూ యువతులు బాధ్యత లేకుండా.. స్వేచ్ఛ అనే సాకుతో తిరుగుతున్నారని ఆమె విమర్శించారు. వారిని 'గట్టర్ జనరేషన్' అని అన్నారు. దీనిపై సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగింది. కొందరు నెటిజన్లు కంగనా వ్యాఖ్యలను తప్పుబడుతూ.. ఆమె సినిమాల్లోని కొన్ని పాత్రలను, పాత వీడియోలను వైరల్ చేశారు. ఈ నేపథ్యంలో కంగనా తనపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. సినిమాలో పాత్రలు, నిజ జీవిత వ్యక్తిత్వాన్ని ఒకేలా చూడడం సరికాదన్నారు. నటిగా కథకు అనుగుణంగా విభిన్న పాత్రలు



చేయడం నా వృత్తిలో భాగం. వాటిని వ్యక్తిగత అభిప్రాయాలు, జీవన విధానంతో ముడిపెట్టడం సరికాదు. సినిమా సన్నివేశాలను చూపిస్తూ యువతకు అదే సరైన జీవన విధానమని చెప్పడం ప్రమాదకరం. సినిమాల్లో కనిపించే ప్రతి అంశం వినోదం కోసం మాత్రమే. వాస్తవ జీవితంలో వాటిని అనుసరించడం కరెక్ట్ కాదు. నేను కోట్ల రూపాయల పారితోషికం తీసుకుని సినిమాల్లో కొన్ని పాత్రలు పోషిస్తాను. భారీ ఈవెంట్లలో పాల్గొన్నప్పుడు నా చుట్టూ నా సొంత టీమ్, ఈవెంట్ నిర్వాహకులు, భద్రతా సిబ్బంది ఉంటారు. అలాంటి సందర్భాల్లో నేను చేసే పనులను చూపిస్తూ... ఓ అమాయక యువతిని కూడా రోడ్లపై, స్కూల్ ఫంక్షన్లలో, క్లబ్‌లలో అలాగే ప్రవర్తించొచ్చని మీరు నమ్మించాలనుకుంటున్నారా? ఈ రెండూ ఒకటేనా? దయచేసి యువతను తప్పుదోవ పట్టించకండి. యువతకు బాధ్యతాయుతమైన సందేశాలు వెళ్లేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలి. సోషల్ మీడియాలో విమర్శలు చేసే ముందు వాటి ప్రభావాన్ని కూడా ఆలోచించాలి' అని కంగనా సూచించారు.

# నాన్న సినిమాను డైరెక్ట్ చేయాలి..



తమిళనాడు సీఎం, తళపతి విజయ్ తనయుడు, దర్శకుడు జాసన్ సంజయ్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. హాలీవుడ్ ప్రాజెక్టులో తండ్రి విజయ్‌తో పాటు యాక్షన్ స్టార్ జాసన్ స్టాథమ్‌ను డైరెక్ట్ చేయాలనుందని వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో జాసన్ మాట్లాడారు. చిన్నప్పటి నుంచి నేను నాన్నతో పాటు సెట్స్‌కు వెళ్లేవాడిని. అక్కడి వాతావరణం నాకు నచ్చేది. నేను మొదట పైలట్ కావాలనుకున్నా. కొన్నాళ్లకి క్రికెటర్ అవ్వాలనిపించింది. ఇంటర్ చదివేటప్పుడు సినిమాలపై ఆసక్తి పెరిగింది. చిన్నప్పటి నుంచి కథలు చెప్పడం ఇష్టం. దాంతో స్నేహితులకు రకరకాల సంఘటనలు చెప్పేవాడిని. తర్వాత వాటిని రాసుకోవడం అలవాటైంది. కెనడాలో ఫిల్మ్ మేకింగ్ నేర్చుకున్నాక నేను ఏం చేయాలనుకుంటున్నానో క్లారిటీ వచ్చింది. మా నాన్న విజయ్ సినిమాకి దర్శకత్వం వహించాలన్నది నా కల. ఆయనతో పాటు హాలీవుడ్ యాక్షన్ స్టార్ జాసన్ స్టాథమ్‌ను డైరెక్ట్ చేయాలనుకుంటున్నాను. ఈ విషయంపై ఆన్‌లైన్‌లో మీమ్స్, జోక్స్ వస్తాయని నాకు తెలుసు. కానీ, డాడీ – జాసన్ స్టాథమ్ కాంబో చాలా బాగుంటుందని జాసన్ పేర్కొన్నారు.

'సిగ్మా' అనే చిత్రంతో జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. సందీప్ కిషన్ ఇందులో హీరోగా అలరించనున్నారు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమా జులై 31న థియేటర్లలో రిలీజ్ కావాల్సి ఉండగా, వాయిదా పడినట్లు సమాచారం.



## 7 నుంచి ఓటీటీలో 'లెనిన్'

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటించిన తాజా బ్లాక్‌బస్టర్ 'లెనిన్'. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కించారు. జులై 10న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అఖిల్ కెరీర్ లోనే బెస్ట్ మూవీగా నిలిచింది. ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. జీ5 వేదికగా ఆగస్టు 7వతేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఓటీటీ సంస్థ ప్రచార చిత్రాన్ని పంచుకుంది. మరోవైపు ఈ మూవీ నుంచి 'సోల్ ఆఫ్ లెనిన్' సాంగ్ శనివారం విడుదలైంది. తమన్ స్వయంగా స్వరాలు సమకూర్చి కుమార వాగ్దేవితో కలిసి ఆలపించడం విశేషం. కళ్యాణ్ చక్రవర్తి ఈ పాటకు సాహిత్యం అందించారు.